

# జగనాసుర వధ

## ఎందుకు?

ఏ దేశ, రాష్ట్ర ఆర్థిక ప్రగతికైనా రాజధాని నగరం ప్రధాన చోదక శక్తిగా, ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, లక్నో, కోల్‌కత్తాలు కొన్ని ఉదాహరణలు. నవ్యాంధ్ర ఏర్పడి పదేళ్లయినా నేడు రాజధాని లేని రాష్ట్రంగా దేశ విదేశాల్లో అప్రతిష్టను మూటగట్టుకుంది. ప్రతిపక్ష నాయకునిగా రాజధాని నగరంగా అమరావతికి మద్దతిచ్చి, ఈ విషయంలో తన నిబద్ధతకు సాక్షిగా తాడేపల్లిలోనే ఇల్లు కూడా కట్టుకున్నానన్న జగన్‌రెడ్డి 2019లో అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పేశాడు. ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణానికి పలు ప్రయాసలతో ప్రణాళికలు రచించి అనతికాలంలోనే నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వేలాది కోట్ల రూపాయల వ్యయంతో అమరావతిలో నిర్మాణ పనులను పరుగులెత్తించారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో హైదరాబాద్‌ను కోల్పోయి భవిష్యత్తుపట్ల తీవ్ర అభద్రతతో ఉన్న ప్రజల మనసుల్లో ఒక భరోసాని కల్పించగలిగారు. అయితే.. దీంతో కన్నుకుట్టిన జగన్‌రెడ్డి మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాటకు తెరతీసి చకచకా సాగిన రాజధాని అమరావతి నిర్మాణానికి అడ్డుకట్ట వేశారు.

రాజధాని లేని రాష్ట్రమనే అపకీర్తి నవ్యాంధ్రకు తొలగిపోవాలంటే జగనాసుర వధ అనివార్యం. దీనికి ముహూర్తం మే 13. చేయి చేయి కలపండి. కదంతొక్కి కదలండి.

*ఇక మిగిలింది 9 రోజులే!*





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# జనం భూములు జగన్ గుప్పిట్లో..!!



- 'భూహక్కు'తో ప్రజల ఆస్తులకు రక్షణ కరవు
- పట్టాదార్ పుస్తకాలపై జగన్ బొమ్మ లేకిచేష్టలు
- అధికారంలోకి రాగానే చట్టాన్ని రద్దు చేస్తాం
- జగన్ శవరాజకీయాలకు అవ్వ తాతలు బలి
- ఓటమి భయంతో జగన్ క్లాస్ వార్ అంటూ కబుర్లు
- అక్కడ మోదీ గ్యారెంటీ.. ఇక్కడ కూటమి ష్యూరిటీ
- దర్శి ప్రజాగళం సభలో చంద్రబాబు ధీమా..

2

ప్రశాంతమైన గోదావరి జిల్లాలను

## పులివెందుల్లా మార్చారు

కాకినాడ ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

- వివరాలు 4 పేజీలో..

ఐదేళ్ల అరాచకానికి

## పదిరోజుల్లో ఫుల్‌స్టాప్!

నూజవీడును అభివృద్ధి పథంలో నడిపిస్తా: చంద్రబాబు

- వివరాలు 3 పేజీలో..

మేం వచ్చాక రౌడీలు దేశమైనా వదలాలి,

## జైళ్లలోనైనా ఉండాలి!



- చట్టాలను అతిక్రమించిన వారి భరతం పట్టేందుకే రెడ్‌బుక్
- నాయకులను తయారుచేసే కర్మాగారం తెలుగుదేశం పార్టీ
- వైసీపీ నేతల భూకబ్జాలు, రెవిన్యూ అక్రమాలపై విచారణ జరిపిస్తాం
- రాజంపేటను జిల్లా కేంద్రంగా మారుస్తాం... అభివృద్ధికి బాటలు వేస్తాం
- అన్నమయ్య డ్యామ్ పునర్నిర్మిస్తాం... బాధితులకు న్యాయం చేస్తాం
- రాజంపేట యువగళంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

6

పిల్లలను చూసుకోవాలన్నా.. పరిశ్రమలను నడపాలన్నా..

## ఏదైనా మహిళలకే సాధ్యం



- అభివృద్ధిలో మంగళగిరిని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- స్త్రీ శక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో నారా బ్రాహ్మణి

11

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ గడువు

## 6 వరకు పొడిగించాలి

- సీఈఓకు వర్ల రామయ్య వినతి

13

జగన్‌రెడ్డిది దాడులు,

## దోపిడీల ప్రభుత్వం

- హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించటం దారుణం
- గుడివాడ వారాహి విజయభేరి సభలో పవన్

- వివరాలు 12 పేజీలో..

ప్రైవేటు సంస్థ చేతికి

## ప్రజల ఆస్తుల పత్రాలా?

క్రిటికల్ రివర్ సంస్థ మతలబేమిటని నిలదీసిన టీడీపీ నేత విజయ్‌కుమార్

- వివరాలు 15 పేజీలో..

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై

## పెల్లుబుకుతున్న ప్రజాగ్రహం

దిక్కుతోచని స్థితిలో జగన్‌రెడ్డి

- వివరాలు 10 పేజీలో..

## జగన్‌రెడ్డికి పెన్షన్ల వడదెబ్బ

5

నేడు అమిత్ షాతో కలిసి

## ధర్మవరంలో చంద్రబాబు ప్రచారం

- తంబళ్లపల్లి, అనంతపురంలో ప్రజాగళం సభలు

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు ఆదివారం మధ్యాహ్నం శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కలిసి ప్రజాగళం సభలో పాల్గొంటారు. సాయంత్రం తంబళ్లపల్లి, అనంతపురం అర్బన్ నియోజకవర్గాల్లో జరిగే ప్రజాగళం సభల్లో చంద్రబాబు పాల్గొంటారు. ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ధర్మవరంలో బత్తలపల్లి రోడ్డు పక్కన చంద్రబాబునగర్‌లో జరిగే బహిరంగసభలో అమిత్‌షాతో కలిసి పాల్గొంటారు. అక్కడ నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం, కురబలకోట మండలం అంగళ్లు గ్రామం చేరుకుంటారు. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు అంగళ్లు బస్టాండ్ సెంటర్‌లో జరిగే బహిరంగలో సభలో పాల్గొని హెలికాప్టర్‌లో అనంతపురం చేరుకుంటారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 7.30 వరకు అనంతపురం సప్తగిరి సర్కిల్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొని, రాత్రికి అనంతపురంలోనే బస చేస్తారు.

ఇతర రాష్ట్రాల

## అభ్యర్థుల పరిశీలనలో ఎన్నికలు జరపాలి

సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలను మోహరించాలి

కేంద్ర ఎన్నికల సంఘానికి కనకమేడల లేఖ

- వివరాలు 5 పేజీలో..

94

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



ఆరునూరైనా మైనారిటీలకు రిజర్వేషన్లు ఉండి తీరాల్సిందేనంటూ కొత్త పాటెత్తుకున్నాడు పాలకుడు జగన్. ముస్లిం రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టులో తన వాదన వినిపిస్తానని విపక్షనేత చంద్రబాబు పదేపదే చెప్తుండటంతో.. కంటెంట్‌ను కట్ కాపీ పేస్ట్ చేసేశాడు పాలకుడు జగన్.

కట్... కాపి.. పేస్టులే  
జగను'గాలి రాజకీయం!  
ఒక్కటైన ఉంటుందా..  
నిఖార్సయిన నిర్ణయం.!!

కపటప్రేమ దొంగప్రేమ  
పేటెంటులు.. నీవిగా!  
బాబుమీద నెపమునెట్టి  
చవట మాట తప్పుగా..!!

మైలేజుకు మొదలెట్టెను  
మైనారిటీ ముఖస్తుతులు!  
ముసల్మాను నమ్మగలడ  
ముఖ్యమంత్రి మెరమెచ్చులు!!

ఇంతలోన ఎంతమార్పు  
జరుగు–జగను స్కీములోన..!  
సంక్షేమం అభివృద్ధి  
సమతుల్యత చేతనౌన!!

-మహాదేవ

చైతన్యరథం

# జనం భూములు జగన్ గుప్పిట్లో..!!



- భూహక్కు'తో ప్రజల ఆస్తులకు రక్షణ కరవు
- పట్టాదార్ పుస్తకాలపై జగన్ బొమ్మ లేకిచేష్టలు
- అధికారంలోకి రాగానే చట్టాన్ని రద్దు చేస్తాం
- జగన్ శవరాజకీయాలకు అవ్వ తాతలు బలి
- ఓటమి భయంతో జగన్ క్లాస్ వార్ అంటూ కబుర్లు
- అక్కడ మోదీ గ్యారెంటీ.. ఇక్కడ కూటమి ష్యూరిటీ
- దర్శి ప్రజాగళం సభలో చంద్రబాబు ధీమా..



దర్శి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరిట జగన్ సర్కారు తీసుకొచ్చిన చట్టం ప్రయివేట్ ఆస్తులూ కొల్లగొట్టడానికేనని తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల భూములు, పట్టదారు పాస్ పుస్తకాల మీద జగన్ పెత్తనమేంటని చంద్రబాబు ప్రశ్నించారు. పట్టాదారు పాస్ పుస్తకంపై యజమాని బొమ్మ ఉండాలి గానీ, జగన్ బొమ్మలేంటని నిలదీశారు. పాత చట్టాలను పక్కనపెట్టి కొత్త చట్టంతో మీ భూములన్నీ జగన్ స్వాధీనంలో ఉండేవిధంగా ఆన్‌లైన్‌లో భద్ర పరుస్తారని ప్రజలకు వివరించారు. ఆ బాధ్యతను క్రిటికల్ రివర్ అనే ప్రయివేట్ కంపెనీకి అప్పగించారని అంటూ, చట్టం పూర్తిగా అమల్లోకి వస్తే మీ భూములు సైకో గుప్పిట్లో ఉన్నట్టేనన్నారు. ఆన్‌లైన్ రికార్డుల్ని మార్చేస్తే ఇక మీ భూములు గోవిందా అని చంద్రబాబు హెచ్చరించారు.

భూములు అమ్ముకోవాలన్నా, రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నా టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ పర్మిషన్ ఉంటేనే సాధ్యమని, లేదంటే లేనట్టేనన్నారు. ఒకవిధంగా రాష్ట్రంలోకి ప్రైవేట్ ఆర్మీ రాబోతుందని అంటూ, చట్టం అక్టోబర్ 2023 నుంచి అమల్లోకి వచ్చేసిందని, అందరి మెడలకు ఉరితాళ్లు వేసి బటన్‌ను తనదగ్గర జగన్ పెట్టుకున్నాడన్నారు. భారత ప్రభుత్వ రికార్డుల్లో ఉండాల్సిన భూముల వివరాలు.. కాలిఫోర్నియాలోని జగన్ బినామీ క్రిటికల్ రివర్ సంస్థకు అప్పగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో మీ భూమికి భద్రత ఉందా? చట్టాన్ని ప్రజలు ఆమోదిస్తారా? నల్ల చట్టాన్ని చించి చెత్తబుట్టలో పారేద్దామా? వద్దా?అని చంద్రబాబు ప్రజలను ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం దర్శిలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు మాట్లాడారు.

## డబుల్ ఇంజన్ సర్కారు ఖాయం

అటు కేంద్రం ఇటు రాష్ట్రంతో డబుల్ ఇంజన్ సర్కార్ ఏపీలో రాబోతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. దేశాన్ని 2047కి నెంబర్ వన్ చేయాలనేది మోదీ సంకల్పమైతే, తెలుగు జాతిని ప్రపంచంలోనే నెంబర్‌వన్ చేయాలన్నదే కూటమి సంకల్పమన్నారు. మాగుంట శ్రీనివాసులరెడ్డి ఒంగోలు బ్రాండ్ అని అంటూ, ఆయన్ను కాదని ఎర్రచందనం స్మగ్లర్‌ని సైడో తెచ్చాడన్నారు. సమర్థ నాయకుడి కడుపున పుట్టిన గొట్టిపాటి లక్ష్మి మంచి వైద్యురాలే కాదు, దక్షత కలిగిన రాజకీయ కుటుంబం నుంచి వచ్చారన్నారు. ఇద్దరు





సమర్థులను గెలిపించుకుంటే దర్శి నియోజకవర్గం మంచి అభివృద్ధి సాధిస్తుందన్నారు. మీ ప్రాంతానికి ఎర్రచందనం స్మగ్లర్‌ను జగన్ అభ్యర్థిగా పెట్టాడని, ఈ విషయంలో ప్రజలు అప్రమత్తం కావాలన్నారు.

## జగన్ రక్తాన్ని పీలిస్తే కూటమి రక్తాన్నిస్తుంది

సంక్షేమానికి బడ్జెట్‌లో టీడీపీ 19.15శాతం నిధులు పెడితే, జగన్ సర్కారు 15.8శాతం మాత్రమే పెట్టిందన్నారు. చేయని పనికి గప్పాలు కొట్టుకోవడం తప్ప,జగన్ చేసిందేమీలేదని చంద్రబాబు విమర్శించారు. చంద్రన్న బీమా, పెళ్లి కానుకలు, ఆదరణ కింద బీసీలకు ఆధునిక పనిముట్లు, రంజాన్ తోఫా, అన్న క్యాంటీన్, డ్రిప్ ఇరిగేషన్, ట్రాక్టర్ల మీద సబ్సిడీలు, విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, చేనేత, మత్స్య కార్మికులకు రాయితీలు జగన్ ఇచ్చాడా? అని ప్రజల ను ప్రశ్నించారు. ఎస్సీలకు 27పథకాలు, బీసీలకు 30 పథ కాలు, మైనారిటీలకు 10 పథకాలు పెడితే రద్దు చేసిన మూర్ఖుడు జగన్ అని దుయ్యబట్టారు. జగన్ జలగలా జనాల రక్తాన్ని పీలిస్తే కూటమి రక్తాన్ని ఎక్కిస్తుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## వృద్ధుల మరణాలపై జగన్ ఓట్లాట!

అవ్వతాతలకు ఇంటివద్దే పింఛను ఇచ్చే అవకాశం, అందుకు తగినంత అధికార యంత్రాంగం ఉన్నప్పటి కీ, పింఛను పంపిణీని జగన్ సర్కారు రాద్ధాంతం చేసి వృద్ధుల ప్రాణాలు తీసిందని చంద్రబాబు తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. పేదలపై జగన్ కక్ష కారణంగా గత నెలలో 33మంది పింఛనుదారులు మరణిస్తే, ఇప్పుడు బ్యాంకుల చుట్టూ తిరగలేక ఏడుగురు పింఛనుదారులు మరణించారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పేదలను చంపి, విపక్షంపై నేరంమోపి, ముసలి మర ణాలపై జగన్ ఎన్నికల లబ్ధిపొందాలని చూస్తున్నాడ న్నారు. సూపర్ సిక్స్ పథకాల సహా అద్భుతమైన మేని ఫెస్టో కూటమి ఇచ్చిందని, దానిముందు వైసీపీ మేని ఫెస్టో వెలవెలబోతోందని చంద్రబా బు అన్నారు. ఎన్నికలలో విజయం సాధించి అబద్ధాల కోరును భూస్థాపితం చేయాలన్నారు.

## బాబు చెప్పిన నవరత్నాలివీ!

జగన్ నవరత్నాల మీద చంద్రబాబు ఛలోక్తులు పేల్చారు. దర్శిలో నిర్వహించిన ప్రజాగళం సభలో జగన్ నవరత్నాలకు చంద్రబాబు కొత్త భాష్యం చెప్పారు.

1. ఇసుక మాఫియా, 2. జే బ్రాండ్ మద్యం, 3. భూ మాఫియా, 4. మైనింగ్ మాఫియా, 5. హత్యా రాజకీయాలు, 6. ప్రజల ఆస్తుల కబ్జా, 7.ఎర్ర చందనం, గంజాయి, 8. దాడులు, అక్రమ కేసులు, 9. శవ రాజకీయాలు. ఇవీ జగన్ అమలు చేసే దారుణ నవరత్నాలంటూ చంద్రబాబు విసిరిన ఛలోక్తికి సభికుల నుంచి ఉత్సాహవంతమైన స్పందన వచ్చింది. అలాగే, ప్రజల పట్టాదారు పుస్తకాలపై జగన్ బొమ్మలేంటని ప్రశ్నించి చంద్రబాబు, జగన్ బొమ్మలున్న పట్టాదారు పాసు పుస్తకాన్ని చించిపారేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ప్రభుత్వం ప్రచురించిన గెజిట్ ప్రతులను చించేసి, అధికారంలోకి రాగానే చట్టాన్ని రద్దు చేస్తానని చంద్రబాబు ప్రకటించారు.

## అవినాష్‌కి గొడ్డలిచ్చి రాష్ట్రం మీదకు వదిలారు

వివేకా హత్యకేసులో నింది తుడు అవినాష్‌ను పక్కన పెట్టుకుని తిరుగు తూ..అవి నాష్ చిన్న పిల్లాడని జగన్ కితాబు ఇవ్వడంపై చంద్రబాబు ధ్వజమెత్తారు. అవి నాష్ పిల్లాడైతే పలకా బలపం ఇచ్చి స్కూలుకు పంపా లని ఎద్దేవా చేస్తూ.. అవినాష్‌కు గొడ్డలి ఇచ్చి కడప మీదకు పంపావని జగన్‌పై ధ్వజమెత్తారు. శవ రాజకీయాలు జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అంటూ.. అప్పు డు కోడికత్తి డ్రామా, ఇప్పుడు గులకరాయి డ్రామాతో జగన్ సింపతీ కోసం తాపత్రయపడుతున్నాడని ఆగ్రహించారు.

## కూటమి వస్తే అదనపు సంక్షేమం

కూటమి అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచీ పేదల కు అదనపు సంక్షేమం అందుతుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. లబ్ధిదారులకు నెలకు రూ.4వేలు పింఛన్, దివ్యాంగులకు రూ.6వేలు, కాళ్లు చేతులు లేని వాళ్లకు రూ.15వేలు, తలసేమియా, కిడ్నీ రోగులకు రూ.10వేలు ఇస్తామన్నారు. సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తూ చనిపోతే రూ.10 లక్షలు, రూ.25 లక్షలతో ఆరోగ్య బీమా కల్పిస్తామని చెప్పారు. బీసీ డిక్లరేషన్ తెస్తామని, బీసీలు నా కుటుంబ సభ్యు లంటూ,వారికి రూ.1.5లక్షల కోట్ల బడ్జెట్ పెడతామన్నారు. ఆదరణ కు రూ.5వేల కోట్లు, ఉపా ధికి రూ.10వేల కోట్లు ఖర్చు పెడతామన్నారు. దేవాలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మ ణులకు నెలకు రూ.25వేలు, 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తామన్నారు. డ్రైవర్లకు రూ.15వేలు ఇస్తాం. డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తామని అంటూ.. పేదరికం లేని సమాజ నిర్మాణం తన లక్ష్య మని ప్రకటించారు.



## దర్శిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

దర్శిలో ఇంటర్ నేషనల్ డ్రైవింగ్ స్కూళ్లను మళ్లీ తీసుకువస్తానని చంద్రబాబు ప్రకటించారు. దొనకొండ లో పరిశ్రమలు పెడతాను. దర్శికి సాగునీటి ఎద్దడి లేకుండా చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తే.. జగన్ నాశనం చేశాడన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత నీరిస్తా నని, ఒక్క అడుగూ ముందుకుపడని తాళ్లూరు మొగిలి గుండాల రిజర్వాయర్ తాను వచ్చాక పూర్తి చేస్తాన న్నారు. నడికుడి -కాళహస్తి రైల్వే వస్తే ఈ ప్రాంతంలో హైదరాబాద్, తిరుపతి పోవాలంటే దర్శి నుంచి నేరుగా వెళ్లొచ్చుంటూ, దీనిని పూర్తి చేస్తానన్నారు. పెద్ద ఉయ్యాల వాడలో రాకపోకల కోసం మూసి నదిపై వంతెన, బొట్లపాలెం దొర్నపు వాగుపై ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలన్నారు. రాగ మక్కపల్లి వద్ద ఎంఎస్ఎంఈ ప్రాజెక్టు రూ.7 కోట్లతో ప్రారంభించిన పనులు ఆగిపోయాయి. చందోర వద్ద రూ.6 కోట్ల ఓవర్ బ్రిడ్జికి జగన్ అప్రోచ్ కూడా వేయలేదు. ఈ పనులన్నీ బాధ్యత గా నెరవేరుస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.



- దోపిడీదారులు, కబ్జాకోరుల ముఠా నాయకుడు జగన్‌రెడ్డి
- ప్రజల భూములపై హక్కుల్ని నియంతలా కాలరాస్తున్న జగన్
- అసురగణాలను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి
- ఫ్యాన్ రెక్కలు విరిచేసి.. ప్రభుత్వాన్ని చెత్త బుట్టలో పడేయాలి
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూముల్నీ కబ్జా చేసే కుట్ర
- నూజివీడును అభివృద్ధి పథంలో నడిపిస్తా: చంద్రబాబు
- కిక్కిరిసిన ప్రజాగళం సభలో హామీలు.. వరాలు

# ఐదేళ్ల అరాచకానికి పదిరోజుల్లో ఫుల్‌స్టాప్!



నూజివీడు (చైతన్యరథం): ఐదేళ్ల అరాచకానికి మరో పది రోజుల్లో ఫుల్‌స్టాప్ పెడదామని తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి అరాచకాన్ని, అహంకారాన్ని అణచివేసేందుకు సిద్ధమా? అని ప్రజలను ప్రశ్నించారు. నూజివీడు ప్రజాగళం ఊపు చూస్తుంటే, కూటమి గెలుపు కళ్ల ముందు కనిపిస్తోందన్నారు. ఐదేళ్లలో ఎక్కడా అభివృద్ధి జరగలేదు. ఉద్యోగాలు రాలేదు. రైతులకు గిట్టుబాటు ధరలు దక్కలేదు. నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించలేదు. జగన్‌రెడ్డి మాటలు కోటలు దాటుతాయి కానీ, చేతలు గడప దాటవు. రాష్ట్రంలోని ప్రజల సంపదంతా అతని దగ్గరే ఉండాలనే నియంత జగన్‌రెడ్డి. అతను వేసే చిల్లరతో ప్రజలు బతకాలని అనుకుంటున్నాడు. 13న ఫ్యాన్‌ని విరగ్గొట్టి చెత్తబుట్టలో పడేయాలి. రాతియుగం పోయి, స్వర్ణయుగం రావాలంటే కూటమి అధికారంలోకి రావాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా శనివారం నూజివీడులో పెద్దఎత్తున నిర్వహించిన ప్రజాగళం సభలో



చంద్రబాబు సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట జగన్ సర్కారు తెచ్చిన కొత్త చట్టం, ప్రజల ఆస్తుల దోచుకోవడానికే అన్నారు. ప్రజల భూములపై ప్రజలకు ఎలాంటి అధికారం లేకుండా -పెత్తనమంతా టీఆర్వోల చేతుల్లోపెట్టారని, ఆ టీఆర్వోలు జగన్ వందిమాగధులైతే.. ఇక భూములకు నీళ్లు వదులుకోవాల్సిందేనన్నారు. ఒరిజినల్ పత్రాలు వాళ్ల ఆధీనంలో పెట్టుకుని జిరాక్స్‌లు ఇవ్వడం, అమెరికాలోని క్రిటికల్ రివర్ టెక్నాలజీ అనే బినామీ కంపెనీకి ఆన్‌లైన్ నిర్వహణ గుత్తాధిపత్యం ఇవ్వడం, వివాదాలేవీ సివిల్ కోర్టుల్లో చెల్లవన్న నిబంధనలు పెట్టడం.. ఒక్కటికాదు. మీ భూములపై ఇక జగన్‌దే పెత్తనం అని చంద్రబాబు వివరించారు. జగన్ కుటిల ఆలోచనను అర్థం చేసుకున్న రాష్ట్ర ప్రజలు హలో ఏపీ.. బై బై జగన్ అంటున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'నూజివీడు సాక్షిగా చెబుతున్నా. అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపై పెడతాను. మలి సంతకం జగన్‌రెడ్డి తెచ్చిన నల్ల చట్టం రద్దుపైనే అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## మళ్లీ.. అమరావతికి పూర్వవైభవం

అమరావతిని దేశంలోనే అగ్రస్థాయి రాజధానిగా నిర్మించాలన్న మన కలను, రాజధానిపై మూడు ముక్కలాటతో నాశనం చేశాడు జగన్‌రెడ్డి. అమరావతి పూర్తైవుంటే.. ఔటర్ రింగు రోడ్డు నూజివీడు అభివృద్ధికి అవకాశం ఉండేది. నేను అధికారంలోకి రాగానే.. అమరావతికి పూర్వ వైభవం తెస్తా. అతనికి విధ్వంసం తెలుసు. నాకు అభివృద్ధి తెలుసు. కూటమి అధికారంలోకి రాగానే రాజధాని అమరావతికి పూర్వవైభవం తెచ్చే ప్రణాళికలు మొదలు పెట్టుకుందామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## క్లాస్ వార్ పేరిట కొత్త మోసం

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌రెడ్డి.. పేదలు పెత్తందారులు అంటూ ప్రజలను బురిడీకొట్టించే కుట్రలు పన్నుతున్నాడని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రజల ఆస్తులు కొల్లగొట్టి తాడేపల్లి కొంపకు తరలించుకున్నాడు. జగన్‌రెడ్డికి ప్యాలెస్‌లు కావాలి. పేదలకు మాత్రం.. అగ్గిపెట్టెల్లాంటి ఇళ్లా? ఇదేమైనా జగన్‌రెడ్డి జాగీరా? అని చంద్రబాబు ప్రశ్నించారు. వేల కోట్ల ఆస్తులు, పదుల కోట్ల ప్యాలెస్‌లు కట్టుకున్న జగన్‌రెడ్డి పేదవాడెలా అవుతాడని ప్రశ్నించారు. మేనిఫెస్టోలో చెప్పినట్టు ఆదాయం సృష్టించి అందరికీ పంచుతానని, పేదల జీవితాలు మారుస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత ప్రయాణ సౌకర్యం, సున్నా వడ్డీ రుణాలు, నిరుద్యోగ భృతి, అన్నదాత ఇలా.. సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తాయని చంద్రబాబు హామీ ఇచ్చారు. 'మన మేనిఫెస్టో చూసి భయపడి ఏం చేస్తున్నాడో అర్థం కావడం లేదు. అందుకే నేనొస్తే పథకాలు తీసేస్తానంటూ డ్రామాలాడుతున్నాడు. జగన్‌రెడ్డి కంటే ఎక్కువ పథకాలిచ్చాను. ఇకపై ఇస్తాను కూడా. పేదరికం లేని రాష్ట్రాన్ని సృష్టించి తీరుతాను' అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

## నూజివీడు అభివృద్ధి నాది పూచీ

'నూజివీడులో పనికిమాలిన వ్యక్తి ఎమ్మెల్యేగా ఉన్నాడు. మూడుసార్లు గెలిచినా.. నియోజకవర్గానికి చేసిందేమీ లేదు. తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులపై దాడులకు తెగబడ్డాడు. జగన్‌రెడ్డికి, ఈ ఎమ్మెల్యేకి వడ్డీతో సహా చెల్లించి తీరుతాను' అని చంద్రబాబు హెచ్చరించారు. నూజివీడును అభివృద్ధి పథాన తీసుకెళ్లేందుకు అన్ని సమస్యలు పరిష్కరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తానని, నాగార్జున సాగర్ ఎడమకాలువ నుండి నూజివీడుకు నీరిచ్చే బాధ్యత తీసుకుంటానని, నూజి వీడు ట్రాఫిక్ సమస్యకు ఏకైక పరిష్కారం ఔటర్ రింగురోడ్డు నిర్మాణం చేపడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. నూజివీడులో తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తా. పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలివ్వడమే లక్ష్యంగా మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్ తీసుకొచ్చాను. బడుగు బలహీన వర్గాలకు కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి రుణాలిస్తా. టిడ్కో ఇళ్లు ఉచితంగా అందించిఅండగా నిలుస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

నూజివీడును కృష్ణాజిల్లాలో కలపాలని కోరుతున్నారు. వారి కలనెరవేర్చే బాధ్యత తీసుకుంటానని చంద్రబాబు వరాలు కురిపించారు. ఎమ్మెల్యేగా పార్థ సారథి, ఎంపీగా మహేశ్‌యాదవ్‌ను గెలిపించుకోవాల న్నారు. నిన్నటి వరకు ఇంఛార్జిగా ఉన్న ముద్దరబోయిన వెంకటేశ్వరరావును రాజకీయంగా ఆదుకునే బాధ్యత తనదన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే.. ఎన్డీఏ కూటమిని గెలిపించుకోవాలని అంటూ, ఇక్కడి ఆడబిడ్డల ఉత్సాహం చూస్తుంటే కూటమి గెలుపు ఎలా ఉండబోతుందో కళ్లకు కనిపిస్తోందని చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు.



# ప్రశాంతమైన గోదావరి జిల్లాలను పులివెందుల్లా మార్చారు

- కాకినాడను డ్రగ్ సిటీగా చేశారు
- మీరు వేసే ఓటు జగన్ గుండెల్లో దిగాలి
- కూటమి ప్రభుత్వం రాగానే మీ ఫోటోలతో భూమి పాస్ పుస్తకాలు
- సైకిల్, గ్లాసు, కమలానికి అడ్డొచ్చే ధైర్యం ఎవరికుంది?
- కాపులకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం
- జగన్ జలగన్న రాజ్యంలో అంతా దోపిడీనే
- కాకినాడ ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



కాకినాడ, చైతన్యరథం: జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రశాంతమైన గోదావరి జిల్లాలు పులివెందుల్లా మార్చారని, వైసీపీ నేతలు కాకినాడ సిటీని డ్రగ్ సిటీగా మార్చారని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి చంద్రబాబు కాకినాడలో రోడ్ షో నిర్వహించి అనంతరం సభలో మాట్లాడుతూ మరో వారం రోజుల్లో జరిగే ఎన్నికల్లో ప్రజలు వేసే ఓటు జగన్‌రెడ్డి గుండెల్లో దిగాలన్నారు. కాకినాడలో ఓ పిల్లసైకో ఉన్నాడని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సైకోలందరి పని పడతామని హెచ్చరించారు. ప్రజల ఆస్తి పత్రాలపైన జగన్‌రెడ్డి ఫోటోలు ఉండటమేంటని ప్రశ్నించారు. తాము అధికారంలోకి రాగానే ఆస్థిదారుల ఫోటోలతో పాస్ పుస్తకాలు ముద్రించి ఇస్తామని హామీనిచ్చారు. కాపులతోపాటు బీసీలు, ఎస్‌సీలు,ఎస్‌టీలు, మైనార్టీలకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఇంకా ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ

## ప్రశాంతమైన గోదావరిని ఐదేళ్లలో పులివెందులను చేశారు

బాబాయిని గొడ్డలితో చంపినవాడు పిల్లవాడా? జగన్ రెడ్డి చెబుతున్నట్లు పిల్లవాడైతే పార్లమెంటుకు కాదు..పలకా బలపం ఇచ్చి అయనను బడికి పంపాలని చెప్పాను. బాబాయిని చంపిన ఆ పిల్లవాడిని మ్యూజియంలో పెట్టాలి. కాకినాడ ప్రజలకు రోషం ఉంటే..ఈ సిటీని నాశనం చేసిన వాడిని బంగాళఖాతంలో కలుతారా? లేదా? ఈ రాష్ట్రంలో ఒక అహంకారపూరితమైన సైకో ఉన్నాడు. ఇక్కడ కాకినాడలో పిల్ల సైకో ఉన్నాడు. అక్కడ విధ్వంసమే విధానం. అమరావతిని నాశనం చేశాడు. పోలవరాన్ని గోదావరిలో కలిపేశాడు. ఊరికో సైకోను తయారు చేశాడు పెద్ద సైకో జగన్ రెడ్డి. తూర్పుగోదావరి చాలా ప్రశాంతమైన జిల్లా.. మంచి నీళ్లు అడిగితే..కొబ్బరి నీళ్లు ఇస్తారు. ఐదేళ్లలో ఇలాంటి జిల్లాలో దుర్మార్గులు వచ్చి పులివెందులను చేయాలని చూస్తే వదిలిపెడుదామా? ఈ చిన్న సైకో పవన్ కళ్యాణ్ కాలి గోటికి కూడా సరిపోడు..ఎవరితో పెట్టుకుంటున్నాడో ఈ చిన్న సైకో గుర్తుపెట్టుకోవాలి. రౌడీయిజాన్ని అణచివేసిన పార్టీ టీడీపీ. డబ్బు మదంతో విర్రవీగే ప్రయత్నం చేస్తున్నారు. వీరందరికి కళ్లెం వేసామని చంద్రబాబు అన్నారు.

## మీరు వేసే ఓటు జగన్‌రెడ్డి గుండెల్లో దిగాలి

మాది ప్రజా మేనిఫెస్టో..జగన్ ది నకిలీ నవరత్నాలు..వెలవెల పోయాయి. ప్రజా మేనిఫెస్టో కళకళలాడుతుంది. రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తాం. ఆడబిడ్డలకు మహాశక్తి కింద నెలకు రూ.1500, ఏడాది రూ.18,000 ఇస్తాం. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఇస్తాం. తల్లికి వందనం తో బిడ్డలందరినీ చదివిస్తాం. ఆంక్షలు లేవు. ఎంతమంది ఉంటే అంతమందిని చదివిస్తాం. ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15,000 ఇస్తాం. నేనే మహిళలకు వంటగ్యాస్ ఇచ్చాను. డ్వాక్రా సంఘాలు పెట్టాను. ఆస్తిలో సమాన హక్కు ఇచ్చింది ఎన్టీఆర్. ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు నేను ఇచ్చాను. దీంతో నేడు రివర్స్ కట్నం వచ్చింది. ఏడాది మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తాం. ఆర్టీసీల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తాం. ఆడబిడ్డలు ఎక్కడికి వెళ్లాలన్నా ధైర్యంగా వెళ్లండి. నేను, పవన్ కళ్యాణ్ లే మీ డ్రైవర్లు. యువతకు జాబు కావాలంటే కూటమి ప్రభుత్వం రావాలి. నా మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే. ప్రమాణ స్వీకారం అయిన వెంటనే పిల్లలకు ఉద్యోగాలు ఇస్తాం. ఏడాదికి 4 లక్షలు ఉద్యోగాలతో ఐదేళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు పెట్టి ప్రపంచ కంపెనీల్లో పనిచేసుకునేలా వర్క్ స్టేషన్లు తీసుకొస్తాం. అవసరమైతే కాకినాడలోనే ఐటీ టవర్ కడుతాం. నచ్చిన కంపెనీలో పనిచేసుకోవచ్చు. టెక్నాలజీని నేను ప్రమోట్ చేశా. సెల్ ఫోన్లు టెక్నాలజీని మనమే ప్రోత్సహించాం. నేడు మీ చేతుల్లో ఉన్న సెల్‌ఫోన్లు దాని ఫలితమే. రాబోయే ఎనిమిది రోజులు సైకిల్ ఎక్కండి. చేతిలో గ్లాసు, కమలం పట్టుకోండి. ఎవరైన అడ్డువస్తే..గ్లాసుకు పదును పెట్టండి. అడ్డువచ్చే ధైర్యం ఎవరికీ లేదు. మీరు వేసే ఓటు జగన్ రెడ్డి గుండెల్లో దిగాలి అని చంద్రబాబు అన్నారు.

## జగన్‌రెడ్డిది క్యాష్ వార్

రైతులను రాజులు చేస్తాం. తూర్పుగోదావరి గోదావరి జలాలతో కళకళలాడే జిల్లా..అలాంటి జిల్లాలో పంట హాలిడేలు ప్రకటించే పరిస్థితి వచ్చింది. గిట్టుబాటు ధర లేదు. వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. అది చేసే భాధ్యత నాది. ఇంటింటికి త్రాగునీరు ఇస్తాం. ప్రతీ ఒక్కరితీ ఇళ్లు కట్టించే బాధ్యత మాది. జాగ లేనివారికి జాగా ఇచ్చి ఇళ్లు కట్టిస్తాం. పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్ లను మూసేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. వృద్దులు ఫించన్ డబ్బులతో అన్న క్యాంటీన్ లో తింటే నెలకు రూ. 450 అవుతుంది. మిగిలినది రూ.1500 వందలు. దీంతో నెలంతా బ్రతికుతారనుకున్నా. అటువంటి అన్నక్యాంటీన్లను సైకో రద్దు చేశాడు. జగన్ రెడ్డి చెబుతున్నట్లు ఇది క్లాస్ వార్ కాదు. ఇది క్యాష్ వార్. ఒకప్పుడు క్వాటర్ బాటిల్ రూ.60 నేడు రూ.200. మద్యంబాబుల బలహీనతను క్యాష్ చేసుకుని దోచుకున్నాడు. మన రాష్ట్రంలో దొరికే బ్రాండ్లు మరెక్కడా దొరకవు. జే బ్రాండ్లతో 35వేల మంది ఆడబిడ్డల మంగళసూత్రాలు తెంచిన దుర్మార్గుడు జగన్ అని ధ్వజమెత్తారు.

## కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ ఫోటోలు వేసి భూమి పత్రాలు ఇస్తాను

తాత ముత్తాతల నుంచి వారసత్వంగా వస్తున్న భూమి పత్రాలపై జగన్ ఫోటో ఎందుకు. వారసత్వంగా వచ్చిన భూమిపై మీ ఫోటో గానీ, మీ తాత ఫోటో గానీ ఉండాలి. జగన్ ఫోటో ఎందుకు? జగన్ అన్న భూహక్కు పత్రం అంట. మీ భూమి ఈయన బాబు ఇచ్చాడా? భూమి పత్రాలపై తన ఫోటో వేసుకుని సైకో ఆనందపడుతున్నాడు. మేం వచ్చిన తర్వాత మీ ఫోటోతో భూమి పాస్ పుస్తకాలు ఇచ్చే భాధ్యత నాది. జగన్ రెడ్డి పాస్ పుస్తకాలను చింపి ముక్కలు చేద్దాం. నా భూమిపై మీ పెత్తనం ఏంటని సైకో పార్టీవారు వచ్చి ఓటు అడిగితే నిలదీయండి. జగన్ రెడ్డి తెచ్చిన చట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్టు కాదు. అది ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు. రేపటి నుంచి మీ భూమి హక్కు పత్రాలను ఒరిజినల్స్ వారి దగ్గర పెట్టుకుని మీకు జిరాక్స్ కాపీలు ఇస్తారట. శాశ్వత రికార్డులు ఉంటేనే భూములు కొట్టేసిన వ్యక్తి జగన్ రెడ్డి. అలాంటిది రికార్డే లేకపోతే..మీ పరిస్థితి ఏమిటీ? దొంగ దగ్గర తాళాలు పెట్టుకుంటే ఏమవుతుందో ఆలోచించండి. మీ భూములు అమ్ముకోవాలన్న జగన్ రెడ్డి పర్మిషన్ కావాలి. జగన్ రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు పోవాలంటే రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ కు ఉరెయ్యాలని అన్నారు.

## జగనన్న జలగ రాజ్యంలో దోపిడీయే విధానం

కాకినాడ పోర్టు ఇతరుల చేతుల్లోకి పోయిందా లేదా?. కాకినాడ పోర్టును మెడమీద కత్తిపెట్టి కూటినీళ్లకు ఈ సైకో రాయించుకున్నాడు. 40 ఏళ్లు కష్టపడి ఆ పోర్టును అభివృద్ధి చేశాం. ప్రక్కనే సెజ్ లో 4 వేల ఎకరాలు ఉంది. రెండో పోర్టు రావాలని వాటిని నేనే సేకరించాను.అవి కూడా నేడు చేతులు మారాయి. జగనన్న జలగ రాజ్యంలో దోపిడీయే విధానం. కొండ బాబు ప్రశ్నించాడని అయన ఇంటిపై దాడి చేశారు. జగన్ రెడ్డికి కోరలు పీకాలి. విశాఖ, కృష్ణపట్నం పోర్టులు వేరే వారి చేతుల్లోకి వెళ్లిపో యాయి. అమర్ రాజా, లులూ లాంటి పరిశ్రమలు రాష్ట్రం విడిచి పోయాయి. విశాఖలో రామానాయుడు స్టూడియో కట్టడానికి భూమి ఇస్తే దాన్ని కూడా దుర్మార్గులు రాయించేసుకున్నారు. ప్రజల ఆస్తుల పైకి వచ్చిన వారిని వదిలిపెట్టకూడదని చంద్రబాబు అన్నారు.

## కాపులకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం

గత ప్రభుత్వంలో రూ.3200 కోట్లు కాపుల సంక్షేమం కోసం ఖర్చు చేశాం. సైకో జగన్ రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తానని చెప్పి రూ.10 కోట్లు ఖర్చు చేయలేదు. రాబోయే ఐదేళ్లలో కాపుల కోసం రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తామని హామీ ఇస్తున్నా. బీసీలకు ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. 50 ఏళ్లు పైబడిన ప్రతీ ఒక్కరికీ ఫించన్ ఇస్తాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సహాయం చేస్తాం. వలలు, బోట్లు, ఆధునికీకరణ కోసం ఆర్థిక సహాయం చేస్తాం. 217 జీవోను రద్దు చేసి మరలా చెరువులను మత్స్యకారులకు ఇస్తాం. 10 శాతం ఎక్సైజ్ షాపులు గీత కార్మికులకు రిజర్వు చేస్తాం. వడ్డెర కులస్తులకు క్వారీలను అప్పగిస్తాం. 10 శాతం ఎక్సైజ్ షాపులు గీత కార్మికులకు రిజర్వ్ చేస్తాం. చేనేత కార్మికులకు 200 యూనిట్ లు మర మగ్గాలకి, పవర్ లూమ్స్ ఉంటే 500 యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తా. సంవత్సరానికి రూ.24 వేలు ఆర్థిక సహాయం చేస్తానని చంద్రబాబు హామీనిచ్చారు.

## కాకినాడను డ్రగ్ సిటీగా మార్చాడు

మేం కాకినాడను స్మార్ట్ సిటీగా చేస్తే...జగన్ రెడ్డి డ్రగ్ సిటీగా మార్చాడు. మరలా కాకినాడను ప్రశాంత నగరంగా మార్చుతాం. పెన్షనర్స్ ప్యారడైజ్..కాకినాడ. అలాంటి నగరాన్ని భూ కబ్జాలకు, పేకాట క్లబ్బులకు, అరాచకాలకు, రౌడీయిజానికి, గూండాయిజానికి, క్రికెట్ బెట్టింగులకు నిలయంగా చేశాడు. పేకాట ఆడించేవాడు మీకు కావాలా? రూ.15 వేల కోట్లు విలువ చేసే బియ్యాన్ని కాకినాడ పోర్టు ద్వారా తరలించారు. వీరిని భూస్థాపితం చేద్దామా వద్దా? ఇదొక పెద్ద కుంభకోణం. రేపు అనేది ఉందని ఈ సైకోలకు భయం లేకుండా పోయింది. జయలక్ష్మి కో ఆపరేటివ్ బ్యాంక్ 26 వేల మంది ఖాతాదారులు రోడ్డున పడ్డారు. వీరిలో కొందరు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికొచ్చారు. ఈయన అవినీతి సామ్రాజ్యం జిల్లా మొత్తం వ్యాపించి ఉంది. పెద్దాపురం గుట్టల్ని మింగేశారు. ఈ అనకొండల్ని ఏం చేయాలి? జగ్గంపేట, అనపర్తి, తదితర ప్రాంతాల్లో ఇష్టానుసారంగా గ్రావెల్ ను దోపిడీ చేశారు. పెద్దాపురం, గండేపల్లి మండలాల పరిధిలో రామేశ్వరం మెట్టలో వందల ఎకరాల్లో గ్రావెల్ తరలించి డబ్బులు కొట్టేసే పరిస్థితికి వచ్చారు. కాకినాడ బెర్త్ నిర్మాణంలో కూడా కమీషన్లు కొట్టేసే పరిస్థితికి వచ్చారు. కాకినాడను దోమలు లేని సిటీగా చేస్తే..ఇప్పుడు వీరే దోమలను తయారు చేసి మీ ఇళ్లకు పంపుతున్నారని చంద్రబాబు విమర్శించారు.

## మమ్మల్ని ఆశీర్వదించండి

ప్రజాగళంతో నేను చేయాల్సింది నేను చేశాను. ఇకపై చేయాల్సింది మీరే. జగన్ రెడ్డి పేదల మనిషని ఫోజులు కొడుతున్నాడు. పేదల పక్షాన నేను ఉంటాను. ఇంకా మెరుగైన సంక్షేమం అందిస్తా. జగన్ రెడ్డికి తెలిసింది దోచుకోవడం...దాచుకోవడమే. ఎదిరించిన వారిని జగన్ రెడ్డి గొడ్డలితో బెదిరిస్తున్నాడు. రేపు జరగబోయే ఎన్నికల్లో 160 పైగా సీట్లు మనమే గెలవాలి. 25 కు 25 పార్లమెంట్లు గెలవాలి. కాకినాడ పార్లమెంట్ కు పోటీ చేస్తున్న శ్రీనివాస్‌ను గెలిపించండి. గ్లాసు గుర్తుకు ఓటేయండి. గ్లాసు గుర్తు కేటాయింపులో కూడా రాజకీయాలు చేస్తున్నారు. అయినా పోరుడుతాం. మీకందరికీ బాగా పరిచయం ఉండే వ్యక్తి, మత్స్యకారుల ప్రజాప్రతినిధి కొండబాబును మంచి మెజారిటీతో గెలిపించండి. కాకినాడ రూరల్ నుంచి పంతం నానాజీని గెలిపించండని చంద్రబాబు కోరారు.





# జగన్‌రెడ్డికి పెన్షన్ల వడదెబ్బ

- కూటమి మేనిఫెస్టోతో బెంబేలు
- పింఛన్ పంపిణీలో శవ రాజకీయాలతో జగన్ కు తలనొప్పి
- మేనిఫెస్టోలో ఇచ్చిన పింఛన్ హామీపై నాలిక మడతేసిన ముఖ్యమంత్రి
- కూటమి హామీలతో జగన్‌రెడ్డి బెంబేలు
- పింఛన్‌ను రూ.250 పెంచటానికి నాలుగేళ్లు ఆగాలన్న వైసీపీ మేనిఫెస్టో
- కలవరంతో కవర్ చేసుకోవాలని కంగారు పడుతున్న జగన్‌రెడ్డి

రాష్ట్రంలో ఒకపక్క ఎందలు భగభగ మండుతుండటంతో ప్రజలు విలవిలలాడుతున్నారు. అవ్వా తాతలకు ఇంటివద్దనే నెలవారీ పెన్షన్లను ప్రభుత్వం ఇవ్వక పోవడంతో ముదసలులు ఎండుటాకుల్లా వాడిపోతున్నారు. ఎన్నికల వేడి పెరగడంతో మరోపక్క ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వదలిపోతున్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయం ప్రచారంలో ఉన్న జగన్‌ను స్పష్టంగా వెంటాడుతోంది. మాటలు తడబడుతున్నాయి. అబద్ధాలు తన నోటివెంట జాలువారుతున్నాయి. ముఖ్యంగా గతనెల 30న కూటమి మేనిఫెస్టో విడుదల అయినప్పటినుంచి జగన్‌రెడ్డిలో పెరిగిపోతున్న కలవరం పలురూపాల్లో బయటపడుతోంది. పేలవంగా సాగిన వైసీపీమేనిఫెస్టోకు భిన్నంగా కూటమి మేనిఫెస్టో ప్రజల్లో సూపర్‌హిట్ అయిందన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడదంతో జగన్‌రెడ్డి బెంబేలెత్తిన దాఖలాలు ఆయన ప్రసంగాల్లో స్పష్టంగా వెల్లడౌతున్నాయి.

## పెన్షన్ల పంపిణీలో గందరగోళం- వికటించిన శవ రాజకీయాల కుట్ర

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న మే నెల పింఛన్ల పంపిణీ నిర్వాకం ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని తీవ్రంగా వెంటాడుతోంది. ఏప్రిల్ నెల పెన్షన్లను ఇంటివద్ద ఇవ్వకపోవడంతో 32మంది అవ్వా తాతలు ఎండ దెబ్బకు బలైపోయారు. ఈ దారుణ అనుభవంతోనైనా మే నెల పెన్షన్లను ఇళ్లవద్ద ఇవ్వటానికి జగన్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదు. పైగా.. గత నెలలో ఊళ్లలోనే ఉన్న సచివాలయాల వద్ద ఇచ్చిన పెన్షన్లను ఈనెల లబ్ధిదారుల బ్యాంక్‌అకౌంట్లలో వేస్తామని చెప్పి.. పెన్షన్ మొత్తాన్ని తీసుకోవటానికి అవ్వా తాతలను నడి ఎండల్లో ఐదుమంచి పది కిలోమీటర్లు ప్రయాణించేలా చేసింది. ఈ కారణంతో ఈనెల మొదటి మూడు రోజుల్లో 17మంది అవ్వా తాతలు చని పోయారని జగన్ సొంత పత్రిక 'సాక్షి'లో తెలిపారు.

ఇళ్ల వద్దనే పెన్షన్లు ఇవ్వాలని ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడు ఎంతగా విజ్ఞప్తి చేసినా వినిపించుకోకుండా రాజకీయ దురుద్దేశాలతో మే నెలలో అవ్వా తాతలను మరింత కష్టాలకు గురిచేసే నీచత్వానికి జగన్‌రెడ్డి ప్రభుత్వం దిగజారింది. పింఛన్ల పంపిణీ నుంచి వలంటీర్లను తప్పించాలంటూ ఎవరో దాఖలు చేసిన పిటీషన్‌పై ఎన్నికల సంఘం ఆదేశాలిస్తే దాన్ని చంద్రబాబు మెడకు చుట్టాలనేది ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాజకీయ కుట్ర.భారీ సంఖ్యలో అవ్వా తాతల మరణాలకు దారితీసి.. దానికి చంద్రబాబుని బాధ్యుడిని చేసి రాజకీయంగా లాభించాలని జగన్ పన్నిన కుట్ర ఆయన మెడకే చుట్టుకుంది. లక్షన్నరకు పైగా ఉన్న సచివాలయ ఉద్యోగులు ఒక్కొక్కరు 40మంది లబ్ధిదారులకు ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వచ్చని చంద్రబాబు చేసిన వాదన ప్రజల్లోకి బాగా వెళ్లింది. ఈ మాత్రం కూడా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేయలేక పోయాడని.. అవ్వా తాతల ప్రాణాలతో రాజకీయ క్రీడకు పాల్పడ్డాడని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు భావించటంతో పింఛన్ల పంపిణీ విషయంలో జగన్‌రెడ్డికి రాజకీయ వడదెబ్బ తగిలిందని పరిశీలకుల అభిప్రాయం.

ఇంటివద్దనే అందించాల్సిన, అందించిన పెన్షన్ల సంఖ్యను క్షణం క్షణం పర్యవేక్షించాల్సిన ముఖ్యమంత్రి తాను, తన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిలు ఎండదెబ్బకు ప్రాణాలు వదలిన అవ్వా తాతల శవాలను లెక్కపెట్టే దుస్థితికి దిగజారారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పింఛన్ల పెంపుపై జగన్ అబద్ధాలు

శుక్రవారంనాడు ప్రకాశం జిల్లా కనిగిరిలో జరిగిన సభలో పింఛన్ల విషయంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తనలో గూడుకట్టుకున్న భయాన్ని, కలవరాన్ని స్పష్టంగా వెల్లడించుకున్నారు. పెన్షన్లకు సంబంధించిన వివిధ అంశాలపై 14నిమిషాలపాటు మాట్లాడి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఈ అంశం ప్రాధాన్యతను ఆయనే ఎత్తి చూపారు. దీంతోపాటే ఆయనలోని భయాం దోళనలను కూడా వెల్లడించుకున్నారు.

నెలవారీ పింఛన్ల లబ్ధిరాశి పెరగాలంటే తిరిగి తనను ముఖ్యమంత్రిని చేయాలని జగన్‌రెడ్డి సూచించారు. దీంతో తాను మరలా అధికారంలోకి వచ్చిన వెంటనే నెలవారీ పింఛన్‌సాయాన్ని పెంచుతానన్నట్లుగా మాట్లాడారు. ఈ మాట వైసీపీ మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చెప్పినదానికి పూర్తి విరుద్ధం.

మేనిఫెస్టోలో అవ్వా తాతలు తమ నెలవారీ పింఛన్‌లో అదనంగా కేవలం రూ.250 పొందాలంటే దాదాపు 4 సంవత్సరాలు(జనవరి 1,2028 వరకు) తప్పక వేచి ఉండాలని చెప్పిన ముఖ్యమంత్రి కనిగిరిలో అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచుతానన్నట్లుగా మాట్లాడి ప్రజలను మభ్యపెట్టచూశారు. దీంతో.. పెన్షన్ల విషయంలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎంత టెన్షన్‌లో ఉన్నారో తెలుస్తోందని పరిశీలకులు అంటున్నారు.

ఐదు సంవత్సరాలపాటు అధికారంలో ఉండి గతంలో చంద్రబాబు ఇచ్చిన నెలవారీ పింఛన్ రూ.2 వేల నుండి నేటి ఎన్నికల తరుణంలో రూ.3 వేలు చేసిన ముఖ్యమంత్రి రానున్న ఐదేళ్లలో.. అది కూడా 2024 ఎన్నికలకు ముందు మాత్రమే మరో రూ.500 పెంచుతానని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మేనిఫెస్టోలో స్పష్టం చేశారు. దీనికి భిన్నంగా.. తమ కూటమి మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే నెలవారీ పింఛన్ ను రూ.4 వేలకు పెంచుతామని, ఈ ఏప్రిల్ నుంచే పెంచిన పింఛన్‌ను అందిస్తామని, మొత్తం పింఛన్ దారుల్లో 75శాతానికి పైగా... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ముస్లింలకు 50ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

గత ఐదేళ్ల పాలనలో జగన్ నిర్వాకాల దెబ్బకు ఆదాయాలు పెరగక, ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో చంద్రబాబు ఇచ్చిన పింఛన్ హామీలకు ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. నిస్సారంగా సాగిన వైసీపీ మేనిఫెస్టో కంటే కూటమి మేనిఫెస్టో హామీలు పేదలకు బాగా మేలుచేసేలా ఉన్నాయని జగన్‌పార్టీ నాయకులు, శ్రేణులే మాట్లాడటం జగన్‌లో తీవ్రకలవరాన్ని సృష్టించింది.

అందువల్లనే. తనకు సహజ మైన అబద్ధాలతో మేనిఫెస్టోకు విరుద్ధంగా ఒకవేళ అధికారంలోకి వస్తే వెంటనే పింఛన్లను పెంచుతానన్న విధంగా మాట్లాడి మరోసారి తన మాట నిలకడలేని నైజాన్ని ఆయనే వెల్లడించుకున్నాడని.. ఇది త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్న జగన్‌రెడ్డి భయానికి అద్దం పడుతోందని పరిశీలకుల అభిప్రాయం

## కొవ్వూరు, గోపాలపురం, తణుకులో నేడు నారా రోహిత్ ప్రచారం



అమరావతి: సినీహీరో నారా రోహిత్ ఆదివారం కొవ్వూరు, గోపాలపురం, తణుకు నియోజకవర్గాల్లో ఎన్డీఏ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం నిర్వహించనున్నారు. నిరుద్యోగులు, మహిళలతో రోహిత్ ప్రత్యేకంగా భేటీ అయి రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్‌కు ఎంత కీలకమైనవో వివరిస్తారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడాల్సిన ఆవశ్యకతను వివరిస్తారు. శనివారం ఉత్తరాంధ్రలో రోహిత్ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు.



### ఇతర రాష్ట్రాల అబ్జర్వర్ల పరిశీలనలో

# ఎన్నికలు జరపాలి

- సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలను మొహరించాలి
- కేంద్ర ఎన్నికల సంఘానికి కనకమేడల లేఖ

ఢిల్లీ,చైతన్యరథం: రాష్ట్రంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో అధిక సంఖ్యలో అబ్జర్వర్‌లను నియమించాలని, వీరిని ఇతర రాష్ట్రాల నుండి తీసుకురావాలని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. వైసీపీ స్థానిక అధికారులతో కలిసి అధికార దుర్వినియోగానికి పాల్పడే అవకాశముందని, దీన్ని నివారించాలంటే ప్రతి జిల్లాలోనూ అబ్జర్వర్లను నియమించాలని, అది కూడా ఇతర రాష్ట్రాల నుండి తీసుకురావాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించాలని, ఇప్పటికి 14 నియోజకవర్గాలనే సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించారని, కానీ ఇందులో పులివెందుల లేకపోవడం విస్మయాన్ని కల్గిస్తుందన్నారు. గొడవలు జరిగే అవకాశమున్న ప్రతి ప్రాంతాన్ని గుర్తించి ఆ ప్రాంతాలకు పెద్ద ఎత్తున కేంద్ర బలగాలను తరలించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని రవీంద్రకుమార్ కోరారు. కానీ రాష్ట్రంలో ఉన్న కేంద్ర బలగాలను మహారాష్ట్రకు పంపించారని, దీని వల్ల రాష్ట్రంలో శాంతి భద్రతల రక్షణ కష్టమౌతుందని, వెనెవెంటనే కేంద్ర బలగాలను పెద్ద ఎత్తున మొహరించాలని కోరారు. ఈమేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి శనివారం లేఖలు రాశారు. ఆ లేఖల వివరాలపై రవీంద్ర కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాతకూడా రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. అధికార వైసీపీకి కొమ్ముకాస్తున్న అధికారులు, పోలీసులు ఎలాగైనా జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి



అధికారంలోకి తీసుకురావాలని కోరుకుంటున్నారని, ఇందులో భాగంగా టీడీపీ, ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలపై వైసీపీ గూండాలు దాడులు చేస్తూ బెదిరిస్తున్నారని తెలిపారు. అధికార వైసీపీకి సీఎస్, డీజీపీ పూర్తి మద్దతుగా ఉండదంతోనే ఈరకమైన హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయని, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత వందకు పైగా ఘటనలు జరిగాయని, ప్రతిపక్ష పార్టీల నేతలు, కార్యకర్తల హత్యలు కూడా జరిగాయని తెలిపారు. సీఎస్, డీజీపీని బదిలీ చేస్తేనే ఈ హింసాత్మక ఘటనలు ఆగుతాయని, రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడబడతాయని అన్నారు. ఈమేరకు తమ పార్టీ అధినేత చంద్రబాబునాయు డు కూడా వీరిని బదిలీ చేయాలని గతంలోనే డిమాండ్ చేసినట్లు చెప్పారు. పెన్షన్ల పంపిణీ విషయంలోనూ అవ్వా తాతలను ఇబ్బందులు పెట్టి...వాటికి కారణం చంద్రబాబు అని చెప్పి ఆయనపైన వ్యతిరేకత తీసుకురావాలనే కుట్ర చేశారని, ఆ కుట్రలో సీఎస్ కూడా భాగాస్వామిగా ఉన్నాడని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్‌రెడ్డి పాలనపై విపరీతమైన వ్యతిరేకత ఉందని, కూటమి కచ్చితంగా గెలిచి తీరుతుందనే అంచనాలు వైసీపీ నాయకత్వానికి కూడా ఉన్నాయ న్నారు. అందుకునే ఏదో విధంగా గొడవలు సృష్టించి, కుట్ర పూరితంగా చంద్రబాబు ప్రతిష్ఠను దిగజార్చి గెలవాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడని,అందుకు అధికారులు,పోలీసులు కూడా సహకరిస్తున్నారని చెప్పారు.రాష్ట్రంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కూడా చర్యలు తీసుకోవాలని, కానీ ఆయన నిర్లిప్తంగా ఉంటున్నారని, ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.

## పోస్టల్ బ్యాలెట్‌పై గందరగోళం

ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ల ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడంలో పాటించాల్సిన నియమాలను అధికారులు అనుసరించడం లేదని కనకమేడల రవీంద్రకుమార్ సీఈసీకి ఫిర్యాదు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల లిస్టును బహిర్గతం చేయాల్సి ఉండగా 12 నియోజకవర్గాల్లో తప్ప మిగిలిన చోట్ల ఎక్కడా జాబితాను వెల్లడించలేదన్నారు. చాలా చోట్ల ఉద్యోగులు ఓటేయడానికి వెళ్తే వారి పేర్లు ఓటర్ల జాబితాలో కనిపించడం లేదని చెప్పారు. ఓట్లు వేసే ఫెలిసిటేషన్ సెంటర్లలో గెజిటెడ్ ఆఫీసర్లు ఉండాలని, ఓటు వేసిన తర్వాత బ్యాలెట్ పేపర్‌పై వారి స్టాంప్ వేయాలని, కానీ చాలా చోట్ల గెజిటెడ్ ఆఫీసర్లు ఓటింగ్ జరిగే సమయంలో ఉండడం లేదని, ఉన్నా కూడా ఓటును చెల్లకుండా చేసేందుకు వారి స్టాంప్‌ను వేయడం లేదని, వీటిని నివారించాలని కోరారు. చాలా మంది ఉద్యోగులకు ఫాంమ్ 12 తిరిగి ఇచ్చేందుకు అవకాశం ఇవ్వడం లేదని కనక మేడల రవీంద్ర కుమార్ ఫిర్యాదు చేశారు.

# మేం వచ్చాక రౌడీలు దేశమైనా వదలాలి, జైళ్లలోనైనా ఉండాలి!



- చట్టాలను అతిక్రమించిన వారి భరతం పట్టేందుకే రెడ్‌బుక్
- నాయకులను తయారుచేసే కర్మాగారం తెలుగుదేశం పార్టీ
- వైసీపీ నేతల భూకబ్జాలు, రెవిన్యూ అక్రమాలపై విచారణ జరిపిస్తాం
- రాజంపేటను జిల్లా కేంద్రంగా మారుస్తాం... అభివృద్ధికి బాటలు వేస్తాం
- అన్నమయ్య డ్యామ్ పునర్నిర్మిస్తాం... బాధితులకు న్యాయం చేస్తాం
- రాజంపేట యువగళంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

రాజంపేట: చంద్రబాబు అంటే అసాంఘిక శక్తులకు హడల్, రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎర్రచందనం స్మగ్లర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు, రౌడీలు, దొంగలు దేశం వదిలి అయినా వెళ్లాలి, లేదా జైళ్లలో అయినా ఉండాలి, బయట మాత్రం తిరగలేరని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. రాజంపేటలో శనివారం నిర్వహించిన యువగళం సభకు ప్రముఖ యూ ట్యూబ్ ఛానల్ అదాన్ జర్నలిస్టు కిషోర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి, అయిదేళ్లలో 31వేల మంది మహిళలు అదృశ్యమయినా ముఖ్యమంత్రి ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. మహిళా హెూంమంత్రి ఉన్నారో, లేదో తెలియదు, గుంటూరు జిల్లాలో రమ్య అనే యువతిని ఓ శాడిస్టు చంపితే నేను అక్కడకు వెళ్లాను. జీవితంలో మొదటి సారి స్టేషన్‌కు వెళ్లా. జగన్ వచ్చాక గంజాయి, నాసి రకం మద్యం పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదటి వందరోజుల్లో గంజాయికి అడ్డుకట్ట వేస్తాం. గంజాయివల్ల ఒక తరం నాశనమైంది. 2019కి ముందు నాపై ఒక్క కేసులేదు. వైసీపీ పాలనలో 23 కేసులు పెట్టారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53రోజులు జైల్లో పెట్టారు. సింహం బయటకు వచ్చాక జగన్‌ను వేటాడుతుంది, వదిలిపెట్టదు. ఈ లోకేష్ తగ్గేదే లేదు. బాంబులకే భయపడని కుటుంబం మాది. చిల్లర కేసులకు భయపడతామా? తండ్రిని అడ్డంపెట్టుకుని నేను సిమెంటు ఫ్యాక్టరీలు, పేపర్, టీవీలు పెట్టలేదు. నీతి,నిజాయితీలే మాకు శ్రీరామ రక్ష. అధికారులు రాజ్యాంగ బాధ్యతలను నిష్పక్షపాతంగా అమలు చేయాలి. కొందరు చట్టాలను అధికారపార్టీకి చుట్టంగా మార్చారు. అటువంటి వారికి గుణపాఠం చెప్పేందుకే రెడ్ బుక్ పెట్టా. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి సర్వీసునుంచి డిస్మిస్ చేస్తాం. చేసిన తప్పుకు జైలుకు పంపి తీరుతామని లోకేష్ స్పష్టం చేశారు.

## అన్నమయ్య డ్యామ్‌ను పునర్నిర్మిస్తాం

జగన్ అండ్ కో ఇసుక దాహంతో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయింది. అడ్డగోలుగా ఇసుక దోచేస్తున్నారు. జగన్ ధనదాహంతో 38మంది అమాయకులు బలయ్యారు. నెలలో ఆదుకుంటానన్న జగన్ ఇప్పటి వరకు ఒక్కరికి కూడా సాయం అందించలేదు. మేం అధికారంలోకి వచ్చాక మొదటి వందరోజుల్లో డ్యామ్ బాధితులకు న్యాయం చేస్తాం. అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం చేసి నీళ్లు నిలుపుతాం. అరటికి, కర్బూరకు గిట్టుబాటు ధర అందిస్తాం. రైతులను ఆదుకుంటాం. కోల్డ్ స్టోరేజి, రైపినింగ్ చాంబర్స్‌ను ఏర్పాటు చేస్తాం. ఔత్సాహికులను ప్రోత్సహిస్తాం. టీడీపీ అధికారంలో ఉన్నపుడు ఏపీపీఎస్సీ ద్వారా 32వేల పోస్టులు భర్తీ చేశాం. గత టిడిపి ప్రభుత్వాల హయాంలో 11 డిఎస్సీలతో 1.7 లక్షల టీచర్ పోస్టులు భర్తీచేశాం. కాంగ్రెస్, వైసిపి పట్టించుకోలేదు. అవినీతి లేకుండా యూనిఫైడ్ వెబ్ సైట్ తెస్తాం. పారదర్శకంగా పోస్టులు భర్తీచేస్తాం. పోలవరం ఎపికి జీవనాడి. రివర్స్ టెండరింగ్ పేరుతో సర్వనాశనం చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయా ల్సి ఉంది. రాయలసీమలో హంద్రీనీవా పూర్తిచేయాలి. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతి గడపకు తాగునీరు అందిస్తాం. గత ప్రభుత్వ హయాంలో హంద్రీనీవా 90శాతం పూర్తిచేశాం. అధికారంలోకి వచ్చాక చివరి ఎకరం వరకు సాగునీరు అందిస్తాం. అధికారంలోకి వచ్చాక గతంలో ఇచ్చిన మాట ప్రకారం రాజంపేటను జిల్లా కేంద్రంగా మారుస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### కోడికత్తి 2.0 స్పెషల్ గులకరాయి!

2019లో కోడికత్తి డ్రామాతో బాబాయి శవం బయటకు వచ్చింది. ఇప్పుడు కోడికత్తి 2.0 స్పెషల్ గులకరాయి వచ్చింది. జగన్‌పై రాయివేశారని తొలుత నేను బాధపడ్డా. ముఖ్యమంత్రిపై ఎవరూ రాళ్లు వేయకూడదు. అది స్పెషల్ గులకరాయి. అదే రాయి జగన్‌తోపాటు వెల్లంపల్లి రెండుకళ్లకు, మరో ఇద్దరికి తగిలిందట. జగన్ బస్సు యాత్రలో గాయానికి బ్యాండేజ్ వేశారు. తర్వాత అక్కడ చిన్న మచ్చకూడా లేదు. అది స్పెషల్ గులకరాయి అని అర్థమైంది. ఇప్పుడు నేను భయపడుతున్నా. గులకరాయి డ్రామా తరువాత ఎవరి శవం లేస్తుందోనని. హత్యారాజకీయా లను నమ్మొద్దని యువతను కోరుతున్నా. బాబాయిని చంపింది ఎవరు, హూ కిల్డ్ బాబాయ్. టీవీలో తొలుత గుండెపోటు అన్నారు, తర్వాత గొడ్డలిపోటుగా మారిపోయింది. వివేకం సినిమాలో చార్జిషీటు సేమ్ టు సేమ్ ఉంది. బాబాయిని చంపి చంద్రబాబుపై నెట్టారని లోకేష్ విమర్శించారు.

## ఫ్యాన్‌కు కరెంటు షాక్ ఖాయం

రాజంపేట జోషే వేరు, కడప జిల్లా ఊపే వేరు, ఇక్కడి ప్రజల జోష్ చూస్తుంటే ఫ్యాన్ మాడిమసైపోవడం ఖాయం. మే 13న ఫ్యాన్ కు కరెంటు షాక్ ఇవ్వబోతున్నారు. అన్నమాచార్యులు జన్మించిన నేల ఈ పుణ్యభూమి. సిద్దవటం కోట, చారిత్మాత్మక గండికోట, ప్రఖ్యాతిగాంచిన దర్గా ఇక్కడ కొలువయ్యాయి. మేం అధికారంలో ఉన్నప్పుడు కడపకు అనేక కార్యక్రమాలు చేశాం. ఒంటిమిట్ట ఆలయాన్ని వందకోట్లతో అభివృద్ధి చేశాం. గండికోటను ఇంటర్నేషనల్ టూరిస్ట్ కేంద్రంగా అభివృద్ధి చేశాం, కడప దర్గాను అభివృద్ధి చేయడమేగాక హజ్ హౌస్ తెచ్చాం. గండికోట ప్రాజెక్టు పూర్తిచేసి పులివెందులకు కూడా నీళ్లిచ్చిన వ్యక్తి చంద్రబాబు. ఆయన ఒక్కటే నమ్ముతారు. ఎన్నికలప్పుడు 3 నెలలే రాజకీయాలు, ఆ తర్వాత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం చేస్తారు. 2019లో ఒక్క అవకాశం మాయలో మోసపోయాం. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 2.3 లక్షల పోస్టులు భర్తీ అన్నాడు. ఒక్క పోస్టు భర్తీచేశాడా? 25కి 25 ఎంపిలు ఇస్తే ప్రత్యేక హెూదా తెస్తానన్నారు. 31మంది ఉన్నారు. ఏనాడైనా రాష్ట్రం గురించి పార్లమెంటులో మాట్లాడారా? యువత ఆలోచించాలని లోకేష్ అన్నారు.

## బాబాయిని ఎవరు చంపారో అర్థమైందా?

జగన్‌ను చూస్తే బిల్డప్ బాబాయి గుర్తొస్తాడు. మూడు రాజధానులు అన్నాడు, ఎక్కడా ఒక్క ఇటుకవేయలేదు. 30లక్షల ఇళ్లు అన్నాడు, 3వేలు కూడా కట్టలేదు. జగన్ ఐపిఎల్ టీమ్ పెడతారట. దానిపేరు కోడికత్తి వారియర్స్. బ్యాట్స్‌మెన్ అవినాష్ రెడ్డి, బెట్టింగ్ స్టార్ అనిల్, అరగంట అంబటి, గంట అవంతి, బూతుల స్టార్ సన్నబియ్యం సన్నాసి, మొత్తం విప్పేసిన గోరంట్లను ఇందులో ఆటగాళ్లుగా పెడితే బాగుంటుంది. ఇలాంటి వాళ్ల చేతిలో మన భవిష్యత్తు పెడతామా, యువత ఆలోచించాలి. చంద్రబాబుపై నిందలు వేశారు. నిజం నిప్పులాంటిది. సునీత రూపంలో బయటకు వచ్చింది. ఇప్పుడైనా వివేకాను ఎవరు చంపారో అర్థమైందా? చంద్రబాబు ఏనాడూ హత్యారాజకీయాలు, మతఘర్షణలు ప్రోత్సహించలేదు. పిల్లలు బాగా చదువుకుని ప్రపంచంలో తెలుగువారు అగ్రగామిగా ఉండాలనేదే ఆయన ఆకాంక్ష. ఎన్టీఆర్ నుంచి అదే ఆశయంతో పనిచేశారు. టిడిపి పాలనలో పెట్టుబడులు తెచ్చాం. ఈసారి కూటమిని గెలిపిస్తే కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు.

## సొంతవారే నమ్మలేదు... ప్రజలెలా నమ్మాలి?

బిల్డప్ బాబాయి కొత్తచట్టం తెచ్చారు. మన తల్లిదండ్రులు, తాతలు సంపాదించిన భూముల పట్టాలపై జగన్ ఫోటోలు వేశారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం ఎంత ప్రమాదమో ప్రజలు ఆలోచించాలి. ఒరిజినల్ పత్రాలు ఆయన దగ్గర పెట్టుకుని జిరాక్స్ కాపీలు మనకు ఇస్తారట. భూ వివాదం ఉంటే అధికారులు తేలుస్తారట. చాలా మంది అధికారులు ఎవరు అధికారంలో ఉంటే వారి కొమ్ముకాస్తున్నారు. పేదప్రజల భూములకు సెటిల్‌మెంట్లు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రెండో సంతకంతో ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుచేస్తాం. జగన్ మీ బిడ్డనని అంటున్నాడు, మీ భూమి నాది అని కొట్టేస్తాడు. అందుకే ఒరిజినల్ పత్రాలు ఆయన వద్ద పెట్టుకొని జిరాక్స్‌లు ప్రజలకు ఇస్తానంటున్నారు. సొంత తల్లి, చెల్లెలే ఆయనను నమ్మడంలేదు. అయిదుకోట్ల ఆంధ్రులు ఎలా నమ్మాలి? సొంతవారికి న్యాయం చేయనివాడు, అవమానించిన వాడు మనకు న్యాయం చేస్తాడా ఆలోచించాలి. సిబిఎన్ అంటే బ్రాండ్, జగన్ అంటే జైలు, చంద్రబాబు హయాంలో కియా, హెచ్ సిఎల్, ఫ్యాక్స్ కాన్, జోహెూ వంటి పరిశ్రమలు వచ్చాయి. జగన్ చూసి అమర్ రాజా, లులూ, హెచ్‌ఎస్‌బిసి, జాకీ పక్కరాష్ట్రానికి పారిపోయాయి. ఎవరినీ వదిలిపెట్టలేదు సైకో జగన్. 2014లో ఎపి విభజన జరిగింది. కట్టుబట్టలతో బయటకు గెంటారు. సచివాలయం, అసెంబ్లీ హైదరాబాద్ లో ఉంది. 5కోట్ల ఆంధ్రులను ఒప్పించి ఒకే రాజధాని,

- (మిగతా వివరాలు 7లో)

### ఫ్యాన్‌కు కరెంటు షాక్ ఖాయం

రాజంపేట జోషే వేరు, కడప జిల్లా ఊపే వేరు, ఇక్కడి ప్రజల జోష్ చూస్తుంటే ఫ్యాన్ మాడిమసైపోవడం ఖాయం. మే 13న ఫ్యాన్ కు కరెంటు షాక్ ఇవ్వబోతున్నారు. అన్నమాచార్యులు జన్మించిన నేల ఈ పుణ్య భూమి. సిద్దవటం కోట, చారిత్మాత్మక గండికోట, ప్రఖ్యాతిగాంచిన దర్గా ఇక్కడ కొలువయ్యాయి. మేం అధికారంలో ఉన్న పుడు కడపకు అనేక కార్యక్రమాలు చేశాం. ఒంటిమిట్ట ఆలయాన్ని వందకోట్లతో అభి వృద్ధి చేశాం. గండికోటను ఇంటర్నేషనల్ టూరిస్ట్ కేంద్రంగా అభివృద్ధి చేశాం, కడప దర్గాను అభివృద్ధి చేయడమేగాక హజ్ హౌస్ తెచ్చాం. గండికోట ప్రాజెక్టు పూర్తిచేసి పులివెందులకు కూడా నీళ్లిచ్చిన వ్యక్తి చంద్ర బాబు. ఆయన ఒక్కటే నమ్ముతారు. ఎన్నిక లప్పుడు 3 నెలలే రాజకీయాలు, ఆ తర్వాత రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం చేస్తారు. 2019లో ఒక్క అవ కాశం మాయలో మోసపోయాం. అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరంలో 2.3 లక్షల పోస్టులు భర్తీ అన్నాడు. ఒక్క పోస్టు భర్తీచేశాడా? 25కి 25 ఎంపిలు ఇస్తే ప్రత్యేక హెూదా తెస్తానన్నారు. 31 మంది ఉన్నారు. ఏనాడైనా రాష్ట్రం గురించి పార్లమెంటులో మాట్లాడారా? యువత ఆలోచించాలని లోకేష్ అన్నారు.

# మేం వచ్చాక రౌడీలు దేశమైనా వదలాలి, జైళ్లలోనైనా ఉండాలి!

(6వ పేజీ తరువాయి)

ఒకే రాష్ట్రమని అమరావతిని ఒప్పించారు. 15 లక్షల కోట్ల పెట్టుబడులు, 35 లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు చేసుకున్నాం. కియా, హెచ్ సిఎల్ వంటి 40 వేల పరిశ్రమలు తెచ్చి, 6లక్షలమందికి ఉద్యోగాలు కల్పించామని లోకేష్ చెప్పారు.

## కడప స్టీల్‌ప్లాంట్‌లో ఒక్క ఇటుక వేశారా?

గత ఎన్నికల్లో కడప జిల్లాలో అన్ని స్థానాల్లో వైసిపిని గెలిపించారు. ఉమ్మడి కడపకు ఒక్క కంపెనీ, ఒక్క ఉద్యోగం తెచ్చారా? కడప స్టీల్‌ప్లాంట్ లో ఒక్క ఇటుకవేశారా? నాడు, నేడు రాయలసీమకు అండగా నిలబడింది టిడిపి. పాదయాత్ర సమయంలో మిషన్ రాయలసీమ పేరుతో డిక్లరేషన్ ఇచ్చా. హార్టికల్చర్ హబ్ గా రాయలసీమను తీర్చిదిద్దుతాం. ప్రతిగడపకు పైప్‌లైన్ ద్వారా కుళాయి నీరిస్తాం. కడపను స్పోర్ట్స్ సిటీగా తీర్చిదిద్దుతానని ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం. యువగళం పాదయాత్రలో కడప ప్రజలు కష్టాలు నేరుగా తెలుసుకున్నా. ప్రజల కష్టాలు తీర్చేందుకే చంద్రబాబు, పవనన్న సూపర్ -6 హామీలు ఇచ్చారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి సంతకం మెగా డిఎస్సీపైనే. 5సంవత్సరాల్లో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాలు వచ్చేవరకు ప్రతినెలా 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం, ఫ్యాన్ నుంచి గ్రూప్ వరకు యూనిఫైడ్ వెబ్‌సైట్, నోటిఫికేషన్ తెస్తాం. యువతకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేస్తామని లోకేష్ చెప్పారు.



## ఆంధ్రులారా మేలుకోండి... ఇంకెన్నాళ్లు వలస బతుకులు?

కడప సాక్షిగా ఎపి ప్రజలకు పిలుపునిస్తున్నా. మేలుకోండి ఆంధ్రులారా! ఎన్నాళ్లు ఉద్యోగాల కోసం పొరుగురాష్ట్రాలకు వలస వెళ్లాలి. మనకు పౌరుషం లేదా, అత్మగౌరవం లేదా, పరిశ్రమలు తెచ్చుకోలేమా, 63సంవత్సరాలు కష్టపడి హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకున్నాం.ఆ చరిత్రను తిరగరాసేదానికే అమరావతి రాజధానిగా ప్రకటించాం. టిడిపి హయాంలో సాగు, తాగునీటి ప్రాజెక్టులు, పెట్టుబడులు తెచ్చాం. నేను యువగళంలో ఎక్కువ నడిచింది రాయలసీమలోనే. కియా, టిసిఎల్ ఎదుట సెల్ఫీ ఛాలెంజ్ విసిరాను. జగన్ ఒక్క కంపెనీ అయినా తీసుకువచ్చారా అని సవాల్ విసిరా. అక్కడ నుంచి సౌండ్ రాలేదు. జగన్ పనైపోయింది. జరుగు జగన్, వచ్చేది కూటమి ప్రభుత్వమే. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కులం, మతం పక్కనబెట్టి కూటమి అభ్యర్థులను గెలిపించండి. వైసిపి నాయకులకు తెలిసింది ఒక్కటే కులం, మతం, ప్రాంతం పేరుతో చిచ్చుపెట్టడం. సిఎఎపై దుష్ప్రచారాన్ని నమ్మవద్దు. మన ఓటుపైనే మన భవిష్యత్ ఆధారపడి ఉంది. అందరూ గర్వపడేలా రాజధాని నిర్మాణం, రాష్ట్రమంతా సమగ్రాభివృద్ధి చేస్తాం. మీ ఆలోచనలు ఏమిటో తెలుసుకోవడానికి వచ్చాను. జగన్ లా పరదాలు కట్టుకుని తిరగాలని నాకు లేదని లోకేష్ అన్నారు.

## పరిశ్రమలకు కులం రంగు రుద్దుతున్నారు

5కోట్ల ఆంధ్రులు తెలుసుకోవాలి. జగన్ వచ్చాక పరిశ్రమలకు పార్టీ పేర్లు రుద్దుతున్నారు. అమర్‌రాజా బ్యాటరీ అత్యధిక పన్ను కట్టే కంపెనీ. జయదేవ్ టిడిపి ఎంపిగా ఉన్నారని వేధించి పొల్యూషన్, లేబర్ డిపార్ట్‌మెంట్ తో దాడులు చేయించి ఇబ్బందిపెట్టారు. దాంతో అమర్ రాజా విస్తరణ ప్లాంటు తెలంగాణాకు వెళ్లింది. 20వేల ఉద్యోగాలు వెళ్లిపోయాయి. టిడిపి అధికారంలో ఉండగా భారతి, సాక్షి, సండూర్ పవర్ జోలికి వెళ్లామా? పార్టీలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధి, ఉపాధి కల్పనే బాబు లక్ష్యం. జగన్ విద్యుత్ పిపిఎలు రద్దుచేశారు, క్వారీ ఓనర్లు, మైన్ ఓనర్ల నుంచి పాపాల మిథున్ రెడ్డి మైన్లు కూడా లాక్కున్నారు. దీనివల్ల నష్టపోయింది ఎపి యువత. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరు వచ్చి ఎపిలో పెట్టుబడి పెడతారు. అయిదేళ్లలో ఒక్క పరిశ్రమ రాలేదు. అందుకే ఫ్యాన్ కు కరెంటు షాక్ ఇవ్వాలి. మన ప్రభుత్వం వస్తుంది. ఎంఎస్ ఎంఈలకు సబ్సిడీలు ఇస్తాం. జగన్ వచ్చాక వంద సంక్షేమాలు రద్దుచేశారు జగన్. ఆపేసిన సంక్షేమ పథకాలు ప్రారంభించే బాధ్యత తీసుకుంటాం. అందులో భాగంగా అన్న క్యాంటీన్లు తెరిపిస్తామని లోకేష్ చెప్పారు.

## భూకబ్జాలు, రెవిన్యూ అక్రమాలపై విచారణ

వైసిపి నాయకులు యథేచ్ఛగా భూకుంభకోణాలు చేస్తున్నారు. అబ్దుల్ సలామ్ భూమిని నంద్యాలలోని సండే ఎమ్మెల్యే లాక్కున్నారు. దాంతో ఆయన కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ఘటనలు జరిగాయి. అధికారంలోకి వచ్చాక భూకబ్జాలు, రెవిన్యూ అక్రమాలపై ఎంక్వయిరీ వేస్తాం, బలవంతం భూములు లాక్కున్న వారిపై చర్యలు తీసుకుని, వాస్తవదారులకు అందజేసే బాధ్యత తీసుకుంటాం. రాబోయేది డబుల్ ఇంజన్ ప్రభుత్వం, అహర్నిశలు కష్టపడి 20లక్షల ఉద్యోగాలు తెస్తాం. జగన్ విధ్వంసక పాలనలో వెళ్లిపోయిన పరిశ్రమలను బతిమాలి తిరిగి పెట్టుబడులను ఎపికి తెచ్చి యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తాం. స్థానికంగానే యువతకు ఉద్యోగాలిస్తాం. చంద్రబాబు హయాంలో షామి ఫోన్, కియా, అపోలో టైర్స్, హీరో, ఏసియన్ పెయింట్స్, బర్జర్ పెయింట్స్ మేడిన్ ఎపి. అయిదేళ్లలో ఎన్నో పరిశ్రమలు తెచ్చామని లోకేష్ చెప్పారు.

## అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలి

అరాచక ప్రభుత్వం పోవాలంటే కూటమి రాజంపేట ఎంపి అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా సుబ్రహ్మణ్యంను గెలిపించాలి. అప్పుడే నియోజకవర్గం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయి. 2014లో మేం అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతంలో వేలకోట్లతో అభివృద్ధి చేశాం. అయినా ప్రజలు వైసిపిని గెలిపించారు. భూకబ్జాలు చేస్తూ కొండలు, గుట్టలు, శ్మశానాలు కొట్టేస్తున్నారు. కబ్జాదారుగా పేరొందిన ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డికే మళ్లీ జగన్ టిక్కెట్ ఇచ్చారు. ఈసారి ఆయనను గెలిపిస్తే మన ఇంటిపైన ఉన్న కప్పు కూడా పీక్కెళతారు. రాత్రికిరాత్రి భూములు లాక్కుంటారు. అది ఆగాలంటే సుబ్రహ్మణ్యంను భారీ మెజారిటీతో శాసనసభకు పంపండి. ఎంపి అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డి పోటీచేస్తున్నారు. ఆయన హయాంలో కౌలు రైతులకు చట్టాన్ని తెచ్చారు. ఆ చట్టాన్ని ఆదర్శంగా మేం తీసుకుంటాం. మంచి ఆలోచనలు ఉన్నవ్యక్తి. పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చే దమ్ము ధైర్యం ఉన్న వ్యక్తి. పాపాల మిథున్ రెడ్డిని 2 సార్లు గెలిపించారు. ఒక్క పరిశ్రమ తెచ్చారా, ఉద్యోగాలు ఇచ్చారా. మన కోసం పనిచేసే కిరణ్ కుమార్ ను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. రాజంపేట టిడిపి అభ్యర్థి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. నేను అభ్యర్థిగా వచ్చిన 30రోజుల్లో చంద్రబాబు ఇక్కడకు వచ్చి రాజంపేటను జిల్లా కేంద్రం చేయిస్తానని హామీ ఇప్పించాను. జిల్లా కేంద్రం రాకుండా చేసిన వ్యక్తి స్థానికుడా, నేను స్థానికుడినా? రాజంపేట ఆకాంక్షలను అసెంబ్లీలో విన్పించి జిల్లా కేంద్రం చేయిస్తాను. రాజంపేటలో మెడికల్ కాలేజ కూడా మంజూరు చేయిస్తాం. రాజంపేట అసెంబ్లీ అభివృద్ధికి కట్టుబడి ఉంటా. టిడిపి అజెండా అమలుచేస్తాను. ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు.







## ఉత్సాహంగా సాగుతున్న నారా లోకేష్ యువగళం

### - 6న రాజమండ్రి, 8న పీలేరులో ప్రధాని మోదీ కార్యక్రమాలకు యువనేత హాజరు

రాజంపేట: జగన్ అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా సమరభేరి మోగించిన యువనేత నారా లోకేష్ యువగళం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతోంది. యువగళం సభలు నిర్వహిస్తున్న ప్రతిచోట యువతనుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. అయిదేళ్లపాలనలో తాము అనుభవించిన కష్టాలను యువతీయువకులు లోకేష్‌తో పంచుకుంటున్నారు.మరోనెలలో ప్రజాప్రభుత్వం వచ్చాకకష్టాలు తీరుస్తామని భరోసా ఇస్తున్న యువనేత... రాబోయే ఎన్నికల్లో యువత పోషించాల్సిన పాత్రపై దిశానిర్దేశం చేస్తున్నారు. ఇప్పటికే ఒంగోలు, నెల్లూరు, చంద్రగిరి, నంద్యాల, రాజంపేటల్లో యువగళం సభలు పూర్తి కాగా, 5న ఏలూరు సభలో యువనేత పాల్గొంటారు. 6న రాజమండ్రిలో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొనే కార్యక్రమానికి హాజరవుతారు. 7న విజయనగరం యువగళం సభలో పాల్గొంటారు. 8వ తేదీన ప్రధాని మోడీ పాల్గొనే పీలేరు కార్యక్రమానికి యువనేత హాజరుకానున్నారు.

# సంపద సృష్టించి సంక్షేమం అందిస్తాం

## రాజంపేట యువగళం సభలో యువత ప్రశ్నలకు లోకేష్ జవాబులు



రాజంపేట: సంపద సృష్టించి సంక్షేమం అందిస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పారు. అభివృద్ధి-సంక్షేమం రెండు చక్రాలుగా రాష్ట్ర ప్రగతిరథాన్ని పరుగులు పెట్టిస్తామన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేటలో శనివారం జరిగిన యువగళం సభలో లోకేష్ పాల్గొన్నారు. ప్రముఖ యూ ట్యూబ్ ఛానల్ ఆదాన్ జర్నలిస్టు కిషోర్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో యువత ప్రశ్నలకు లోకేష్ బదులిచ్చారు.

**కిషోర్, యాంకర్:** రాజంపేట కీలకమైన ప్రాంతం. ఇక్కడ గెలిచిన పార్టీనే అధికారంలోకి వస్తుంది. ఇలాంటి గడ్డపై ఏ ధైర్యంతో సమరశంఖం పూరిస్తున్నారు?

**నారా లోకేష్:** టీడీపీ అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసింది. పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకువచ్చాం. నేను రాయలసీమలోనే ఎక్కువ రోజులు పాదయాత్ర చేశా. టీడీపీ హయాంలో పెద్దఎత్తున సీసీ రోడ్లు వేశాం. కియా పరిశ్రమ తీసుకువచ్చాం. మేం తీసుకువచ్చిన పరిశ్రమల ముందు సెల్ఫీలు దిగి చాలెంజ్ చేస్తే జగన్‌రెడ్డి నుంచి సమాధానం లేదు. జరుగు జగన్ .. జరుగు జగన్.. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే.

**కిషోర్, యాంకర్:** రెడ్ బుక్ ప్రజల్లోకి బలంగా వెళ్లింది. దీనివల్ల లాభమా, నష్టమా?

**నారా లోకేష్:** 2019కి ముందు లోకేష్ పై ఒక్క కేసు లేదు. నాపై ఇప్పుడు 23 కేసులు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ, హత్యాయత్నం కేసులు పెట్టారు. 6,7 సార్లు పోలీస్ స్టేషన్ కు వెళ్లాను. ఏ తప్పూ చేయని చంద్రబాబుని 53 రోజులు జైల్లో పెట్టారు. సింహం ఎక్కడున్నా సింహమే. జగన్ రెడ్డిని ఈ సింహం వదిలిపెట్టదు. బాంబులకే భయపడని కుటుంబం మాది. ఎక్కడా తగ్గేదే లేదు. మేం ఏనాడు తప్పు చేయలేదు. అందుకే మేం పరదాలు లేకుండా తిరుగుతున్నాం. జగన్ రెడ్డిలా తండ్రిని అడ్డుపెట్టుకుని అవినీతి చేయలేదు. సిమెంట్ ఫ్యాక్టరీలు కట్టుకోలేదు, పేపర్, టీవీ పెట్టలేదు. నీతి, నిజాయతీతో మేం బతికాం.అదే మాకు శ్రీరామరక్ష. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై న్యాయవిచారణ జరిపి జైలుకు పంపిస్తాం. చట్టాన్ని కొంతమందికి చుట్టం చేయకూడదు. అందుకే రెడ్ బుక్. తప్పు చేసిన వారిని వదిలిపెట్టం.

**యువకుడు:** మా భూములు కబ్జా చేయకుండా చూడాలని బీసీ నాయకుడిగా అడుగుతున్నా.

**నారా లోకేష్:** వైకాపా నాయకులు ఎక్కడ చూసినా భూకబ్జాలు చేస్తున్నారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబానికి చెందిన భూమి లాక్కున్నారు. న్యాయం చేయాలని అడిగితే వేధించారు, అవమానించారు. దీంతో వారు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూములు లాక్కున్నారు. రేపు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రెవెన్యూపై విచారణ వేస్తాం. బలవంతంగా భూములు లాక్కున్నవారిపై చర్యలు తీసుకుని భూములు తిరిగి బాధితులకు అప్పగిస్తాం.

**యువకుడు:** లులూ మాల్ వెళ్లిపోయింది కదా. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వెళ్లిపోయిన పరిశ్రమను తిరిగి తీసుకువస్తారా?

**నారా లోకేష్:** డబుల్ ఇంజన్ ప్రభుత్వం రాబోతోంది. అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తాం. వెళ్లి పోయిన పరిశ్రమలను బతిమిలాడి, కాళ్లుపట్టు కుని, చేతులు పట్టుకుని ఏదో ఒక రకంగా తీసుకువస్తాం. పెట్టుబడులు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తాం.

**యువకుడు:** నేను బీటెక్ చేశాను. ఉద్యోగం కోసం బెంగుళూరు వెళితే మీది ఏ రాష్ట్రం అని అడిగారు. ఏపీ అని చెబితే బయటకు పంపిం చారు. ఏపీని ఏవిధంగా అభివృద్ధి చేస్తారు?

**నారా లోకేష్:** ఐదేళ్లలో మన గడ్డపై పరిశ్రమలు తీసుకువస్తాం. మనకే ఉద్యోగాలు కల్పిస్తాం. పక్క రాష్ట్రాలవారు వస్తే నో ఎంట్రీ. ఓన్లీ ఫర్ ఆంధ్రా. గతంలో షావోమీ ఫోన్ ఏపీలో తయారైంది. కియా కార్లు, టీసీఎస్, అపోలో టైర్స్, హీరో మేడిన్ ఆంధ్రప్రదేశ్. ఏషియన్ పెయింట్, బర్గర్ పెయింట్ కూడా మేడిన్ ఆంధ్రప్రదేశ్, క్యాడ్ బర్రీ కూడా మేడిన్ ఆంధ్రప్రదేశ్. ఐదేళ్లలో ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చాం. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.

**కిషోర్, యాంకర్:** బస్సు కండక్టర్లు, లాయర్లకు, విద్యావంతులు, సామాన్యులకు అన్న ఎన్టీఆర్ టికెట్లు ఇచ్చారు. మీ జనరేషన్‌లో మీరేం చేస్తారు?

**నారా లోకేష్:** టీడీపీ యూనివర్సిటీ లాంటిది. గ్రామస్థాయి అధ్యక్షుడిని ఉపముఖ్యమంత్రిని చేశారు చంద్రబాబునాయుడు. ఒక మీడియా మిత్రుడిని మంత్రిని చేశారు. ఈ సారి కూడా మీడియా మిత్రులకు, డాక్టర్లకు, పారిశ్రామిక వేత్తలకు అవకాశం కల్పించారు. టీడీపీ ఎప్పుడూ లీడర్లను తయారు చేస్తుంది. తెలంగాణ ఇద్దరు ముఖ్యమంత్రులు కేసీఆర్, రేవంత్‌ను తయారు చేసింది తెలుగుదేశం పార్టీనే. అన్న ఎన్టీఆర్ దగ్గరి నుంచి చంద్రబాబు వరకు నాయకులను తయారు చేయడం వారికొక తృప్తి. వైసీపీలో కూడా 20 శాతం టీడీపీ వారే. నాయకులను తయారు చేయడం మాకు అలవాటు. యువతకు కూడా రాజకీయ అవకాశాలు కల్పిస్తాం.

**యువకుడు:** నేనొక దళితుడిని. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా చంద్రబాబునాయుడు రుణాలు ఇప్పించారు. 23 ప్రత్యేక పథకాలు ఇచ్చారు. జగన్ రెడ్డి వచ్చి అన్నింటిని రద్దు చేశారు. వైసీపీ పాలనలో దళితులైన కిరణ్‌ను మాస్క్ లేదని కొట్టి చంపారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపా రు. మద్యంపై ప్రశ్నించిన ఓం ప్రతాప్‌ను శవం గా మార్చారు. మీ ప్రభుత్వం వచ్చాక శవాలను పంపిస్తారా, పథకాలు ఇస్తారా?

**నారా లోకేష్:** ఓం ప్రతాప్ ను చంపింది పాపాల మిథున్‌రెడ్డి. పెద్దరెడ్డి కుమారుడు. పుంగనూరు నియోజకవర్గలో అతడిని చంపారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు గంజాయి మత్తులో తన దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేశారు. అలాంటి వ్యక్తిని సీఎం పక్కన పెట్టుకుంటారు. వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. వంద రోజుల్లో ఆయా కుటుంబాలకు న్యాయం చేస్తాం.

**యువకుడు:** అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయింది. రైతులు నష్టపోయారు. ఇప్పటివరకు డ్యాం నిర్మించలేదు. అరటి, నిమ్మ రైతులకు మద్దతు ధర దక్కడం లేదు. కోల్డ్ స్టోరేజీలు నిర్మించాలి. కరెంట్ కోతలతో ఇబ్బందులు పడుతున్నాం. ఆడవారు కూడా వ్యవసాయం చేస్తున్నారు. వ్యవసాయానికి పగటిపూటే 9 గంటల కరెంట్ ఇవ్వాలి. గుండాలపల్లి కొండను కబ్జా చేశారు. ఐదేళ్లుగా పోరాడుతున్నాం. ఈ రోజు వరకు సమస్య పరిష్కారం లేదు.

**నారా లోకేష్:** అరటిని పెద్దఎత్తున ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీ. కర్జూరను కూడా ప్రోత్సహిం చాం. ధరలు తగ్గినప్పుడు రైతులను ఆదు కుంటాం. జగన్ రెడ్డి గిట్టుబాటు ధర కల్పించ డం లేదు. గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకుంటాం. కోల్డ్ స్టోరేజ్, రైపినింగ్ చాంబర్స్ నిర్మిస్తాం. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోవడానికి అక్రమ ఇసుక తవ్వకాలే కారణం. నాడు వెయ్యి రూపాయలు ఉన్న ట్రాక్టర్ ఇసుక నేడు రూ.7 వేలకు చేరింది. ఇసుకలో జగన్ రోజుకు 3కోట్లు సంపాదిస్తున్నారు. ఏడాదికి రూ.1080 కోట్లు సంపాదిస్తున్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకు పోవడం వల్ల 38 మంది చనిపోయారు. ఆదు కుంటామని బిల్డప్ ఇచ్చి ఒక్కరిని కూడా ఆదు కోలేదు. మన ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తాం. అన్నమ య్య డ్యాంను పునర్‌నిర్మించి నీరు నిల్వ చేస్తాం.

- (మిగతా వివరాలు 9లో)



**ఇందు, రాజంపేట:** వైఎస్ వివేకాను దారుణంగా చంపారు. చంద్రబాబుపై నిందమోపారు. నేడు వివేకా కుమార్తె బయటకు వచ్చి జగనే చంపేశారంటున్నారు. దీనిపై మీరేమంటారు.

**నారా లోకేష్:** నిజం గడపదాటే లోగా అబద్ధం ప్రపంచం చుట్టి వస్తుంది. వివేకాను చంపి నారాసుర రక్తచరిత్ర అంటూ సాక్షిలో ఫుల్ పేజీ కథనం రాశారు.నిజం నిప్పులాంటిది. ఈ రోజు సునీత బయటకు వచ్చి నిజం చెప్పారు. ఇప్పుడు అర్థమైంది కదా ఎవరు చంపారో? చంద్రబాబు ఏనాడు హత్యా రాజకీయాలు, మత ఘర్షణలు ప్రోత్సహిం చలేదు. తెలుగువారు ఎక్కడున్నా నెం.1గా ఉండాలనేదే మా లక్ష్యం. అన్న ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు ఏపీని అభివృద్ధి చేశారు. పరిశ్రమలు, ఉద్యోగాలు తీసుకు వచ్చారు. 2019లో బ్రేక్ వచ్చింది. టీడీపీ ని గెలిపిస్తే కుల, మతాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం.



**హిమబిందు:** నేను పీజీ చేసి నిరుద్యోగిగా ఉన్నా. రేపు కూటమి ప్రభుత్వంలో ఉద్యోగాలు కల్పిస్తారా?

**నారా లోకేష్:** కియా, ఫాక్స్‌కాన్, సెల్‌కాన్, హెచ్‌సీఎల్, టీసీఎస్, జోహో వంటి పరిశ్రమలు తీసుకువచ్చింది చంద్రబాబు. జగన్ బూమ్ బూమ్, 9 గుర్రాలు, ఆంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్ తీసుకువచ్చారు. మేం పెట్టుబడులు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. ఇద్దరు నాయకుల మధ్య తేడా గమనించాలి.



**కుసుమ కుమారి:** టీడీపీ హయాంలో మేము ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ ప్రారంభించాం. మేం వైసీపీకి మద్దతు ఇవ్వలేదని మాకు సబ్సిడీలు, రుణం రాకుండా ఇబ్బందులు పెట్టారు. మా ఇండస్ట్రీని మూతవేయడం వల్ల నా భర్త ఆత్మహత్య చేసుకున్నారు. మా ఇండస్ట్రీకి చేయూత ఇస్తే 700 మంది వరకు ఉపాధి కల్పిస్తాం. మన ప్రభుత్వం వచ్చాక సహకరించాలి.

**నారా లోకేష్:** పరిశ్రమలకు పార్టీ పేరు రుద్దుతున్నారు. అమర్ రాజా సంస్థ రాష్ట్రంలో అత్యధిక పన్ను చెల్లిస్తుంది. అమర్ రాజా సీఈవో జయదేవ్ గల్లా టీడీపీ అని ఆయనను ఇబ్బంది పెట్టారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, లేబర్ డిపార్టమెంట్ ను పంపించి వేధించారు. దీంతో తెలంగాణలో ప్లాంట్ పెట్టి 20వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. ఇక్కడ కుసుమకుమారిని కూడా ఇబ్బంది పెట్టారు. చట్టం ప్రకారం రావాల్సిన సబ్సిడీలు రాకుండా చేశారు. మేం ఏనాడైనా భారతి సిమెంట్స్, సండూర్ పవర్, సాక్షి పత్రికను ఇబ్బంది పెట్టామా? పార్టీలకతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం. చివరి మూడు నెలలు రాజకీయం చేద్దాం. పెట్టుబడులు పెట్టిన వారిని, క్వారీ యజమానులు, మైనింగ్ యజమానులను పాపాల పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు ఇబ్బంది పెట్టారు. వాటిని లాక్కున్నారు. దీనివల్ల యువత నష్టపోయింది. ఐదేళ్లలో ఒక్క పరిశ్రమ రాలేదు. వైసీపీ రాజకీయ వేధింపుల వల్ల రాష్ట్ర నష్టపోయింది. వైసీపీని తరిమికొట్టాలి. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే పరిశ్రమలకు రావాల్సిన సబ్సిడీలు ఇస్తాం. కోడిగుడ్డు మంత్రి పరిశ్రమలు ఎప్పుడు తీసుకువస్తారంటే కోడి ముందా, గుడ్డు ముందా అని మాట్లాడతారు. అందుకే ఆయనకు ఆమ్లెట్ వేసి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వబోతున్నారు.

# సంపద సృష్టించి సంక్షేమం అందిస్తాం



**యువకుడు:** రాజంపేటలో ఆర్ఎస్ మెయిన్‌రోడ్డు అభివృద్ధి చేయలేదు. దీనివల్ల చాలా కాంప్లెక్స్‌ల నిర్మాణం ఆపేశారు. దీంతో ఉపాధి లేక యువత నష్టపోతోంది. రాజంపేటను అభివృద్ధి చేయాలి.

**నారా లోకేష్:** పంచాయతీల్లో 25వేల కి.మీ సీసీ రోడ్లు వేశాం. రాజంపేటలో పసుపు జెండాను ఎగురవేయాలి. టీడీపీని గెలిపిస్తే అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా.

**యువకుడు:** అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 38 మంది చనిపోయారు. రేపు మీరు వచ్చిన తర్వాత డ్యాం నిర్మించాలి. తాగునీరు అందించాలి. చుక్కల భూములు తీసేయాలి. రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలి.

**నారా లోకేష్:** అన్నమయ్య డ్యాంను పునర్‌నిర్మించి నీరు నిల్వ చేస్తాం. పాపాల మిథున్ రెడ్డి అనేక భూములను చుక్కల భూముల్లో చేర్చారు. నేను చూసుకుంటా. రాజంపేటను జిల్లా కేంద్రంగా చేస్తాం. పాదయాత్రలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నా.

**యువకుడు:** శ్మశానాలకు స్థలం కేటాయించాలి.

**నారా లోకేష్:** రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్య ఉంది. దామాషా ప్రకారం భూములు కొనుగోలు చేయాలి. శ్మశానాలు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

**నాగరాజు, శికారుపాలెం:** సైకో ప్రభుత్వంలో మా గ్రామంలో అభివృద్ధి లేదు. కనీసం తాగునీరు లేదు. ఈ ప్రభుత్వం ఎప్పుడు పోతుందా అని ఎదురుచూస్తున్నాం. మీరు వచ్చిన తర్వాత స్వర్ణాంధ్రప్రదేశ్ గా మారుస్తారని ఆశిస్తున్నా.

**నారా లోకేష్:** ఈ ప్రభుత్వం పోవాలంటే టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిని గెలిపించాలి. ఎంపీగా కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేగా సుబ్రహ్మణ్యంను గెలిపించాలి.

**మల్లికార్జున:** ఎంతో మంది నాలాంటి యువకులు నష్టపోవడానికి కారణమైన జీవో 77ను రద్దు చేయాలి.

**నారా లోకేష్:** జీవో 77 పీజీ ఫీయింబర్స్‌మెంట్ రద్దు చేస్తూ ఇచ్చారు. సకాలంలో సర్టిఫికెట్లు అందక ఇబ్బందులు పడుతున్నారు. మేం వచ్చిన వెంటనే పాత ఫీజు రీయింబర్స్ మెంట్ అమలు చేస్తాం. పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ తిరిగి తీసుకువస్తాం, బెస్ట్ అవలైబుల్ స్కూల్స్‌ను తిరిగి తీసుకువస్తాం. విదేశీ విద్య పథకాన్ని తిరిగి ప్రారంభిస్తాం.

**యువకుడు:** రాష్ట్రానికి ఆదాయమే లేదు. ఇన్ని పథకాలు ప్రకటించారు. వీటిని ఎలా నెరవేరుస్తారు?

**నారా లోకేష్:** జగన్‌రెడ్డి అప్పులు చేసి బటన్ నొక్కుతున్నారు. అందుకే అన్ని ధరలు పెరిగాయి. మేం అభివృద్ధి చేసి.. ఆ వనరులను సంక్షేమానికి ఖర్చుపెడతాం. ఆ లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. అభివృద్ధి-సంక్షేమం జోడెద్దుల బండి. రెండింటిని సమానంగా ముందుకు తీసుకెళ్తాం.

**అలీబాబు, వంగిమళ్ల:** ఇక్కడ నిరుద్యోగం ఎక్కువగా ఉంది. 10 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. చిన్న చిన్న పోస్టులకు కూడా లక్షల రూపాయల లంచం అడుగుతున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు సరిగా లేరు. తాగునీటి సమస్య పరిష్కరించాలి.

**నారా లోకేష్:** టీడీపీ హయాంలో 11 డీఎస్సీల ద్వారా లక్షా 70వేల పోస్టులు భర్తీ చేశాం. జగన్ రెడ్డి ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదు. అవినీతి లేకుండా యూనిఫైడ్ వెబ్ సైట్ తీసుకువచ్చి ప్యూన్ నుంచి గ్రూప్స్ వరకు ఉద్యోగాలను భర్తీ చేస్తాం. పోలవరంను రివర్స్ టెండరింగ్ పేరుతో నాశనం చేశారు. హంద్రీ-నీవాను మేం 90శాతం పూర్తిచేశాం. ఇవన్నీ పూర్తిచేస్తే ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందుతుంది. చివరి ఎకరా వరకు సాగునీరు అందిస్తాం. 117 జీవో ద్వారా పాఠశాలలను మూసివేశారు. మేం వచ్చిన తర్వాత జీవో 117 రద్దు చేస్తాం. ఇంగ్లీషు మీడియంతో పాటు తెలుగుమీడియంను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

**కిషోర్, యాంకర్:** వైసీపీ ప్రభుత్వంలో సందుపల్లిలో భూఆక్రమణ ఎక్కువగా జరిగింది. దీనిపై ఏం చర్యలు తీసుకుంటారు?

**నారా లోకేష్:** రెవెన్యూ విషయంలో చాలా స్పష్టమైన హామీ ఇచ్చా. నెలలో మన ప్రభుత్వం వస్తుంది. ఎంక్వైరీ వేస్తాం. ఎవరి భూములైతే బలవంతంగా లాక్కున్నారో తిరిగి అందజేసే బాధ్యత మేం తీసుకుంటాం.

**యువకుడు:** ఈ ఐదేళ్లలో ఇసుక దందాలు, భూకబ్జాలకు పాల్పడ్డారు. సుండుపల్లి మండలంలో ప్రభుత్వ భూములు విచ్చలవిడిగా అమ్ముకున్నారు.

**నారా లోకేష్:** టీడీపీ హయాంలో వేలాది కోట్లతో రాజంపేటను అభివృద్ధి చేశాం. జగన్ రెడ్డి వచ్చిన తర్వాత అంతా నాశనం చేశారు. ఈ రోజు ఎక్కువగా మాట్లాడింది భూకబ్జాలపైన. కొండలు, శ్మశానాలు కూడా ఆక్రమించారు. దీనంతటికి కారణం ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి. మళ్లీ ఆయనకే జగన్ రెడ్డి టికెట్ ఇచ్చారు. ఆయన వస్తే మన ఇంటిపై కప్పు కూడా మిగలదు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో మన భూములు దోచేస్తారు. ఒక్క ఎకరం భూమి కూడా మిగలదు. ఇవన్నీ ఆపాలంటే సుబ్బహ్మణ్యంను గెలిపించాలి.



**ప్రసన్న:** అసెంబ్లీలో దిశ చట్టం గురించి మాట్లాడుతూ.. గన్ కంటే ముందు జగన్ వస్తారన్నారు. మేం కాలేజీకి వెళ్లి తిరిగి రావాలంటే డ్రగ్స్ తీసుకున్నవారు, ఆల్కహాల్ తీసుకున్నవారు కనిపిస్తున్నారు. బయటకు వెళ్లాలంటే భయమేస్తోంది. గన్ ఎక్కడికిపోయింది. మీరు వస్తే ఏం చేస్తారు?

**నారా లోకేష్:** జగన్ ది తుస్సుతుస్సు గన్. నొక్కితే నీళ్లు బయటకు వస్తాయి. ఐదేళ్లలో 31వేల మంది మహిళలు అదృశ్యమయ్యారు. కొత్త కొత్త చట్టాలు తీసుకువచ్చామంటారు. ఒక్కరికి కూడా శిక్ష లేదు. దిశ చట్టమే లేదు. కేంద్రమే వెనక్కి పంపింది. మహిళా హోంమంత్రి ఉన్నారు. గుంటూరులో దళిత యువతి రమ్యను కిరాతకంగా హత్య చేస్తే పట్టించుకోలేదు. నేను వెళ్లి అండగా నిలిచా.

నన్ను మొదటసారి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లింది ఆ విషయంలోనే. రాష్ట్రంలో గంజాయి, మద్యం వినియోగం పెరిగింది. మేం వచ్చిన వంద రోజుల్లో గంజాయికి ఫుల్ స్టాప్ పెడతాం. గంజాయి వల్ల ఒకతరం నాశనమవుతుంది. అలా జరగకూడదు.

చంద్రబాబు గారిని చూస్తే రౌడీలకు, దొంగలకు ఎర్రచందనం స్మగ్లర్లకు భయం. సీబీఎన్ అంటే ఒక బ్రాండ్. నెలరోజులు ఓపికపట్టండి. మన ప్రభుత్వం వస్తుంది. ఈ రౌడీషీటర్లు, ఈ గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ భారతదేశాన్ని వదిలైనా వెళ్లాలి, లేదా జైల్లో అయినా ఉండాలి. రెండిటిలో ఏదో ఒకటి జరుగుతుంది. అది చేసే బాధ్యత మీ లోకేష్ తీసుకుంటాడు.



**వేణుగోపాల్, నెల్లూరు:** పేదలకు ఇది చేశా, అది చేశా అని జగన్ చెబుతున్నారు. పేదలకు భోజనం పెట్టే అన్న క్యాంటీన్లను మూసివేశారు. మీరు వచ్చిన తర్వాత తిరిగి ప్రారంభిస్తారా?

**నారా లోకేష్:** జగన్ బులుగు బటన్ నొక్కి అకౌంట్ లో రూ.10వేసి, రెడ్ బటన్ తో రూ.100 లాక్కుంటున్నారు. కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచారు, ఆర్టీసీ ఛార్జీలు 3సార్లు పెంచారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచారు. దాదాపు 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు. ఆపేసిన సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. మూసేసిన అన్న క్యాంటీన్లను ప్రారంభించే బాధ్యత మేం తీసుకుంటాం.







**రితష్య:** సూపర్ సిక్స్ పథకాల్లో మీ ఫేవరెట్ పథకం ఏంటి? ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. చిన్న సిలిండర్లు ఇస్తారని వైసీపీ ప్రచారం చేస్తోంది. ఇది నిజమేనా?

**నారా లోకేష్:** అబద్ధాలు చెప్పడంలో జగన్ రెడ్డి దిట్ట. మేం నిజం కూడా బాగా చెప్పకోలేం. నాకు నచ్చిన హామీ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పన. దీంతో ఏపీ ఎకానమీ రెండు రెట్లు పెరుగుతుంది. ఈ ఆదాయాన్ని పేద ప్రజల కోసం వెచ్చిస్తాం. ఏడాదికి 3 ఎర్రరంగు గ్యాస్ సిలిండర్లు మేం అందిస్తాం.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహం

- ఎక్కడిక్కడ అధికార పార్టీ నేతల నిలదీతలు
- జగన్ భూ కబ్జా చట్టం అంటూ క్షేత్రస్థాయిలోకి వెళ్లిన ప్రతిపక్షాల ప్రచారం
- దిక్కుతోచని స్థితిలో జగన్‌రెడ్డి
- రంగంలోకి సీఐడీని దించే ప్రయత్నం



అమరావతి, చైతన్యరథం: రాష్ట్రంలోని భూములను, ఆస్తులను అమాంతంగా దోచేద్దామనే దుర్బుద్ధితో జగన్ రెడ్డి తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై ప్రజల్లో అగ్రహం పెల్లుబుకుతోంది. ఈ చట్టం అమల్లోకి వస్తే ప్రజల భూములకు, అస్తులకు రక్షణ లేకుండా పోతుందని, జగన్‌రెడ్డి నియమించిన అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఆస్తులను కాపాడుకోవాల్సి ఉంటుందని గత కొద్ది రోజులుగా జనసామాన్యంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈ చట్టం వల్ల వచ్చే ప్రమాదకర పరిణామాలను ప్రజల్లోకి తీసుకెళ్లటంలో ప్రతిపక్ష నేతలు విజయవంత మయ్యారు. ఇప్పటికే పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మలు ముద్రించడం, సమగ్ర భూ సర్వే పేరుతో భూములను కుదించి చూపడంతో ప్రజల్లో కొత్తగా వచ్చిన ఈ చట్టంపై అనుమానాలు బలపడ్డాయి. దీనికి తోడు చట్టంలో ఉన్న లోటుపాట్లపై గత కొద్ది రోజుల నుండి ప్రధాన మీడియా, సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ఈ చట్టం మేం తెచ్చింది కాదు..కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతోనే అమలు చేశామంటూ వైసీపీ ప్రభుత్వం బొంకినప్పటికీ ప్రజలు నమ్మలేదు. అసలు కేంద్ర ప్రభుత్వం పంపించిన ముసాయిదాకు, రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన చట్టానికి చాలా మేరకు పొంతన లేదని, వైసీపీ నేతల భూ కబ్జాలను అధికారిక ఆస్తులుగా మార్చుకునేందుకే ఈ చట్టాన్ని రూపొందించారని ప్రజలు అర్థం చేసుకున్నారు. ఈ చట్టంపై టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. దీంతో ప్రజలు ఎక్కడిక్కడ వైసీపీ నేతలను నిలదీయటం ప్రారంభించారు. సీఎం జగన్‌రెడ్డి నియోజకవర్గమైన పులివెందులలోనే ఆయన సతీమణినే సొంతపార్టీ నేతలే ప్రశ్నించారు. ఈ చట్టంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో వ్యతిరేకత వస్తోందనే విషయాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వానికి వివిధ మార్గాల ద్వారా సమాచారం వచ్చింది. దీంతో అధికార పార్టీలో కలవరం మొదలయింది. అసలే ఓటమి భయంతో వణుకుతున్న వైసీపీకి ఈ పరిణామాలు మూలిగే నక్కపై తాటిపండు చందంగా మారాయి. అటు ఇంటిలిజెన్స్ వర్గాలు, ఇటు పార్టీ కార్యకర్తలు, అటు ఐ ప్యాక్ బృందాల ద్వారా జగన్‌రెడ్డికి తత్త్వం బోధపడింది. దీంతో నష్ట నివారణ చర్యలకు పూనుకున్నాడు. సీఎంవో రంగంలోకి దిగి ల్యాండ్ టైటిలింగ్ చట్టానికి అనుకూలంగా వివరణలు ఇవ్వాలంటూ రెవిన్యూ, సర్వే శాఖల అధికారులను కోరగా అందుకు వారు నిరాకరించారు. మరో వైపు జిల్లా స్థాయిలోని అధికారులతో కూడా సంప్రదింపులు జరిపారు. ఈ చట్టం వల్ల నష్టమేమీ లేదని చెప్పించాలని ప్రయత్నించగా వారెవ్వరూ ముందకు రాలేదు. ఈ ప్రయత్నాలన్నీ వృథా కావదంతో సీఐడీని రంగంలోకి దించి ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై ప్రచారం చేస్తున్న మీడియా, ప్రతిపక్షాలపై కేసులు పెట్టి బెదిరించి ఈ చట్టంపై చర్చను ఆపాలని ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా జగన్‌రెడ్డికి బాగా దగ్గరగా ఉండే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ రామకృష్ణ చేత సీఐడీకి ఫిర్యాదు చేయించారు. చట్టంపైన చెడు ప్రచారం సాగుతోందని, అందుకు కారుకులైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేశారు. ఎవర్ని విచారించాలో సీఐడీకి అర్థం కాక రామకృష్ణను పిలిపించి మళ్లీ అడిగారు. మీడియాలో సాగుతున్న ప్రచారంతో మీ శాఖకు వచ్చిన నష్టమేంటని అడిగారు. ఎన్నికలకోడ్‌కు ముందు అయితే సీఐడీ ప్రభుత్వానికి అనుకూలంగా దూకుడుగా వ్యవహరించి ప్రశ్నించిన అందరిపైనా కేసులు పెట్టి వేధించేవారు. కానీ ఎన్నికల కోడ్ కారణంగా, రాష్ట్రంలో ప్రభుత్వం కచ్చితంగా మారుతుందనే సంకేతాల నేపథ్యంలో వారు కూడా అంత దూకుడుగా వ్యవహరించడం లేదు. మరోవైపు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఈ చట్టం వల్ల జరిగే నష్టాలను దూకుడుగా ప్రజల్లో తీసుకెకుతున్నారు. తాము అధికారంలోకి వస్తే ఈ చట్టాన్ని రద్దు చేస్తామని హామీనిచ్చారు. రెండో సంతకంగా ఈ చట్టాన్ని రద్దు చేస్తామని స్పష్టంగా చెబుతున్నారు. ఈ ప్రచారంతో ప్రజలు కూటమి వైపు మరింతగా ఆకర్షితులౌతున్నారు. దీంతో వైసీపీలో మరింత టెన్షన్ పెరిగింది. దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. దీంతో వైసీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వెళ్లి ఎన్నికల కమిషన్‌కు పిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు సీఐడీ విచారణకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశం ఇచ్చారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం తధ్యం..

*టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు*



ఒంగోలు (చైతన్యరథం): ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ ప్రజా కూటమి అద్భుతమైన మేనిఫెస్టోను రూపొందించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా ఒంగోలులో కూటమిఅభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌తో కలిసి ఎన్నికల ప్రదారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు రూ.1500 చొప్పున అందిస్తామన్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు సున్నా వడ్డీ అమలు చేస్తామని తెలిపారు. ప్రతి యువకునికి ఉద్యో గం కల్పించే విధంగా బాధ్యత తీసుకుంటామన్నారు. మెగా డీఎస్సీపై తొలిసంతకం చేస్తా మని అదేవిధంగా ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పంచడమే కూట మి లక్ష్యమన్నారు. నిరుద్యోగులకు ప్రతినెలా రూ.3వేల భృతి ఇస్తామన్నారు. తొలుత పేద వృద్ధుల కోసం ఎన్టీఆర్ పెన్షన్ అమలుచేస్తే చంద్రబాబు రూ.2వేలకు పెంచా రన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.4వేల పింఛన్ అందిస్తామన్నారు. ప్రమాదం లో చనిపోయిన కుటుంబాలకు రూ.10లక్షల బీమా, బీసీ కార్పొరేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీపై రుణాలు టీడీపీ ఘనత అన్నారు. వేలాది మందికి విదేశీ విద్య అవ కాశం కల్పించినది చంద్రబాలు అన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్‌గుర్తుకు ఓటువేసి వైసీపీకి జగన్మోహన్‌రెడ్డికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## కూటమి ప్రభుత్వంతో యువతకు దేశవిదేశాల్లో ఉద్యోగాలు

- చిలకలూరిపేట యువతతో టీడీపీ ఎన్ఆర్ఐల ప్రత్యేక సమావేశం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు, వేమూరి రవి




చిలకలూరిపేట (చైతన్యరథం): టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే నైపుణ్యాభివృద్ధి, కొత్త కోర్సుల ద్వారా రాష్ట్ర యువతకి తిరిగి దేశవిదేశాల్లోనూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని టీడీపీ ఎన్ఆర్ఐ సభ్యులు వెల్లడించారు. ప్రస్తుతం యువత ఉపాధి, ఉద్యోగ మేళాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారంతా ఒక్క వారం రోజులు కష్టపడితే తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. టీడీపీ ఎన్ఆర్ఐ సభ్యులలో దాదాపు 3000 మంది వివిధ దేశాల్లో ఎంటర్‌ప్రూనర్స్‌గా రాణిస్తున్నారని, మరో 2500 మంది వివిధ కంపెనీల్లో ముఖ్యస్థానాల్లో ఉన్నారని వీరంతా రాష్ట్రంలోని యువతకు ఉపాధి కల్పించేందుకు తమవంతు కృషి చేస్తారని అన్నారు. ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం అధ్యక్షుడు వేమూరి రవి ఆధ్వర్యంలో శనివారం చిలకలూరిపేటలో ఎన్‌రైజ్ (లక్ష ఉద్యోగా కల్పన) ఏపీ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు ఎన్ఆర్ఐలు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్ గడిచిన అయిదేళ్లలో యువత భవితను పూర్తిగా అంధకారంలోకి నెట్టారని అన్నారు. రాష్ట్రంలో గ్రాడ్యుయేషన్లు పూర్తి చేసుకున్న విద్యార్థులకు బయట రాష్ట్రాల్లో, విదేశాల్లో ఎలాంటి అవకాశాలు ఉన్నాయో సరైన మార్గదర్శనం అందించడం చాలా అవసరమని అన్నారు. చంద్రబాబు ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీ మేరకు.. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎన్ఆర్ఐ విభాగం ద్వారా లక్ష మందికి ఉద్యోగాలు కల్పించాలని సంకల్పం తీసుకున్నామన్నారు. యువతలో నైపుణ్యాలు పెంచి యూరప్, జపాన్, అమెరికా, యూకే, గల్ఫ్ సహా వివిధ దేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇంజినీరింగ్ విద్యతో పాటు సీఏ, ఎమ్ బీఏ, ఎమ్ సీఏ తదితర వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ తీసుకున్న యువతకు ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధి, జగన్ పాలనలో జరిగిన నష్టంపై యువతలో చైతన్యం తీసుకొస్తామని తెలిపారు. గతంతో పోల్చుకుంటే ఈసారి టీడీపీ తరఫున ప్రచారం చేయదానికి పెద్ద సంఖ్యలో ప్రవాసాంధ్రులు ఏపీకి తరలిరావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాల్ని చూడలేకే వేల డాలర్ల సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని ఇక్కడకు వచ్చి ప్రచారం చేస్తున్నట్లు ఎన్ఆర్ఐ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు బుచ్చిరామ్ ప్రసాద్, ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరి రవికుమార్, గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు రావి రాధకృష్ణ, మల్లిక్ మేదరమెట్ల (యూఎస్ఏ), డాక్టర్ గౌతమ్ (యూఎస్ఏ), శివరామ్ (యూకే), డాక్టర్ సుంధర్ (యూకే), సుబ్బారావు లగడపాటి (ఆస్ట్రేలియా), పృధ్వీ (యూకే), నవీన్ (యూఎస్ఏ), అరవింద్ వేమూరు (యూఎస్ఏ) తదితరులు పాల్గొన్నారు.



## మృత్యువు ముంగిట... ఓటు హక్కు వినియోగం

*ఓటర్లకు ఆదర్శంగా నిలుస్తున్న జొన్నలగడ్డ లక్ష్మీనారాయణ*

తాడికొండ(చైతన్యరథం): ఈ చిత్రంలో కనిపిస్తున్న పెద్దాయన పేరు జొన్నలగడ్డ లక్ష్మీనారాయణ...తాడికొండ నియోకవర్గం, నెక్కల్లు గ్రామానికి చెందిన ఈయన గత కొన్నినెలలుగా లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. దాదాపు 40 రోజుల నుంచి ఏవిధమైన ఆహారం తీసుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అయితే తాను మరణించేలోపు అభివృద్ధికే ఓటు వేయాలని ప్రతిజ్ఞ పూనారు. అందులో భాగంగా ఎన్నికల కమిషన్ 80ఏళ్లు పైబడినవారు, పోలింగ్ బూత్‌కు రాలేనివారికి ఫాం 12డి ద్వారా ఇంటి వద్దనే ఓటువేసే సౌకర్యాన్ని కల్పించింది.ఆ విషయాన్ని తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులు స్థానిక ఎన్నికల అధికారులకు విషయాన్ని తెలియజేశారు. శనివారం నెక్కల్లులోని లక్ష్మీనారాయణ ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకునేందుకుఅధికారులు ఏర్పాట్లు చేశారు. దీంతో లక్ష్మీనారాయణ తన ఓటును వినియోగించుకుని పలు వురికి ఆదర్శంగా నిలిచారు. పట్టణాల్లో 60 శాతం ఓటింగ్ దాటని దుస్థితి ఉన్న ఈ రోజుల్లో...పల్లెటూరులో నివాసం ఉండే లక్ష్మీనారాయణ తాను చనిపోతూ కూడా ప్రజాస్వామ్యాన్ని బ్రతికించాలన్న ఆశ కోట్లాదిమంది ఓటర్లకు కనువిప్పు కలగాలి.

చైతన్యరథం

పిల్లలను చూసుకోవాలన్నా, పరిశ్రమలను నడపాలన్నా..

# ఏదైనా మహిళలకే సాధ్యం

అభివృద్ధిలో మంగళగిరిని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం | స్త్రీ శక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో నారా బ్రాహ్మణి





మంగళగిరి: ఇంట్లో పిల్లలను చూసుకోవాలన్నా, పరిశ్రమలను నడపాలన్నా అది మహిళలకే సాధ్యమని నారా బ్రాహ్మణి అన్నారు. తగినంత ప్రోత్సాహం అంది స్తే ఏ రంగంలోనైనా మహిళలు అద్భుతాలు సృష్టి స్తారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో శనివారం స్త్రీ శక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో ఆమె సమావేశమయ్యారు. ఈసందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ... తెలు గు రాష్ట్రాల్లో మహిళలు సాగిస్తున్న ప్రగతి పథానికి తెలుగుదేశం ప్రభుత్వం వేసిన పునాదులే కారణమన్నా రు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిహక్కు, స్థానిక సంస్థల ఎన్నికల్లో



9శాతం రిజర్వేషన్లు కల్పించారు. స్త్రీల అభ్యు న్నతికి పద్మావతీ మహిళా వర్సిటీ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ బాటలోనే మహిళాభ్యున్నతికి చంద్రబాబు బాట లు వేశారు. మహిళలకు స్థానిక సంస్థలు, కళాశాలలు, ఉద్యోగాల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. డ్వాక్రాసంఘాల ఏర్పాటుతో మహిళలకు ఆర్థిక భరోసా కల్పించారు. ఇప్పుడు లోకేష్ కూడా మహిళలకు ఆర్థిక౦గా సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నారని బ్రాహ్మణి చెప్పారు.

## అక్రమ అరెస్ట్‌తో అభివృద్ధిని అడ్డుకోలేరు

స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో లక్షలాదిమంది యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించిన చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేశారని బ్రాహ్మణి ఆవేదన వ్యక్తం చేశారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని అడ్డుకోలేనట్టే...అక్రమ అరెస్ట్‌తో అభివృద్ధికి కేరాఫ్ అయిన చంద్రబాబుని ఆపలేరు. ఐదేళ్లుగా పాలన చేతకాక అన్నింటా విఫలమయ్యారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేద, మధ్యతరగతి నడ్డి విరిచారు.

రాష్ట్రాన్ని డ్రగ్స్ కేంద్రంగా మార్చి యువత భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టారు. జే ట్యాక్స్ బెదిరింపులు తట్టుకోలేక పారిశ్రామిక వేత్తలు పారిపోయారు. ఒక్క పరిశ్రమ తీసుకురాలేదని బ్రాహ్మణి అన్నారు.

ఈ సందర్భంగా దుర్గ అనే మహిళ మాట్లాడుతూ... లోకేషన్న తోపుడు బండి ఇచ్చారు. నా కుటుంబానికి ఆధారం చూపారు. నేను కూడా సంపాదిస్తున్నాను. ఇంటికి ఆసరాగా నిలిచాను అన్నారు. జ్యోతి అనే మహిళ మాట్లాడుతూ... స్త్రీ శక్తి పథకం ద్వారా తమ కాళ్లపై తాము నిలబడి అవకాశం కల్పించిన లోకేషన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం. పథకం కింద కుట్టు మిషన్ ట్రైనింగ్ తీసుకుని ఉపాధి పొందుతున్నాను. వేడి నీటికి చన్నీళ్లలా నా భర్త సంపాదనకు నాదీ తోడైంది. మా కుటుంబం సంతోషంగా ఉందన్నారు.



## మహిళలకు అండగా మహాశక్తి

చంద్రబాబు మహిళా పక్షపాతి అని, మహిళల కోసమే మహాశక్తి కార్యక్రమం తెచ్చారని బ్రాహ్మణి అన్నారు. ఆడబిడ్డ నిధి కింద మహిళలకు నేరుగా వారి ఖాతాలోకి నగదు జమ చేయాలనే నిర్ణయం గతంలో ఏ రాజకీయ పార్టీ తీసుకోలేదు. మొదటిసారిగా చంద్రబాబు దీనికి ప్రణాళిక రచించారు.

తల్లికి వందనం పథకం ద్వారా ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నారో వారందరికీ డబ్బులు జమ చేస్తాం. దీపం పథకం కింద మూడు సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వాలని సంకల్పించారని బ్రాహ్మణి తెలిపారు.

అంతకుముందు తాడేపల్లి నులకపేటలోని ట్విన్స్ బట్టల తయారీ కేంద్రాన్ని బ్రాహ్మణి సందర్శించారు. వస్త్రాల వ్యాపారులతో మాట్లాడారు. ఐదేళ్లుగా వ్యాపారం సరిగా జరగడం లేదని, షాపులు ఖాళీగా ఉన్నాయని వ్యాపారులు తెలిపారు. అధికారంలోకి రాగానే వస్త్ర వ్యాపారులను అన్ని విధాలా ఆదుకుంటామని బ్రాహ్మణి భరోసా ఇచ్చారు.







# జగన్‌రెడ్డిది దాడులు, దోపిడీల ప్రభుత్వం

- హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించటం దారుణం
- గుడివాడ వారాహి విజయభేరి సభలో పవన్



గుడివాడ: జగన్‌రెడ్డిది డబుల్ డి (దాడులు, దోపిడీలు) ప్రభుత్వమని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ విమర్శించారు. దాడులు, దోపిడీలు, బూతులు తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. కృష్ణా జిల్లా గుడివాడలో శనివారం నిర్వహించిన వారాహి విజయభేరి సభలో ఆయన మాట్లాడారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులు కాజేయాలని వైకాపా నేతలు చూస్తున్నారని ఆరోపించారు. ముందు పట్టాదారు పుస్తకాలపై తన బొమ్మ వేసుకున్నాడని, ఆతర్వాత సరిహద్దు రాళ్లపై తన బొమ్మ వేసుకున్నాడని తెలిపారు. ఇప్పుడు ఒరిజినల్ డాక్యుమెంట్లు ప్రభుత్వం దగ్గర పెట్టుకుని, జిరాక్స్ కాపీలు మనకు ఇస్తారట అని విమర్శించారు. ఈ చట్టం వల్ల...మన భూములపై కనీసం రుణం తెచ్చుకునే అవకాశం కూడా ఉండదని, ఎందుకంటే, భూముల ఒరిజిల్ పత్రాలు ప్రభుత్వం అట్టిపెట్టుకుంటుందని వివరించారు. ప్రజల భూములపై ప్రజలకు హక్కు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇది జగన్ భూదోపిడీ విధానం అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలు తమ ఆస్తులు కాపాడుకోవాలంటే కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఎన్టీఆర్‌పై ప్రేమ ఉన్నట్లు జిల్లాకు ఆయన పేరు పెట్టి హెల్త్‌యూనివర్సిటీకి ఉన్న ఆయన పేరు తీసేశారు. అప్పటికే యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు ఉన్నప్పుడు దాన్ని తీసేయాల్సిన అవసరమేంటి? తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తికి ఇదేనా మీరిచ్చే గౌరవం? ఇంట్లో ఆడవాళ్లను కూడా వైకాపా నేతలు వ్యక్తిగతంగా దూషిస్తున్నారు.

జనసేన సభ కోసం స్థలమిచ్చిన రైతుల ఇళ్లు కూల్చారు. వైకాపా పాలనలో రాష్ట్రం సర్వనాశనమైంది. గుడివాడలో నోరు పారేసుకునే ఎమ్మెల్యే నోరు కట్టడి చేయాలంటే కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాముని గెలిపించాలి. అధికార పీఠం మనదే.. వైకాపా అవినీతి కోటను బద్దలు కొడదాం" అని పవన్ పిలుపునిచ్చారు.

### వైసీపీ నేతల తిట్లకు పన్ను వేస్తే...

వైసీపీ నేతలు తిట్టినన్ని తిట్లు ఇంకెవరూ తిట్టలేదు. వైసీపీ నాయకులు తిట్టిన ప్రతి తిట్టుకు పన్ను వేస్తే రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఉచితంగా విద్య, వైద్య సదుపాయం అందించవచ్చు. రాష్ట్రంలో రోడ్లపై గోతులు, వైసీపీ నేతల నోటి నిండా బూతులు, మొత్తం కేసులు అన్నట్టుగా ఉంది రాష్ట్ర పరిస్థితి అని పవన్ విమర్శించారు.

### కూటమి ప్రభుత్వం పక్కా...

ఏపీలో రాబోయే ఎన్నికల్లో కూటమిదే విజయం. జనసేన-బీజేపీ-టీడీపీ కలిసి ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నాయి. మెజారిటీ ఎంత అనేది మాత్రమే తేలాల్సి ఉంది. మచిలీపట్నం జనసేన ఎంపీ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి బరిలో ఉన్నారు... గాజు గ్లాసు గుర్తుపై ఓటేసి ఆయనను పార్లమెంటుకు పంపుదాం. గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా టీడీపీ నేత వెనిగండ్ల రాము పోటీ చేస్తున్నారు... ఆయనకు ఓటేసి గెలిపించాలని పవన్ పిలుపు ఇచ్చారు.

# మంగళగిరి రోడ్ షోలో నారా బ్రాహ్మణికి బ్రహ్మరథం

- దారిపొడవునా పూలవర్షం, హారతులు పట్టిన మహిళలు
- ప్రజా ప్రభుత్వం రాగానే మంగళగిరి రూపురేఖలు మార్చేస్తామంటూ ప్రజలకు బ్రాహ్మణి భరోసా









మంగళగిరి:ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి పట్టణంలో శనివారం నిర్వహించిన రోడ్ షో లో నారా బ్రాహ్మణికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూల వర్షం కురిపించారు. విక్టరీ సింబల్ చూపిస్తూ జై లోకేషన్న అంటూ నినాదాలు చేశారు. వైష్ణవి ఫంక్షన్ హాల్ నుంచి శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయం వరకూ సాగిన ఈ రోడ్ షోలో భారీగా ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ... మంగళగిరి వస్తే సొంతింటికి వచ్చినట్టు ఉంటుంది.. మీరంతా మా కుటుంబసభ్యులతో సమానమన్నారు. అధికారంలోకి రాగానే మంగళగిరిలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తాం. లోకేష్ ఎప్పుడూ మంగళగిరి ప్రజల గురించి, వారికి సంక్షేమం అందించేందుకు కొత్తగా ఎటువంటి పథకాలు తీసుకురావాలనే ఆలోచిస్తూ ఉంటారు. ఓటు వేయడం మనందరి బాధ్యత. రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలి. అభివృద్ధికి పట్టం కట్టాలి.

### స్థానికులతో మాటామంతీ

రోడ్ షో అనంతరం స్థానికులతో బ్రాహ్మణి మాట్లాడారు. ఉపాధి ఎలాఉంది అంటూ పలువురుచిరువ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి వాసుల కోసం లోకేష్ 29 పథకాలు అందిస్తున్నారని అందరూ వాటిని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం చిన్న బండి దగ్గర అల్పాహారం చేశారు.

# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ గడువు 6 వరకు పొడిగించాలి

## - సీఈఓకు టీడీపీ నేత వర్ల రామయ్య వినతి

- ఏప్రిల్ 30న ఫార్మ్-12డీ నమోదు ముగిసిందంటారు..
- మే 1న కూడా ఉద్యోగులను ఎన్నికల విధుల్లో నియమిస్తున్నారు
- వారు ఓటు హక్కు ఎలా వినియోగించుకుంటారు?
- విజయవాడ పశ్చిమలో 50 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇన్‌వాలిడ్ కాకుండా చూడాలి




అమరావతి(చైతన్యరథం): పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియపై అధికారులకు స్పష్టతనిచ్చి, ఈ ప్రక్రియను ఈ నెల 6 వరకు పొడిగించాలని, అదే విధంగా విజయవాడ పశ్చిమలో ఎన్నికల అధికారులు చేసిన తప్పుకు 50 ఓట్లు ఇన్‌వాలిడ్ కాకుండా చూడాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈఓ) ముకేష్ కుమార్ మీనాను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య. కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ పోలింగ్‌కు ఎక్కువ రోజులు లేవు. ఎన్నికల కమిషన్ మరింత చురుగ్గా పనిచేయాల్సిన అవసరముంది. మన రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ వ్యవహారంలో ఇంకా గందరగోళ పరిస్థితులున్నాయి. సీఈవో ఇస్తున్న మార్గదర్శకాలు జిల్లా కలెక్టర్లకు అర్థమవ్వడం లేదు. రిటర్నింగ్ అధికారులు, పీవోలు.. అసిస్టెంట్ పీవోలదీ అదే పరిస్థితి. పోస్టల్‌బ్యాలెట్ కోసం ఇచ్చే ఫార్మ్-12డీ నమోదు ఏప్రిల్ 30 తేదీతో ఆపేశామన్నారు. కానీ ఈ నెల 1వ తేదీ తర్వాత కూడా ఎన్నికల విధులకు ఉద్యోగులను తీసుకువెళ్తున్నారు. వారికి కూడా పోస్టల్ బ్యాలెట్ ఇవ్వాలి కదా! ఇలా ఎన్నికల అధికారులందరూ వారికి వారే గందరగోళంలో ఉన్నారు. అందువల్ల పోస్టల్‌బ్యాలెట్ నమోదు ప్రక్రియను ఈ నెల 6 వరకు పొడిగించాలని వర్ల డిమాండ్ చేశారు.

### ప్రతీ ఓటు ముఖ్యమైనదే...

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో గెజిటెడ్ స్టాంప్ ఉందా లేదా అని కూడా చూసుకోకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిపారు. 50 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకున్నారు. గెజిటెడ్ స్టాంప్ ఉండాలని ఉద్యోగులకు ఆర్వో చెప్పలేదు. తరువాత ఓట్లు లెక్కించినప్పుడు స్టాంప్ లేదని ఈ 50 ఓట్లు చెల్లనివి (ఇన్‌వాలిడ్)గా ప్రకటించే అవకాశం ఉంది. ఈ 50 ఓట్లు ఇన్‌వాలిడ్ చేయడానికి వీలులేదు. స్టాంప్ ఉందా లేదా అని చెక్ చేయకపోవడం ఎన్నికల కమిషన్, అధికారుల తప్పిదం. ఈ తప్పిదానికి ఓటర్లు ఎందుకు బలవ్వాలి. పోస్టల్ బ్యాలెట్‌పై అధికారిక వెబ్ సైట్‌లో ఒక్క కలెక్టర్ కూడా వివరాలు పెట్టడం లేదు. అధికారులు ఈ దిధంగా వ్యవహరిస్తుంటే ఎన్నికలు పారదర్శకంగా జరుగుతాయని ఎలా నమ్మాలి. ఎన్నికల కురుక్షేత్రంలో రాక్షస మనస్తత్వమున్న రాక్షస రాజుని మేము ఎదుర్కొంటున్నాం. అధికార మదంతో ఉన్న రాక్షసరాజు కనుసన్నల్లో కొందరు అధికారులు పనిస్తున్నారు. వృత్తి ధర్మాన్ని మరిచి జగన్ రెడ్డికి రాజకీయ లబ్ధి చేకూర్చేందుకు కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పనిచేస్తున్నారు. ఇటువంటి వారందరినీ ఎదుర్కోవాలంటే ఒక్క ఓటు కూడా వృథా కాకూడదు. ప్రతీ ఓటు ఇప్పుడు ముఖ్యమైనదే. లేదంటే ఎన్నికల ప్రక్రియ అపహాస్యం పాలవుతుంది. ఇప్పటివరకు సుమారు 600 ఫిర్యాదులు ఎన్నికల కమిషన్‌కు మేమిచ్చాం. వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారో మాకు తెలపాలి. లేకపోతే మా ఫిర్యాదులపై ఈసీ చర్యలు తీసుకుందో లేదో మాకు ఎలా తెలుస్తుంది. ఎవరికో రాజకీయ లబ్ధి చేకూర్చడం కోసం అధికారులు పనిచేయకూడదు. పారదర్శకతతో ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని ఎన్నికల ప్రధాన అధికారిని కోరామని వర్ల తెలిపారు.

### ధనుంజయ్ రెడ్డి నన్ను బెదిరిస్తున్నారు

దొంగతనంగా, దొడ్డిదారుల్లో అధికారం నిలబెట్టుకోవాలని చూడొద్దు.. ప్రజాక్షేత్రంలో పోరాడుదాం రా..అంటే జగన్ రెడ్డి దొడ్డిదారుల్లోనే వెళ్తున్నారు. వైసీపీ మేనిఫెస్టో అద్భుతంగా ఉందని సీఎం ముఖ్య కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి అన్నట్లుగా ఓ ప్రముఖ పత్రికలో వచ్చింది. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈసీని నేను కోరితే నా మీద పరువు నష్టం కేసు దాఖలు చేశారు. అసలు ధనుంజయ్ రెడ్డికి పరువు ఎంతుందో రాష్ట్ర ప్రజలకు తెలుసు. ముఖ్యమంత్రి కార్యక్రమంలో ధనుంజయ్ రెడ్డి ఉన్నారో లేరో చూడండి, ఉంటే ఎందకు ఉన్నారో విచారణ జరిపించాలని నేను ఈసీని కోరితే నన్ను బెదిరిస్తున్నారు. నన్ను బెదిరించే ధైర్యం ధనుంజయ్ రెడ్డికి లేదని వర్ల విరుచుకుపడ్డారు.

ఎన్నికల కమిషన్‌ను కలిసిన వారిలో వర్ల రామయ్యతో పాటు, శాసనమండలి సభ్యుడు పరుచూరి అశోక్‌బాబు, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, తెదెపా బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, తెలుగు యువత అధికార ప్రతినిధి బందారు వంశీకృష్ణ, తదితరులు ఉన్నారు.

# మాట తప్పి, మడమ తిప్పిన జగన్ రెడ్డికి ఓటెందుకు వెయ్యాలి?

- అవినీతి, అరాచకాలకు నిలయంగా మారిన రాష్ట్రాన్ని మనమే కాపాడుకోవాలి
- మెగా డీఎస్సీ అని చెప్పి దగా చేసిన మోసకారి జగన్‌కు బుద్ధి చెప్పాలి
- జగన్ రెడ్డి నిర్వాకంతో రాష్ట్రం నుంచి పరిశ్రమలు పరార్
- కరెంటు, పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ ఛార్జీలు, చెత్త పన్నులతో బాదుడే బాదుడు
- గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే సమర్థుడు చంద్రబాబు ఒక్కడే
- రావణాసురుడిని అంతం చేయడానికే మూడు పార్టీల పొత్తు
- పలాస, ఎచ్చెర్ల, అనకాపల్లి నియోజకవర్గాల్లో నారా రోహిత్ ధ్వజం

- శ్రీకాకుళం జిల్లాలో మొదలైన "మన కోసం మన నారా రోహిత్"

హామీలన్నీ విస్మరించి మాట తప్పి, మడమ తిప్పిన జగన్ రెడ్డికి తిరిగి ఓటెందుకు వెయ్యాలని సినీహీరో నారా రోహిత్ ప్రశ్నించారు. అవినీతి, అరాచకాలకు నిలయంగా మారిన రాష్ట్రాన్ని మనమే కాపాడుకోవాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు కోసం నారా రోహిత్ శనివారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం నుంచి 'మన కోసం మన నారా రోహిత్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొదటి రోజు పలాస, ఎచ్చెర్ల, అనకాపల్లి నియోజకవర్గాల్లో నారా రోహిత్ పర్యటించారు. నియోజకవర్గాల్లో నిర్వహించిన బహిరంగ సభల్లో నారా రోహిత్ పాల్గొన్నారు.

### మోసం జగన్ నైజం

పలాస నియోజకవర్గం, మందస మండలం బహిరంగ సభలో నారా రోహిత్ మాట్లాడుతూ...ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్ర ప్రజలందరూ ఇబ్బంది పడ్డారన్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నిర్వహిస్తానని చెప్పిన జగన్ మోహన్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారు. రాష్ట్రంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని అసమర్థుడు జగన్మోహన్ రెడ్డి. ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా? రాష్ట్రం నుంచి అమరరాజా, లూలు కంపెనీలను తరిమి వేసిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి. చంద్రబాబు కియా మోటార్ పరిశ్రమను అనంతపురానికి తీసుకవచ్చి రాష్ట్రాన్నే అభివృద్ధి పథంలో నడిపారు. ఐదేళ్లలో జగన్ ఒక్క కంపెనీ కూడా తేలేదు. చంద్రబాబు అనేక పరిశ్రమలు తెచ్చి ఎంతోమందికి ఉపాధి కల్పించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయి. టీడీపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది. శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు ప్రజల పక్షాన ప్రశ్నించే నాయకుడు. పార్లమెంటులో ప్రభుత్వాన్ని ఎలా నిలదీశారో దేశ ప్రజలందరూ చూశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రశ్నించిన గౌతు శిరీషలాంటి వారిని అసెంబ్లీకి పంపించాలి. ఆమె ధైర్యానికి మీ ఓటు ఆయుధంగా మారాలి. ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలకు ఉంది. ఓటు హక్కు అనేది రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కు. ప్రలోభాలకు గురవ్వకుండా మీ బిడ్డలకు బంగారు భవిష్యత్తు కల్పించే కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని రోహిత్ కోరారు.

### రాష్ట్రం కోసమే పొత్తు

అనంతరం ఎచ్చెర్ల నియోజకవర్గంలో పర్యటించి కూటమి అభ్యర్థులకు మద్దతు పలకాలని నియోజకవర్గ ప్రజలను నారా రోహిత్ కోరారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..రాష్ట్ర భవిష్యత్తు కోసమే



తెలుగుదేశం, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయన్నారు. అవినీతి, అరాచకాలకు నిలయంగా మారిన రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మళ్లీ చంద్రబాబు రావాలి. ఎన్నికలు మరో తొమ్మిది రోజులు మాత్రమే ఉన్నాయి. కూటమి తరపున విజయనగరం ఎంపీగా పోటీచేస్తున్న కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే అభ్యర్థి ఈశ్వరరావు గెలుపు కోసం అందరూ సమష్టిగా కృషి చేయాలి. రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకి న్యాయం జరగలేదు. ప్రశ్నించిన వారిని అంతం చేయడమే వైసీపీ అభ్యర్థుల నైజం. భవిష్యత్ తరాలు బాగుండాలంటే బాబు మళ్లీ రావాలని రోహిత్ అన్నారు.

### రాక్షసపాలనను అంతం చేయాలి

అనకాపల్లి బహిరంగ సభలో నారా రోహిత్ మాట్లాడుతూ 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడినందును మన రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్ళిపోయిందన్నారు. నాడు మన భవిష్యత్ తల రాతని మనమే రాసుకున్నాం. రాష్ట్రంలో రోడ్లు ఎంత దారుణంగా ఉన్నాయో మీరే చూస్తున్నారు. పెట్రోల్, డీజిల్, వంట నూనె, నిత్యావసర సరుకులు, కరెంటు, ఆర్టీసీ బస్సు ఛార్జీలు, చివరకి చెత్త మీద కూడా పన్ను వేసిన ఏకైక ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వం. ఇలాంటి ప్రభుత్వం మనకు అవసరమా? కోట్లు సంపాదించుకునే సినీ పరిశ్రమను వదిలేసి ప్రజల కష్టాలను చూసి ఆ కష్టాలను తీర్చేందుకు పవన్ కళ్యాణ్ ఎందుకు రావాలి? 74 ఏళ్ల వయస్సులో తెలుగు ప్రజలకు ఏదో చేయాలని పట్టుదలతో మండుటెండల్లో రోడ్ల మీదకు రావాల్సిన అవసరం చంద్రబాబుకి ఎందుకు? యువతకు బంగారు భవిష్యత్తునివ్వడమే వీళ్లిద్దరి ధ్యేయం. అదే వీళ్ళిద్దరినీ కలిపింది. రావణాసురుడిని అంతం చేయడానికి అందరూ ఎలా కలిశారో అలానే జగన్ రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని అంతమొందించేందుకు మూడు పార్టీలు జతకట్టాయి. ఈ ఐదు సంవత్సరాలు మీరు పడిన బాధ మే 13న బ్యాలెట్ బాక్స్ మీద చూపించండి. ఎమ్మెల్యే అభ్యర్థిగా కొణతాల రామకృష్ణకు, ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్‌కు ఓటు వేసి రాక్షస పాలకులను అంతం

## విశాఖ తూర్పు వైసీపీ అభ్యర్థి కార్యాలయంలో భారీగా తాయిలాలు

**- సీజ్ చేసిన అధికారులు**

విశాఖ: విశాఖ తూర్పు నియోజకవర్గంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఓటర్లకు తాయిలాలు పంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో నిఘా పెట్టిన ఎలక్షన్ కమిషన్ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు శుక్రవారం రాత్రి ఆయన కార్యాలయంపై దాడులు చేశాయి. సుమారు ఆరు గంటలకు పైగా అధికారులు సోదాలు చేశారు. నియోజకవర్గం పరిధిలోని నాలుగు వార్డుల్లో పంచేందుకు కూపన్లు, డిజిటల్ వాచ్‌లు, గాజులు, చీరలు, నగదు సిద్ధం చేసినట్లు గుర్తించారు. రాత్రి సుమారు 2 గంటల వరకు సోదాలు నిర్వహించారు. ఈ దాడులు నిర్వహించే సమయంలో ఆఫీస్ సిబ్బందితో పాటు ఎంవీవీ సత్యనారాయణ, ఆయన సన్నిహితుడు జి. వెంకటేశ్వరరావుకార్యాలయంలోనే ఉన్నారు. అధికారులు కార్యాలయ సిబ్బందిని విచారించారు. ఈ దాడిలో 25 నుంచి 30 మంది అధికారులు పాల్గొన్నారు. సోదాల అనంతరం చీరలు, కూపన్లు, ఇతర సామగ్రి, నగదును సీజ్ చేసి ఎంవీపీ కాలనీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## జగన్ మానసిక స్థితి గురించి భయమేస్తోంది

**- చంద్రబాబు ఫోబియా పట్టుకున్నట్లుందని షర్మిల ఎద్దేవా**

కడప: ముఖ్యమంత్రి జగన్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారంటూ ఆయన సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. కడపలో ఇవాళ ఆమె మాట్లాడుతూ, తనపై జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబుతో తాను చేతులు కలిపానని ఏ ఆధారాలతో చెబుతున్నారు అంటూ నిలదీశారు. చంద్రబాబు చెబితే నేను కాంగ్రెస్ లో చేరానని అంటున్నారు. మరి ఆనాడు చంద్రబాబు చెబితేనే జగన్ కోసం పాదయాత్ర చేశానా? సునీత కూడా చంద్రబాబుతో చేతులు కలిపారని అంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబు మాట వింటారని చెబుతున్నారు. చంద్రబాబు ఎంతో పవర్‌ఫుల్ అని చెబుతున్నారు... ఏం జరిగినా చంద్రబాబే కారణమని అంటున్నారు. జగన్‌కు చంద్రబాబు ఫోబియా పట్టుకున్నట్లుందని ఎద్దేవా చేశారు. జగన్ మానసిక స్థితి గురించి నాకు భయం వేస్తోంది... అద్దంలో చూసుకుంటే జగన్‌కు చంద్రబాబు ముఖమే కనబడుతోందా? అందుకే జగన్‌కు ఓ అద్దం పంపుతున్నా. ఈ అద్దంలో జగన్ తనను తాను చూసుకోవాలి. అద్దంలో తానే కనిపిస్తున్నారో, చంద్రబాబు కనిపిస్తున్నారో చెప్పాలని షర్మిల అన్నారు.

**కాగా తొమ్మిది ప్రశ్నలతో జగన్‌కు షర్మిల మరో బహిరంగ లేఖ రాశారు. లేఖలో షర్మిల లేవనెత్తిన నవ సందేహాలు:**

1. మద్యనిషేధం చేస్తామన్న హామీని ఎందుకు అమలు చేయలేదు?
2. మద్య నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతానన్నారు. మద్యం అమ్మకాలను భారీగా పెంచి.. ఓట్లు అడిగేందుకు ఎందుకొచ్చారు?
3. మద్యం అమ్మకాల్లో ఆదాయాన్ని రూ. 20 వేల కోట్ల నుంచి రూ. 30 వేల కోట్లకు పెంచుకున్నారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు పెరిగినట్టు కాదా?
4. మద్యం అమ్మకాలను ప్రజల రక్తమాంసాలతో చేస్తున్న వ్యాపారం అని మీరు అన్నారు. ఇప్పుడు మీరు చేస్తున్నది ఏంటి?
5. నకిలీ బ్రాండ్లను అమ్ముతూ ప్రజల జీవితాలతో ఎందుకు చెలగాటమాడుతున్నారు?
6. బెవరేజెస్ కార్పొరేషన్ ద్వారా రూ. 11 వేల కోట్లు సేకరించాలని ఎందుకు అనుకున్నారు?
7. ఆసరా, అమ్మఒడి, చేయూత పథకాల అమలు బాధ్యతను బెవరేజెస్ కార్పొరేషన్ కు ఎందుకు అప్పగించారు?
8. రాష్ట్రంలో 20.19 లక్షల మంది మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డారు. ఇవి మీ ప్రభుత్వ వైఫల్యం కాదా?
9. మాదకద్రవ్యాలు పట్టుబడుతున్న రాష్ట్రాల్లో ఏపీ మొదటి స్థానంలో ఎందుకుంది?

# సీఎం, సీఎస్‌కు వృద్ధుల ఉసురు తగులుతుంది

- పింఛన్‌దారుల మరణాలకు జగన్, జవహర్‌రెడ్డిదే బాధ్యత
- ఇంటివద్దనే ఇచ్చే వీలున్నా కుట్రపూరితంగా జగన్నాటకం
- బ్యాంకుల్లో వేస్తున్నామంటూ ఎండల్లో వృద్ధులను తిప్పుతున్నారు
- మండుటెండలో వృద్ధులు అవస్థ పడుతుంటే జగన్ పైశాచికానందం
- ధ్వజమెత్తిన టీడీపీ నేత వర్ల రామయ్య



అమరావతి(చైతన్యరథం): జగన్ పాలనలో పింఛన్‌దారుల బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయని, కుంటిసాకులు, జగన్నాటకాలతో సీఎం జగన్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ (సీఎస్) జవహర్ రెడ్డి కలిసి వృద్ధుల ప్రాణాలు తీస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. పింఛన్‌దారుల మరణాలకు వారే బాధ్యత వహించాలన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం మీడియాతో వర్ల మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసమే పింఛన్‌దారులను జగన్ ఇబ్బంది పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్‌దారులకు సమస్యలు సృష్టించి ఆ నెపాన్ని చంద్రబాబుపై నెడుతున్నాడు. తాను చేసిన తప్పును ఎదుటి మనిషిపైకి నెట్టడంలో జగన్ దిట్ట. జగన్‌కు నైతిక విలువలు లేవు. జగన్ నిజంగా దేవుడిని నమ్ముతుంటే ఇంతమంది ఉసురుపోసుకుంటావా అని వర్ల ప్రశ్నించారు.

### జగన్‌కు మానవత్వం అంటే తెలియదు

టీడీపీ తరపున కాకుండా మానవత్వం గురించి మాట్లాడుతున్నా. జగన్‌కు మానవత్వం అంటే తెలియదు. జగన్‌రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే లబ్ధిదారులకు ఇంటిదగ్గరే పింఛన్లు ఇప్పించేవారు. జగన్ రెడ్డి, జవహర్ రెడ్డి ఇద్దరు కలిసి చేసిన కుట్ర ఇది. దొంగసాకులు, కుంటిసాకులతో వృద్ధులైన పింఛన్‌దారుల ప్రాణాలు తీస్తున్నారు. మండుటెండల్లో పింఛన్‌దారులు స్పృహతప్పి పడిపోతుంటే ఆనందపడతావా? ఇళ్లదగ్గరే పింఛన్లు ఇవ్వాలని చీఫ్ సెక్రటరీకి జగన్ చెప్పలేరా. అంత అసమర్థ, చేతగాని ముఖ్యమంత్రివా? ఎండల్లో వృద్ధులను బ్యాంకుల చుట్టూ తిప్పి ఇబ్బంది పెడతావా? ఇదంతా మీ ఇద్దరూ కలిసి చేసిన కుట్ర కాకపోతే మరేమిటని వర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

### జగన్‌కు ప్రయోజనం చేకూర్చడానికే..

జగన్‌కు ప్రయోజనం చేకూర్చడానికి వృద్ధుల ప్రాణాలు తీసేలా జవహర్‌రెడ్డి నిర్ణయాలు ఉన్నాయి. ఇంటివద్దనే పింఛన్ల పంపిణీకి సరిపడా సిబ్బంది ఉన్నప్పటికీ దుర్మార్గపు ఆలోచనలతో బ్యాంకులచుట్టూ తిప్పిస్తూ వృద్ధుల మరణాలకు కారణమవుతున్నారు. మళ్లీ ఆ నెపాన్ని చంద్రబాబుపై నెట్టడం మీ దుర్మార్గపు రాజకీయానికి పరాకాష్ట. తన సొంతమనిషి సీఎస్ జవహర్ రెడ్డిని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి పింఛన్‌దారులను ఇబ్బంది పెట్టాడు. పింఛన్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం కుదరదని పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ మూడు లేఖలు రాశారు. అయినా రాజకీయ ప్రయోజనాలకోసం బ్యాంకుల్లోనే పింఛన్ డబ్బులు వేశారు. దాంతో బ్యాంకుల చుట్టూ తిరగలేక వృద్ధులైన లబ్ధిదారులు అష్టకష్టాలు పడుతున్నారని వర్ల అన్నారు.

### సీఎస్ ఎవరికి జవాబుదారీ?

చీఫ్ సెక్రటరీకి చిత్తశుద్ధి ఉంటే ఈ విధంగా పేదలను ఇబ్బంది పెడతారా? పింఛన్ల కోసం వచ్చి ఎవరూ చనిపోలేదని సీఎస్ చెబుతున్నారు. మరోవైపు సాక్షి పత్రికలో 33 మంది చనిపోయారని రాస్తున్నారు. జవహర్ రెడ్డి చెప్పింది నిజం అయితే సాక్షి తప్పుడు రాతలపై ఎందుకు నోటీసులు ఇవ్వలేదు. 92 శాతం పింఛన్లు ఇచ్చామని జవహర్‌రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడు. బ్యాంకులో వేసేస్తే పింఛన్లు చేరినట్టా? 1వ తేదీనే బ్యాంకులో పింఛన్లు వేశామని గొప్పలు చెబుతున్నారు. ఎంతమంది లబ్ధిదారులు పింఛన్ తీసుకున్నారో చెప్పగలరా? లబ్ధిదారుల్లో చాలామంది ఖాతాలు మనుగడలో లేవు. ఇలాంటి ఖాతాల్లో వేసిన డబ్బులు మళ్లీ ప్రభుత్వానికే వెళ్లాయి. ఇలా వృద్ధులను ఇబ్బంది పెడితే వాళ్ల ఉసురు జగన్ రెడ్డికి కచ్చితంగా తగులుతుంది. సీఎస్‌గా జవహర్‌రెడ్డి ఎవరికి జవాబుదారి..ప్రజలకా, జగన్‌కా? సచివాలయ ఉద్యోగులను ఉపయోగించుకుని ఉంటే పింఛన్లు రెండు రోజుల్లో ఇచ్చేవారు. అదే చంద్రబాబు అయితే కంట్రోల్‌రూమ్ లో కూర్చుని సమస్యను చిటికలో పరిష్కరించేవారు. జగన్ రెడ్డికి పాలనలో పట్టు లేక, పరిపాలనపై అవగాహనలేక పింఛన్ దారులకు తిప్పలు తెచ్చాడని వర్ల దుయ్యబట్టారు.

### వైసీపీ నేతల తప్పుడు ప్రచారం

ఒక పక్క వైసీపీ ప్రభుత్వమే పింఛన్‌దారులను ఎండల్లో ఇబ్బంది పెడుతూ బ్యాంకుల చుట్టూ తిప్పుతుంటే మరోపక్క ఆ పార్టీ నేతలు లబ్ధిదారుల వద్దకు వెళ్లి చంద్రబాబు వల్లనే ఈ పరిస్థితి వచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ తప్పుడు ప్రచారాలను వెంటనే ఆపాలి. ఈ నేరం జగన్ రెడ్డి, జవహర్ రెడ్డిలదే. దీన్ని పింఛన్‌దారులు గమనించాలి. వృద్ధుల మరణాలకు కారణమై, పింఛన్‌దారులను ఇబ్బందిపెట్టిన జగన్ రెడ్డికి ప్రజలే బుద్ధిచెప్పాలి. రాష్ట్ర భవిష్యత్ కోసం, మీ బిడ్డల జీవితాల కోసం సరైన నిర్ణయం తీసుకోవాలి. మంచి నిర్ణయం తీసుకుని రాక్షస పాలనను తరిమి కొట్టాలని వర్ల రామయ్య పిలుపు ఇచ్చారు.

# ఎస్వీబీసీలో రాజకీయ ప్రసారాలా?

- లైవ్ స్ట్రీమింగ్‌లో జగన్ ఎన్నికల ప్రచార వీడియోలు
- అభ్యంతరం వ్యక్తం చేసిన టీడీపీ నేత బుచ్చిరామ్ ప్రసాద్
- సీఈఓకు ఫిర్యాదు... బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

అమరావతి(చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రతిష్టను వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా ఒక పథకం ప్రకారం భ్రష్టు పట్టిస్తోందని, నిత్యం వివాదాస్పద నిర్ణయాలతో శ్రీవారి ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యవహరిస్తూ భక్తుల మనోభావాలతో ఆడుకుంటోందని టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, రాష్ట్ర టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షుడు బుచ్చిరామ్ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీకి చెందిన ఎస్వీబీసీ (శ్రీ వెంకటేశ్వర భక్తిఛానల్) లైవ్ స్ట్రీమింగ్‌లో మొదటిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి చెందిన ఎన్నికల ప్రచార చిత్రాలు, వీడియోలు రావడం బాధాకరమన్నారు. తిరుమల తిరుపతి శ్రీవారి ఆలయ విశిష్టత, శ్రీవారి నిత్య కైంకర్యాలు, ప్రత్యేక పూజలు, ధార్మిక విషయాలు ప్రసారం కావాల్సిన ఛానల్‌లో వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి చెందిన వీడియోలు ప్రసారం కావడం దుర్మార్గమన్నారు. ఎస్వీబీసీ ఛానల్‌ను భక్తితో కాకుండా వ్యాపార కేంద్రంగా మార్చడం తగదని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనాకు బుచ్చిరామ్ ప్రసాద్ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల కొండను సైతం వైసీపీ నేతలు వదలడం లేదని, టీటీడీ అధికారిక యూట్యూబ్ ఛానెల్ అయిన ఎస్వీబీసీని వైసీపీకి చెందిన రాజకీయ ప్రకటనల కోసం ఉపయోగించుకోవడం సరికాదని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికే టీటీడీకి చెందిన వస్తువులు, పత్రాలు, బస్ టిక్కెట్లు, వెబ్‌సైట్, టీటీడీ ఉద్యోగుల ఇళ్ల పట్టాలు ఇలా అన్నింటిపై శ్రీవారి చిత్రాలతో పాటు ముఖ్యమంత్రి జగన్ ఫోటోలు ముద్రించడం అనేక వివాదాలు తావిచ్చిందని, మరోసారి శ్రీవారి భక్తిఛానల్‌లో రాజకీయ వీడియోలు ప్రసారం కావడం పట్ల రాష్ట్రంలోని హిందూ ధార్మిక సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. వైసీపీ నేతల ప్రచార పిచ్చి పరాకాష్టకు చేరిందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్న రాజకీయ ప్రకటనలను వెంటనే తొలగించాలని బుచ్చిరామ్ ప్రసాద్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.








# సీఎం రమేష్‌పై దాడి

- పోలీసుల సమక్షంలోనే వైసీపీ అరాచకం




మాడుగుల: అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం తారువలో వైసీపీ నేతల దౌర్జన్యం పరాకాష్టకు చేరింది. అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గ కూటమి అభ్యర్థి సీఎం రమేష్‌పై దాడికి పాల్పడ్డారు. కూటమి కార్యకర్తలను పరామర్శించేందుకు వెళ్లిన ఆయనపై పోలీసుల సమక్షంలోనే దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో ఆయన చొక్కా చిరిగిపోయింది. తారువలో కూటమి అభ్యర్థికి మద్దతుగా భాజపా నేత గంగాధర్ ఇంటి వద్ద ప్రచారం చేస్తున్న సమయంలో.. వైసీపీ నాయకులు, కార్యకర్తలు వచ్చి దాడికి పాల్పడ్డారు. డ్రోన్ కెమెరాతో పాటు కారు, రెండు బైక్‌లను ధ్వంసం చేశారు. ఈ దాడిలో నలుగురు కార్యకర్తలకు గాయాలయ్యాయి. అక్కడికి చేరుకున్న వైసీపీ ఎంపీ అభ్యర్థి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు గంగాధర్‌పై చెప్పుతో దాడి చేశారు. బాధితులు దేవరాపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దెబ్బలుతిన్న కార్యకర్తలనే స్టేషనుకు తీసుకెళ్లారని కూటమి నేతలు తెలిపారు.

సమాచారం తెలుసుకున్న కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ దేవరాపల్లి పోలీస్ స్టేషనుకు చేరుకుని నిందితులపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ముత్యాల నాయుడిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ కొద్దిసేపు స్టేషన్ ఎదుట బైఠాయించారు. తరువాత గంగాధర్ ఇంటికి వెళ్లేందుకు సీఎం రమేష్ బయల్దేరగా.. పోలీసులు నిలువరించే ప్రయత్నం చేశారు. అయినా సరే.. ఆయన పట్టుబట్టి తారువ గ్రామానికి చేరుకున్నారు. అదే సమయంలో ముత్యాల నాయుడు కూడా తారువ గ్రామంలో ఉండటంతో తీవ్ర ఉద్రిక్తపరిస్థితి నెలకొంది. దీంతో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి ఇరు వర్గాలను అడ్డుకున్నారు. రమేష్‌ను అదుపులోకి తీసుకుని దేవరాపల్లి స్టేషనుకు తరలిస్తుండగా ఒక్కసారిగా వైసీపీ శ్రేణులు పోలీసు వాహనంపై దాడికి తెగబడ్డారు. ఈ ఘటనలో సీఎం రమేష్ చొక్కా చిరిగిపోగా.. ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. మూడు కార్లపైనా వైసీపీ మూకలు దాడి చేశారు. పోలీసులు సమక్షంలోనే దాడికి తెగబడటంతో భాజపా నాయకులు భగ్గుమంటున్నారు.

### పోలీసుల తీరు దారుణం: సీఎం రమేష్

దాడి ఘటన తర్వాత దేవరాపల్లి పోలీస్ స్టేషన్లో సీఎం రమేష్ మీడియాతో మాట్లాడారు. వైకాపా దాడిలో గాయపడిన కార్యకర్తలను పరామర్శించేందుకు వెళితే పోలీసులు అడ్డుకున్నారు. నాపై దాడికి పురిగొల్పిన బూడి ముత్యాల నాయుడిని మాత్రం ఏమీ చేయలేదు. దాడి చేసిన వారంతా ఇసుక దోపిడీ, మైనింగ్ దందాకి పాల్పడిన వారే. ఎవరినీ వదిలిపెట్టే ప్రశ్నేలేదు. కేంద్ర బలగాల సాయంతో తారువ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తా. ఆ గ్రామంలోనే అత్యధిక మెజారిటీ సాధిస్తా. ఏపీ పోలీసుల తీరు దారుణమని సీఎం రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆనం జన్మదిన వేడుకలు

అమరావతి: టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం పార్టీ నేతల సమక్షంలో ఉల్లాసంగా జరిగాయి. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వెంకటరమణారెడ్డికి తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధులు నీలాయపాలెం విజయకుమార్, పిల్లి మాణిక్యరావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనందసూర్య, తెలుగురైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీ, టీడీపీ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, ఏఏ రావు, తదితరులు పాల్గొని రమణారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రైవేటు సంస్థ చేతికి ప్రజల ఆస్తుల పత్రాలా?

## క్రిటికల్ రివర్ సంస్థ మతలబేమిటని నిలదీసిన టీడీపీ నేత విజయ్‌కుమార్

- ఎన్ఐసీని మించిన భద్రత ప్రైవేటు సంస్థలో ఉంటుందా
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులకు జగన్ ఎసరు
- దేశంలో ఏ రాష్ట్రంలో లేని చట్టం ఇక్కడే ఎందుకు
- భూములను కొట్టేసేందుకే చట్టం తెచ్చారు



అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ లోగుట్టు బట్టబయలయిందని.. ఏపీ ప్రజల ఆస్తులకు జగన్‌రెడ్డి ఎసరు పెట్టాడని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ విమర్శించారు. ప్రజల ఆస్తుల వివరాలను ఎక్కడో అమెరికాకు చెందిన ప్రైవేటు సంస్థ చేతుల్లో పెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఇప్పటికే 4వేల గ్రామాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూ సర్వేను పూర్తి చేసి, ప్రజల ఆస్తుల వివరాలను అమెరికాలోని ప్రైవేట్ సాఫ్ట్‌వేర్ సంస్థ 'క్రిటికల్ రివర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్' చేతిలో పెట్టాడన్నారు. ఇందులో మతలబు ఏమిటో జగన్‌రెడ్డి చెప్పాలన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో జనాలను జగన్ భయపెడుతున్నాడన్నారు. ఈ చట్టంపై జనాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. తమ ఆస్తుల పత్రాలు ఏమైపోతాయోనన్న భయంలో జనాలు ఉన్నారు. అధికారంలోకి వచ్చాక ఎక్కడెక్కడ ఏమి కొట్టేయాలో జగన్ ముందే ప్లాన్ చేశారు. అందుకే కేంద్రం మూడు సార్లు తిరస్కరించినా వెంటబడి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకు వచ్చారని విజయ్ కుమార్ విమర్శించారు.

### జగన్ సమాధానం చెప్పాలి

రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భూ లావాదేవీల పత్రాలు ఇక నుండి స్టాంప్ పేపరుల్లో ఇవ్వం.. ఈ- స్టాంప్ పేపర్ ద్వారా ఇస్తామంటున్నారు. ఒరిజినల్ పేపర్లు అన్నీ డిజిటలైజ్ చేసి దాచి పెడతామంటున్నారు. ఈ పత్రాలను ఎన్ఐసీ(నేషనల్ ఇన్ఫర్‌మేటిక్ సెంటర్)లో భద్రపరచకుండా, గవర్నమెంట్‌కు సంబంధం లేని క్రిటికల్ రివర్ అనే ప్రైవేట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ చేతుల్లో పెడుతున్నారని తెలిసింది. ఇది వాస్తవమేనా? వాస్తవం అయితే జగన్‌రెడ్డి నోరు తెరిచి దీనిపై సమాధానం చెప్పాలి. పబ్లిక్ డొమైన్‌లో ఉన్న సమాచారం మేరకు.. ఈ క్రిటికల్ రివర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ, ప్రధాన కార్యాలయం అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉంది. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో రెండు సంవత్సరాల క్రితం ఒక బ్రాంచ్ ఆఫీసును ఏర్పాటు చేసుకుని సిబ్బందిని నియమించుకున్నారు.

ప్రజల ఆస్తుల పత్రాలను భద్రపరిచే అతి కీలకమైన బాధ్యతలు.. భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్ఐసీకి కాకుండా ఒక ప్రైవేటు సంస్థకు ఎందుకిచ్చారు. ఇందుకు కారణాలేంటి? 1978లో చేసిన రాజ్యాంగ సవరణ ద్వారా ప్రజల ఆస్తులకి రాజ్యాంగపరమైన హక్కు ఏర్పడింది. రాజ్యాంగపరమైన హక్కు ఉన్న ప్రజల ప్రైవేటు ఆస్తి పత్రాలను వేరే దేశంలో వున్న ఒక ప్రైవేటు సంస్థకు ఇచ్చేటప్పుడు ప్రజలకు తెలిసేలా బహిరంగ ప్రకటన ఇచ్చారా? అభ్యంతరాలు స్వీకరించారా? భారత ప్రభుత్వం నుంచి తగిన అనుమతులు పొందారా? అసలు ఇండియాలో లేకుండా ఎక్కడో అమెరికాలో ఉన్న క్రిటికల్ రివర్ సంస్థ చేతుల్లో ఏపీ ప్రజల ఆస్తుల పత్రాలను ఎలా పెడతారు? ఆ హక్కు మీకు ఎక్కడిది? ఇందుకోసం ఓపెన్ టెండర్లు పిలిచారా.. పిలిస్తే ఎప్పుడు.. ఎంత మంది దరఖాస్తు చేశారు.. క్రిటికల్ రివర్ కంపెనీని ఎలా గుర్తించారు. క్రిటికల్ రివర్ ట్రాక్ రికార్డ్‌ను ఏవిధంగా అంచనా వేశారు. వాళ్లకు ఇచ్చే ఫీజు ఎంత? ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజల ఆస్తుల పత్రాలు అమెరికాలో ఉన్న ప్రైవేట్ కంపెనీ చేతిలో పెట్టింది వాస్తవమా కాదా అనే విషయమై జగన్‌రెడ్డి నోరు తెరిచి సమాధానం చెప్పాలి. లేదంటే ఆ సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చినట్లే తాము భావిస్తామని విజయ్ కుమార్ అన్నారు.

### మొత్తం సీఎంఓనే చూసుకుంటోందా?

ఒక వేళ అది నిజం కాకుంటే.. ప్రజల ఆస్తుల పత్రాలు క్రిటికల్ రివర్ చేతుల్లోకి వెళ్లినట్లు ఇటీవల పేపర్లలో వచ్చిన వార్తలపై ఎందుకు స్పందించలేదు. అసలు రెవెన్యూ శాఖను మంత్రి ధర్మాన ప్రసాదరావు చూసుకుంటున్నారా? సీఎంఓనే అంతా చూసుకుంటోందా? ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టంపై 2023, అక్టోబర్ 31న జీవో నెం. 512 ను విడుదల చేశారు. మరుసటి రోజే నవంబర్ 1న గెజిట్ నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. స్టేట్ లాండ్ డెవెలప్మెంట్ అథారిటీ కూడా ఏర్పాటు చేశారు. 2022 నుంచే భూ హక్కు పాస్‌బుక్‌లు ఇచ్చారు. ఆ చట్టం కిందనే భూముల రీసర్వే కూడా చేశారు. 2024, మే 2 నుండి రాష్ట్రం మొత్తంలో 16 ఎంపిక చేసిన రిజిస్ట్రార్ ఆఫీసుల్లో కొత్త చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్లు మొదలు పెడుతున్నట్లు చెప్పారు. ఇంత జరుగుతున్నా అసలు ల్యాండ్ టైటిలింగ్ చట్టం అమల్లో లేదంటూ ధర్మాన బుకాయించడం చూస్తే అసలు ఆయన సంబంధిత శాఖకు మంత్రేనా అనే అనుమానం కలుగుతోందని విజయ్ కుమార్ అన్నారు.

### కేంద్రంపై తోసేస్తున్నారు

చేసిందంతా చేసి సిగ్గులేకుండా కేంద్రంపై విమర్శలు చేస్తున్నారు. నీతి ఆయోగ్ 2019 నవంబర్‌లో ల్యాండ్ టైటిలింగ్ చట్టం మొదలు పెడితే, దానికంటే ముందే 2019 సెప్టెంబర్‌లో ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం తయారు చేసి కేంద్రానికి పంపారు. ఆ డ్రాఫ్ట్ చట్టంలో పలు తప్పులు ఉన్నాయని దాన్ని ముడు సార్లు కేంద్రం తిప్పి పంపింది. చివరికి 2023లో రాష్ట్రం చట్టం చేసింది. ల్యాండ్ టైటిలింగ్ చట్టం, తాము చేయలేదని, అది నీతి ఆయోగ్ ఇచ్చిందని, ఈ చట్టాన్ని అమలు చేయాలంటూ రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి తెస్తోందని, జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం కావాలని మంత్రి ధర్మాన అంటున్నారు. దేశంలో 28 రాష్ట్రాలు ఉండగా ఏపీని మాత్రమే నీతి అయోగ్ ఒత్తిడి చేస్తోందా? ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని దేశంలో ఏ రాష్ట్రం అంగీకరించలేదు. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ ఏ బీజేపీ పాలిత రాష్ట్రం కూడా ఒప్పుకోలేదు. జగన్‌రెడ్డి మాత్రమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకు వచ్చారు. దేశం మెత్తంలో ఈ చట్టం చేసింది ఆంధ్రప్రదేశ్ ఒక్కటే అయినప్పుడు ఇక జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం అనే ప్రశ్న ఎందుకొస్తుందని విజయ్‌కుమార్ ప్రశ్నించారు.

### హై కోర్టు చుట్టూ తిరగాలా..

ఎలక్షన్ కోడ్ వచ్చినా కూడా టైటిలింగ్ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్లు చేయాలని చెబుతున్నారు. అన్ని గ్రామాల్లో భూ సర్వేలు పూర్తి కాకుండానే ఈ చట్టాన్ని రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఎలా అనుమతిస్తున్నారు. రెవెన్యూ మంత్రి వ్యాఖ్యల ప్రకారమే ఇప్పటి వరకు ల్యాండ్ సర్వే కేవలం 4,000 గ్రామాల్లో మాత్రమే పూర్తి అయింది. ఇంకా 13,000 గ్రామాలు, పట్టణాల్లో పూర్తి కావాల్సి ఉంది. ఇప్పటి దాకా సర్వే పూర్తయిన 4,000 గ్రామాల్లో అభ్యంతరాల కోసం బహిరంగ ప్రకటనలు ఇచ్చారా? భూమికి సంబంధించి అభ్యంతరాలు ఏమీ రాలేదా.. వచ్చినవి సెటిల్ చేశారా? 4వ వంతు గ్రామాల్లో కూడా సర్వే పూర్తి కాకుండా, కొత్త చట్టం కింద రిజిస్ట్రేషన్లు ఎలా మొదలు పెట్టారని విజయ్‌కుమార్ నిలదీశారు. అనుకూలమైన వ్యక్తులను ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్లు (టీఆర్వో)గా నియమించుకుని వారికి సర్వాధికారాలు కట్టబెట్టి.. కావాలనే భూ వివాదాలు సృష్టించి డిస్ప్యూట్ రిజిస్టర్‌లోకి ఎక్కిస్తారు. ఆ తరువాత భూ యజమానులు వైసీపీ అనుకూల టీఆర్వో వద్దకు వెళ్లినా ఆ సమస్య పరిష్కారం కాదు. సమస్యలు పరిష్కారం కాకపోగా అడిగిన సమాచారం ఇవ్వకుంటే రైతులకు ఆరు నెలలు జైలు శిక్ష వేసే అధికారం టీఆర్వోకు ఇచ్చారు. భూ యజమానులు జగన్‌రెడ్డి పెట్టిన ట్రిబ్యునల్ వద్దకు వెళ్లినా న్యాయం జరగదు. అక్కడ కాకుంటే హైకోర్టుకు వెళ్లాలి. హై కోర్టు చుట్టూ తిరగడమే ఇక భూ యజమానుల పని అవుతుందని విజయ్‌కుమార్ అన్నారు.

### దురాలోచనతో తెచ్చిన చట్టం

ప్రజల భూములు కొట్టేసేందుకు జగన్‌రెడ్డి దురాలోచనతో తీసుకొచ్చిన చట్టం ఇది. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పుడు బిల్డ్ ఏపీ పేరుతో గవర్నమెంట్ స్థలాలు కొట్టేయాలని చూస్తే కోర్టు అడ్డుకుంది. దీంతో నేడు జగన్ రెడ్డి ల్యాండ్ టైటిల్ యాక్ట్ లాంటి చట్టాలు తెచ్చి భూములను దోచేయడానికి యత్నిస్తున్నాడు. నిజానికి భూములు, ఇళ్ల తదితర ఆస్తుల ఒరిజినల్ పత్రాలను డిజిటలైజ్ చేయడం అనే ప్రక్రియను 1998లోనే చంద్రబాబు తీసుకువచ్చారు. కాని ఆ ఆస్తుల పత్రాలు గవర్నమెంట్ అధీనంలో ఆన్‌లైన్ పోర్టల్‌లో ఉండేవి. నేడు జగన్ రెడ్డి ప్రజల ఆస్తుల పత్రాలను అమెరికాకు చెందిన ఒక ప్రైవేట్ కంపెనీ పోర్టల్లో దాచిపెట్టడం ఎంతవరకు సమంజసం. ఏమాత్రం కంప్యూటర్ విజ్ఞానం కలిగి ఉన్నా పత్రాలను ఫోటోషాప్, వీడియో ఎడిటింగ్‌లతో మార్చేడం చిటికలో పని. ఇదే విధంగా వాలంటీర్లతో ప్రజల కుటుంబ, ఆదాయ, వ్యక్తిగత వివరాలను సేకరించి రామ్‌ఇన్ఫో అనే ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీ ద్వారా ఐప్యాక్ కు చేరవేసిన విషయాన్ని టీడీపీ గతంలో బయటపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు వాలంటీర్ల ద్వారా సేకరించిన వివరాలు ఏ సర్వర్‌లో భద్రపరిచారో ప్రజలకు ప్రభుత్వం చెప్పనేలేదని విజయ్‌కుమార్ తప్పుబట్టారు.

### జగన్ కుర్చీ ఖాళీచేయిస్తేనే..

ఈ ల్యాండ్ టైటిలింగ్ చట్టం తమ కాళ్లకింద భూమిని కదిలించేస్తుంటే, సామాన్య ప్రజలు నిస్సహాయ స్థితిలోకి వెళ్ళిపోతున్నారు. ఈ దుర్మార్గాన్ని ఆపాలంటే మనకు ఉన్న ఒకే మార్గం జగన్ రెడ్డిని కుర్చీ ఖాళీ చేయించడమే. జరుగు జగన్.. జరుగు జగన్, జూన్ 4వ తేదీ కుర్చీ ఖాళీ చేయి జగన్ అని ప్రజలు నినదించి ఈ ప్రభుత్వాన్ని తమ ఓటు ద్వారా దించేస్తేనే ప్రజల ఆస్తులకు రక్షణ ఉంటుందని విజయ్ కుమార్ అన్నారు.

# విచ్చలవిడిగా ప్రవహిస్తున్న కర్ణాటక మద్యం

- వైసీపీకి కొమ్ము కాస్తున్న అధికారులు
- కేంద్ర ఎన్నికల పరిశీలకు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నాయకులు



**చిత్తూరు (చైతన్యరథం):** చిత్తూరు పార్లమెంట్‌లోని పల్లెల్లో వైసీపీ నాయకులు విచ్చలవిడిగా కర్ణాటక మద్యాన్ని పారిస్తున్నారని, కర్ణాటక నుండి చిత్తూరుకు వచ్చే మార్గంలోని చెక్ పోస్టులోని అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని కేంద్ర ఎన్నికల పరిశీలకులకు టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. మద్యంతో పాటు పెద్దఎత్తున డబ్బు విచ్చలవిడిగా వైసీపీ నాయకులు తరలిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ తెలిపారు. అక్రమంగా తరలించిన మద్యం, డబ్బును ఎన్నికల్లో విచ్చలవిడి ఖర్చు చేస్తున్నారని, కొంతమంది అధికారులు సైతం వైసీపీ నాయకులకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. ఇటీవల కొంత మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీ కార్యకర్తలపై దాడి చేసి సెల్‌ఫోన్ గుంజుకున్న కూడా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. పైగా తిరిగి టీడీపీ కార్యకర్తలపైనే అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే గ్రామాలలో పోలీసులు, ఎన్నికల పరిశీలక బృందాలు విస్తృతంగా పర్యటించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ గ్రామాలలో ప్రశాంతంగా ఓటింగ్ జరపడానికి అదనపు కేంద్ర బలగాలను నియమించాలని, దళితులను ఓటింగ్‌కు రానికుండా అడ్డుకునే వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కొన్ని గ్రామాల్లోని దళితవాడల్లో వైసీపీ నాయకులు ప్రైవేట్ మీటింగ్లు పెట్టి వైసీపీకి ఓటు వేయాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. సమస్యాత్మకమైన బూతుల్లో, నియోజకవర్గాలలో వెబ్ కాస్టింగ్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సప్తగిరి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టీడీపీ బీసీ సెల్ రాష్ట్రఅధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రణస్థలంలో ప్రముఖ నటుడు నారా రోహిత్‌ని కలిసిన కలిశెట్టి, నీర్



**ఎచ్చెర్ల (చైతన్యరథం):** శ్రీకాకుళం పర్యటనలో భాగంగా, విజయనగరం పార్లమెంట్ ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలో ప్రముఖ నటుడు నారా రోహిత్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన విజయనగరం పార్లమెంట్ ఎన్డీయే కూటమి అభ్యర్థి అప్పలనాయుడు కలిశెట్టి, ఎచ్చెర్ల నియోజకవర్గం ఎన్డీయే కూటమి అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావు, నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా రోహిత్ మాట్లాడుతూ.. ప్రజల అమూల్యమైన ఓటును ఎమ్మెల్యేకి సైకిల్ గుర్తుపై వేసి ఎంపీకి కమలం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో.. గెలిపించాలని కోరారు. అనంతరం కలిశెట్టి అప్పలనాయుడు స్వగృహానికి వచ్చిన రోహిత్‌తో 1999సం"లో ఇంటికి వచ్చిన సందర్భాన్ని పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.

# రైతుల త్యాగాలను హేళన చేసిన జగన్‌కు బుద్ధి చెప్పాలి

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి (చైతన్యరథం):** ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... అన్ని వర్గాల ప్రజలను సర్వనాశనం చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ వ్యాఖ్యానించారు. అమరావతి రాజధాని రైతుల త్యాగాలను సమాధి చేసిన జగన్‌రెడ్డికి ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఓట్ల ద్వారా జగన్ బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత శుక్రవారం మంగళగిరిలో పట్టణంలోని మూడు డివిజన్లో అమరావతి రైతులతో కలిసి పాతర్ల రమేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అమరావతి నిర్మాణం జరిగితే చంద్రబాబుకు ఎక్కడ మంచి పేరు వస్తుందని... జగన్ అసూయతో రాజధాని అమరావతిని భ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉపాధి లేక యువత ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని, వైసీపీ పాలనలో రాష్ట్రం 40 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. రాష్ట్రాన్నికి కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలను జగన్ తరిమివేశాడని ఆరోపించారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దగా చేస్తున్న జగన్... దళితులకు చెందాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేశారని అన్నారు. ఎస్టీ,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి దళితులకు తీరని అన్యాయం చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. పేదల భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలలో ఆలోచించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుంటే, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి పెద్దఎత్తున జరగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకం పట్ల విసిగిపోయిన ఆయన సొంత చెల్లెలే మా అన్నకు ఓట్లు వేయద్దని చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, పెన్షన్ పేరుతో పేదలను చంపేశారని ఆయన ఆరోపించారు, మంగళగిరిలో ఓటు అడిగే హక్కు ఒక్క టీడీపీకి మాత్రమే ఉందన్నారు.

# నాయకుడంటే ఇచ్చిన మాటపై నిలబడాలి

- ఎన్నికల కోసం హామీలు ఇచ్చి ఎన్నిసార్లు మోసం చేస్తారు
- మేము చేస్తామంటేనే చెబుతాం.. అది చేసి చూపిస్తాం
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత



**రాప్తాడు (చైతన్యరథం):** నాయకుడంటే మాట మీద నిలబడాలని.. ఎన్నికల కోసం హామీలు ఇవ్వడం.. ఆ తర్వాత అంతా చేసినట్టు ప్రజల్ని మభ్య పెట్టడం సరైంది కానీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత చురకలంటించారు. చెన్నేకొత్తపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమెకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. పులేటిపల్లి, కోటంపల్లి, పైలబోయలపల్లి, నరసింగరాయునిపల్లి, ఓబుళంపల్లి, ప్రసన్నయపేట, ఆమిదాలకుంట, నాగిశెట్టిపల్లి, కనుముక్కల గ్రామాలలో శనివారం ఆమె ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఆమెకు విశేష స్పందన కనిపించింది. కొన్ని గ్రామాల్లో పూల వర్షం కురిస్తూ ముందుకు సాగారు. రోడ్ షోలతో పాటు ఇంటింటా వెళ్తూ కూటమి పథకాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. ఈసందర్భంగా గ్రామాల్లో టీడీపీ హయాంలో ఏఏ కార్యక్రమాలు చేశామన్నది వివరించారు. అలాగే ఈ ఐదేళ్లలో ఏం అభివృద్ధి జరిగిందో ఒక్కసారి చూసుకోవాలన్నారు. 2019లో టీడీపీ ప్రభుత్వం వచ్చి ఉండి ఉంటే.. చెన్నేకొత్తపల్లి మండలం హంద్రీనీవా నీటితో సస్యశ్యామలం అయి ఉండేదన్నారు. కానీ సానుభూతి మాటలు, దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రకాష్ రెడ్డి లక్ష ఎకరాలకు నీరు ఇచ్చామని వచ్చి అబద్దాలు చెబుతున్నారన్నారు. నాయకుడంటే ఇచ్చిన మాట నెరవేర్చాలని.. అలా కాకుండే పనులు చేయకున్నా చేసినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మేము పేరూరు ప్రాజెక్టుకు నీరు తెస్తామని.. నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నీరందించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చామని... పనులు కూడా ప్రారంభించామన్నారు. కానీ అధికారం పోవడం వలన ఆ పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాని అన్నారు. ఈసారి వచ్చేది తెలుగుదేశం పార్టీనేనని.. పేరూరు ప్రాజెక్టుకు నీరిస్తామని చెప్పారు. పరిటాల కుటుంబం మాట ఇచ్చిందంటే.. దానికి కట్టుబడి ఉంటుందన్నారు. గ్రామాల్లో ప్రశాంతత ఉండాలన్నదే మా ఉద్దేశ్యం అని.. అందుకే ప్రకాష్ రెడ్డి సోదరులు దాడులు చేస్తున్నా.. కొన్నిసార్లు భరించామన్నారు. అదే తాను మంత్రిగా ఉన్నప్పుడు దాడులు చేయాలనుకుంటే.. మీరు బయటకు వచ్చేవారా అని నిలదీశారు. ఇప్పటివరకు సహించామని.. కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదన్నారు. ప్రజలంతా ఆలోచించుకుని ఎవరు న్యాయం చేస్తారో వారికే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## గుంటూరు పశ్చిమలో గళ్ళా మాధవి ప్రచార జోరు



**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు పశ్చిమలో గళ్ళా మాధవి ప్రచార జోరును పెంచారు. శనివారం గుంటూరు 28,29వ డివిజన్‌లోని సల్లకుంటలో గళ్ళా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీసీ నాయకుడు కుమ్మరక్రాంతి తదితరులు పాల్గొన్నారు. గుంటూరు పశ్చిమలో వలస పక్షులకు స్థానం లేదని, వచ్చే ఎన్నికల్లో బీసీలంతా ఏకమై గళ్ళా మాధవిని గెలిపించుకుంటామని కుమ్మరక్రాంతి వ్యాఖ్యానించారు. అనంతరం గళ్ళా మాధవి మాట్లాడుతూ... టీడీపీ అధికారంలోకి వచ్చాక బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని, ఐదేళ్ల వైసీపీ పాలనలో 300 మందికి పైగా బీసీలు దాడులకు గురయ్యారని అన్నారు. వైసీపీ పాలనలో పలువురు బీసీ సోదరులు హత్యకు గురయ్యారని, ప్రత్యేక రక్షణ చట్టంతో బీసీలకు అండగా నిలవబోతుదని, తెలుగుదేశంపార్టీ బీసీ కార్పొరేషన్లకు నిధులు ఇవ్వకుండా మోసం చేసిన జగన్‌రెడ్డిని టీడీపీ అధికారంలోకి రాగానే రూ.1.50 లక్షల కోట్లతో బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయబోతున్నట్లు గళ్ళా మాధవి తెలిపారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న పూసపాటి

- ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం



**విజయనగరం (చైతన్యరథం):** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 4, 5 డివిజన్లలో బాబామెట్ట, గాంధీ పార్క్ ఏరియాలో తెలుగుదేశం-జనసేన - బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటి వెళ్లి ఎన్డీఏ ఉమ్మడి మ్యానిఫెస్టోలో పథకాలను వివరించారు. విజయనగరంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తెలియజేశారు. పూల్‌బాగ్‌లో ఉండే విజ్జీ స్టేడియంను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని, స్టేడియంను అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తే దానిని గాలికి వదిలేసిందని, అంతేకాకుండా అన్ని అనుమతులతో క్రీడా పాఠశాలను ఏర్పాటు చేస్తే ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్రీడా పాఠశాలను విజయనగరం నుండి తరలించేశారని ఇదేనా మీ అందుబాటు అని ప్రశ్నించారు. మ్యానిఫెస్టోలో ఉన్నట్లు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేదవాళ్లకు పట్టణ పరిధిలో 2 సెంట్ల భూమికి గృహ నిర్మాణం కోసం ఇస్తామని, గ్రామీణ పరిధిలో 3 సెంట్ల భూమికి గృహ నిర్మాణం కోసం ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగినది. సంక్షేమం అనేది దేశంలోనే మొట్టమొదటిగా ప్రారంభించినది ఎన్టీఆర్ గానే అని, పక్కా గృహాలు, రూ. 2లకే కిలో బియ్యం, పేదలకు కూడు, నీడ, గుడ్డ కల్పించింది తెలుగుదేశం ప్రభుత్వం అని తెలియజేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే వృద్ధులకు రూ. 4 వేల పింఛన్, వికలాంగులకు రూ. 6 వేల పింఛన్ ఇస్తామని తెలియజేయడం జరిగినది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం సమానంగా జరుగుతాయని అందుకు మీరు మే 13న జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా, కలిశెట్టి అప్పలనాయుడుని ఎంపిగా, నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులకు ఎసరు

♦ ప్రజల ప్రాణాలకన్నా రాజకీయ లబ్దే జగన్‌కు ఎక్కువ ♦ విజయవాడ తూర్పులో ఎన్నికల ప్రచారం చేపట్టిన గద్దె రామ్మోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజలు కష్టపడి సంపాదించుకున్న ఆస్తులకు ఎసరు పెట్టెందుకు జగన్మోహన్రెడ్డి చూస్తున్నాడని జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ అన్నారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ విజయలక్ష్మి కాలనీ హైటెన్షన్ వైర్ల రోడ్డు మూడో వీధి దగ్గర నుంచి శనివారం ఉదయం జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలు పోయినా పర్వాలేదు కాని తనకు రాజకీయ లబ్ధి కలగాలనే ఉద్దేశ్యంతోనే వైఎస్. జగన్మోహన్రెడ్డి ఉన్నారని అన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని నెల రోజుల క్రితమే కోర్టులు ప్రభుత్వాన్ని ఆదేశించాయన్నారు.

ఈరోజున జగన్మోహన్రెడ్డి చేసే ప్రతి పని వల్ల ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పరదాల మాటున తిరిగే జగన్మోహన్రెడ్డికి వినపడవు, కనబడవు అని అన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ వల్ల ప్రజల ఆస్తులకు చాలా ఇబ్బంది అన్నారు. ఈ చట్టం వల్ల రెండు సెంట్ల స్థలం ఉన్న వారు కూడా భయపడుతున్నారన్నారు. పేదల నుంచి ఉన్నత వర్గం కూడా ఈ చట్టం వల్ల భయపడుతున్నారని చెప్పారు. మన పాస్ పుస్తకాలు, పోలాల్లో సర్వే రాళ్ళపైన జగన్మోహన్రెడ్డి బొమ్మలు ముద్రించుకుంటున్నారని చెప్పారు. కష్టపడి సంపాదించుకున్న వాటిని జగన్మోహన్రెడ్డి లాక్కుంటున్నారని అన్నారు. తను దోచుకున్న ల్యాండ్ మొత్తాన్ని తన కైవసం చేసుకునేందుకు ఈ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ అని అన్నారు. జగన్మోహన్రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశాడన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఇబ్బంది పడ్డారని, ఆ కోపాన్ని వచ్చే ఎన్నికల్లో ఓటు రూపంలో చూపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. 1994 సంవత్సరంలో ఎన్టీఆర్‌కు ప్రతిపక్ష హోదా కూడా రాకుండా కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినట్లుగా 2024లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి డిపాజిట్లు కూడా రాకుండా ఓడిపోవడం ఖాయమని అన్నారు.

**టీడీపీ హాయంలోనే విజయవాడ అభివృద్ధి**

కొండ ప్రాంతాల్లో సమృద్ధిగా నీరు ఇవ్వడానికి గతంలోనే కొండల పై తమ ప్రభుత్వ హాయంలో వాటర్ ట్యాంక్ ను నిర్మాణం చేశామని గద్దె రామ్మోమన్ చెప్పారు. వచ్చే ఎన్నికలో గెలిచి టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొండపై తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపరుస్తామని చెప్పారు. కొండపై తాగునీటి వ్యవస్థతో పాటుగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను సరిచేస్తామన్నారు. స్ట్రామ్ వాటర్ వర్క్స్ ను మళ్ళీ మొదలు పెట్టి ముక్క నీరు కూడా రోడ్డుపై నిల్వ ఉండకుండా భూమిలో ఇంకిపోయేలా చూస్తామని చెప్పారు. కొండపై ప్రాంతాల వాసులకు, కృష్ణలంకం ప్రాంత వాసులకు ఇళ్ళ పట్టాలను ఇస్తామని గద్దె రామ్మోహన్ చెప్పారు. టీడీపీ హాయంలోనే విజయవాడ అభివృద్ధి చెందిందని చెప్పారు. నగరంలోని ఏ ఒక్క పెద్ద ప్రాజెక్టును చూసినా తెలుగుదేశం పార్టీ హాయంలోనే జరిగిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజయవాడ నగరాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని గద్దె రామ్మోహన్ చెప్పారు. మే 13వ తేది సోమవారం జరిగే ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో పోతంశెట్టి నాగేశ్వరరావు, తాడి బాబూరావు, గుత్తికొండ కృష్ణమోహన్, యలమంచిలి పండు, గుత్తికొండ మోహనరావు, ఏసుబాబు, బండి కోమలి, ఈశ్వర్ పేరేష్, రాజనాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్, డీజీపీని బదిలీ చేయకుండా నిష్పాక్షిక ఎన్నికలు అసాధ్యం!

**: మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**



**చిలకలూరిపేట (చైతన్యరథం):** సీఎస్, డీజీపీని బదిలీచేయకుండా రాష్ట్రంలో నిష్పాక్షిక ఎన్నికలు అసాధ్యమని చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆందోళన వ్యక్తం చేశారు. అసలు ఈ విషయంలో ఎన్నికల సంఘం ఇన్ని రోజులుగా ఎందుకు ఉపేక్షిస్తుందో అర్థం కావడం లేదన్నారు. శనివారం చిలకలూరిపేట 17వ వార్డుకు చెందిన 20 ఎస్సీ కుటుంబాలు, బొప్పూడి నుంచి 20 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ... అధికార వైసీపీ అరాచకాలు, ఆగడాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనా తక్షణం మౌనం వీడి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఈఓ ఇంకా ప్రేక్షకపాత్రకే పరిమితమైతే తక్షణం కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని సీఎస్, డీజీపీల్ని తప్పించాలని కోరారు. విపక్ష నేతల్ని కొట్టి, చంపబోయింది కాక బాధితులపై ఎదురు కేసులు పెడుతున్న భయంకరమైన పరిస్థితులున్న చోట స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికలు ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. ఐపీసీని జేపీసీగా మార్చిన రాష్ట్ర పోలీసు వ్యవస్థ ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటుగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీ రాజకీయ హింసపై ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, ఎస్పీ, డీఎస్పీ, సీఐ, ఎస్సై స్థాయి అధికారుల్ని బాధ్యుల్ని చేయాలని సూచించారు.

పింఛన్ల పంపిణీలో వైసీపీ శవరాజకీయాలు, ఎంతోమంది అవ్వాతాతల మరణాలకూ వైసీపీ కుట్రలే కారణమన్న ప్రత్తిపాటి... విపక్షాలు సీఎస్‌పై ఫిర్యాదు చేసినప్పుడు చర్యలు తీసుకుంటే ఇంతవరకు వచ్చేదా? అని ప్రశ్నించారు.

## రాష్ట్ర భవిష్యత్ కోసం కూటమిని గెలిపించండి

**- ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు**



**ముమ్మిడివరం (చైతన్యరథం):** అంధకారంలో కూరుకుపోయిన రాష్ట్ర భవిష్యత్తు కోసం ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించు కోవాల్సిన అవసరం ఉందని వైసీపీ దోపిడీ పాలన పోయి మోసం లేని ప్రజా సంక్షేమ పాలన కోసం రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గేదెల్లంక గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ నవరత్నాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి సంక్షేమపథకాలు ఇంటింటికి ఇస్తున్నామన్న ఈ మోసకారి ముఖ్యమంత్రి జగన్ మాటలు మరోసారి నమ్మితే మనల్ని మనం మోసం చేసుకున్నట్లే అవుతుందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, మోదీల నేతృత్వంలోని ఉమ్మడి కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుభిక్షమైన, సుఖశాంతులతో కూడిన పరిపాలన కావాలంటే మన బాబుని మళ్ళీ రప్పిద్దాం అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతీ ఇంట్లో సంతృప్తికరమైన లబ్ధి పొందగలుగుతారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ముఖ్యనేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచకాలను సహించే ప్రసక్తిలేదు

**- టీడీపీ నేత యార్లగడ్డ సతీష్**



**గన్నవరం (చైతన్యరథం) :** నియోజకవర్గంలో వైసీపీ గూండాల దాడులను సహించే ప్రసక్తి లేదని టీడీపీ నేత, గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు యార్లగడ్డ సతీష్ అన్నారు. బాపులపాడు మండలం కొత్తమల్లవల్లి గ్రామంలో వైసీపీ గుండాలు షేక్ తనీషా, షేక్ మౌలాలి మరియు 30 మంది నిన్న తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ జాన్ బాషా కుమారుడు షేక్ మీర్జావలిని కర్రలు బీరు బాటిల్స్ తో కొట్టి తీవ్రంగా గాయపరచిన అనంతరం చికిత్స నిమిత్తం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చెయ్యటం జరిగింది. శుక్రవారం రాత్రి టీడీపీకి చెందిన షేక్ మస్తాన్‌వలి మైనర్ కుమార్తె షేక్ నసీమాను కేవలం తెలుగుదేశంపార్టీకి మద్దతుగా ఉన్నారన్న అక్కసుతో కత్తులతో, కర్రలతో, రాళ్ళతో దాడిచేసి ఆమె చేతిలో ఉన్న సెల్ ఫోన్ లాక్కుని తీవ్రంగా గాయపరచడం జరిగిందన్నారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిలో షేక్ నసీమాకు చికిత్స అందించడం జరుగుతోందన్నారు. నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో టీడీపీ నేత యార్లగడ్డ సతీష్ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పరామర్శించి ధైర్యం చెప్పి వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అనంతరం ఈ రోజు సాయంత్రం కొత్తమల్లవల్లి గ్రామంలో గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి షేక్ నసీమాను పరామర్శించి ధైర్యం చెప్పి దాడి సంఘటన గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కొత్తమల్లవల్లి నుంచి యార్లగడ్డ సతీష్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో వైసీపీ గూండాల దాడులను సహించే ప్రసక్తి లేదని కొత్తమల్లవల్లిలో ముస్లిం మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండదండలు అందిస్తూవుందని రాబాయే ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ఈ వైసీపీ గూండాల దాడులనుంచి టీడీపీ కార్యకర్తలను రక్షించటానికి శాశ్వత పరిష్కారం చూపుతామని చెపుతూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, కార్యదర్శి పుట్టా సురేష్, గ్రామ టీడీపీ అధ్యక్షులు యనమదల వెంకయ్యారావు, కో - ఆప్షన్ సభ్యులు షేక్ జాన్ బాషా, టీడీపీ నాయకులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, వేములపల్లి శ్రీనివాసరావు, గుండపనేని ఉమావరప్రసాద్, మూల్పూరి సాయి కళ్యాణి, చేబత్తిన సుజాత, అక్కినేని కృష్ణాజి, ఆలూరు సురేష్, నరదల పుల్లయ్య, కలపాల సూర్యనారాయణ, మండాడి రవీంద్ర, సయ్యద్ ఖాలీషా తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం

- టీడీపీ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
- వైసీపీ నుంచి టీడీపీలోకి వెస్ట్ నుంచి ఆగని వలసలు
- టీడీపీ కండువా కప్పుకున్న ఎస్సీసెల్ స్టేట్ ప్రధాన కార్యదర్శి
- వైసిపి గుడ్ బై చెప్పిన వెస్ట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి
- 38వ, 39వ, 55వ డివిజన్స్‌లో ఖాళీ అయిన వైసీపీ
- టీడీపీలో చేరిన 450 వైసీపీ కుటుంబాలు



విజయవాడ (చైతన్యరథం) : రాష్ట్ర భవిష్యత్తు మన బిడ్డల భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమని అందుకే ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని టీడీపీ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ.. జగన్ పాలన ఎంత దుర్మార్గం వుందో గత ఐదేళ్ల నుంచి చూస్తున్నాము. జగన్ ఎంత పెత్తందారో, ఎంత నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తాడో వైసిపి నాయకలు, కార్యకర్తలు ఆ పార్టీ వీడి టిడిపి లోకి వస్తున్న వారిని ప్రజలు ఇంకా బాగా అర్థం చేసుకోవాలి. జగన్ కక్షపూరిత రాజకీయాలు ఆ పార్టీ నాయకులకి నచ్చటం లేదు. రాష్ట్రాభివృద్ధి జగన్ తో సాధ్యం కాదని అర్థం చేసుకుని తెలుగుదేశంపార్టీ లోకి అడుగుపెట్టిన అందరికీ బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అభినందనలు తెలియజేస్తూ...స్వాగతం పలికారు.

గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్‌భవన్‌లో పశ్చిమనియోజకవర్గం వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి శనివారం భారీ చేరికలు జరిగాయి. తెలుగుదేశం సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు నేతృత్వంలో, టీడీపీ విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ సమక్షంలో మాజీ కార్పొరేటర్ మంటీ కోటేశ్వరరావు, వైసిసి ఎస్సీ సెల్ స్టేట్ ప్రధాన కార్యదర్శి మధిర ప్రభాకర్, వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఏలూరు వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ ముగ్గురు వైసీపీ వీడటంతో వీరికి మద్దతుగా 38వ డివిజన్, 39వ డివిజన్, 55వ డివిజన్ నుంచి దాదాపు 450 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. వీరందరికి కేశినేని శివనాథ్ పార్టీ కండువా కప్పి...సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో వైసిపి ఆ మూడు డివిజన్స్ లో వైసీపీ ఖాళీ కావటంతో పాటు.....పశ్చిమ నియోజకవర్గంలో ముఖ్య నాయకులు ఆ పార్టీని వీడారన్నారు.

ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. జగన్ రాక్షస పాలన అర్థం చేసుకుని రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమని నమ్మి టీడీపీలోకి మీరంతా రావటం ఆనందంగా వుందన్నారు. అలాగే వైసిపి వీడి తెలుగుదేశం కుటుంబంలో కలిసిన నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. 2014-2019లో రాష్ట్రం లోటు బడ్జెట్‌లో వున్న పశ్చిమ నియోజకవర్గాన్ని కొంతమేర అభివృద్ధి చేశామన్నారు. కనుక దుర్గమ్మ ఫ్లై ఓవర్ నిర్మించటం జరిగింది. అందుకోసం కనకదుర్గమ్మ కొండ ప్రాంతంలో చుట్టు వున్నవారికి నష్ట పరిహారం చెల్లించి మరోచోటకి తరలించటం జరిగిందని తెలిపారు. కొండ ప్రాంతం ఎక్కువగా వున్న ఈ పశ్చిమ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సి వుందన్నారు. గత ఐదేళ్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో వున్న వెస్ట్ నియోజకవర్గాన్ని సుజనా చౌదరితో కలిసి అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. టీడీపీలో కుటుంబ సభ్యులైన మీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా దగ్గరుండి సుజనా చౌదరి తను కలిసి పరిష్కరిస్తామని తెలిపారు. ఇక ఎన్నికలకు సమయం ఎనిమిది రోజులే వుంది కాబట్టి...అందరూ కష్టపడి ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న ప్రజా ప్రభుత్వం,మంచి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకుని బిడ్డల భవిష్యత్తు కాపాడుకుందామన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ఎంపీగా పోటీ గా చేస్తున్న తనకి సైకిల్ గుర్తుపై, ఎమ్మెల్యే అభ్యర్థికి పోటీ చేస్తున్న సుజనా చౌదరికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అనంతరం బొమ్మసాని సుబ్బారావు మాట్లాడుతూ..ఉపేంద్ర, రాజగోపాల్ ఎంపిలు గా వున్న సమయం నుంచే మంటీ కోటేశ్వరరావు,మధిర ప్రభాకర్, ఏలూరు వెంకటేశ్వరరావు తెలుసు.. ఆ సమయంలో వారితో కలిసి పనిచేశాను. వైసీపీ వీడి టీడీపీని నమ్ముకుని కేశినేని శివనాథ్ నాయకత్వంలో ఏ నమ్మకంతో సేవ చేయటానికి వచ్చారో, ఆ నమ్మకం పోగొట్టుకోకుండా అందు బాటులో వుంటూ సేవ చేస్తారని తెలిపారు. అలాగే పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి విషయంలోనే కాదు..మీ సమస్యలను తీర్చే విషయంలో ఇద్దరు కలిసి అండగా వుంటారు.

ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ ప్రెసిడెంట్ పితాని పద్మ, క్లస్టర్ ఇన్ చార్జ్ బడుగు గణేష్, మాజీ కార్పొరేటర్ షేక్ కరీముల్లా, మాజీ కార్పొరేటర షేక్ ఖాదర్, యార్లపూడి పాల్, యు.వి. శివాజీ, పితా బుజ్జి, కామా దేవరాజ్, డాక్టర్ సంకె విశ్వనాథం, నరసింహాచౌదరి పాల్గొన్నారు.

# జగన్ దుర్మార్గ పాలన ముగించేందుకు ప్రజలు సిద్ధం

**- టీడీపీ నేత కొమ్మాలపాటి శ్రీధర్**



పెదకూరపాడు (చైతన్యరథం): జగన్ దుర్మార్గ పాలన ముగించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ నేత కొమ్మాలపాటి శ్రీధర్ వ్యాఖ్యానించారు. శనివారం పెదకూరపాడు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారం కోసం జగన్‌రెడ్డి ఎక్కడికి వెళ్లినా... అక్కడ ప్రజల నుంచి స్పష్టమైన వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. సొంత ప్రాంతంలోనే ఆయనను ప్రజలు నిలదీస్తున్నారని, అయినా సరే ప్రజల చెవుల్లో ఆయన మళ్లీ పూలు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. ప్రజా కురుక్షేత్ర యుద్ధంలో మంచే గెలుస్తుందని, పేదలకు మంచి భవిష్యత్తుని అందిస్తానని పాదయాత్రలో ముద్దులు పెట్టి, వారిని నమ్మించి జగన్ మోసగించాడని మండిపడ్డారు. సంక్షేమ పథకాల పేరుతో ఉత్తిత్తి బటన్‌లు నొక్కుతున్న జగన్... రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా నిర్మాణ రంగాన్ని దిగజార్చడంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలను యువతకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలను నిరుపేదలుగా మార్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. టీడీపీ హయాంలో నైపుణ్యాభివృద్ధి సంస్థతో శిక్షణ ఇప్పించి యువతను విదేశాలకు పంపించిన చంద్రబాబును అక్రమ కేసులో ఇరికించి ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. అక్రమ కేసులతో దుర్మార్గంగా జైలుకు పంపారని, ఈ కేసులో కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారని, గత ఎన్నికల మేనిఫెస్టో హామీలను 2014లో మా ప్రభుత్వం అమలు చేయలేదని మతిభ్రమించి మాట్లాడుతున్నారని, రైతుల రుణ మాఫీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా బ్యాంకులతో నీ కుటిల బుద్ధి ని ప్రదర్శించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బిడ్డ పుట్టిన నాటి నుంచి మనిషి చనిపోయే వరకు అవసరమైన అన్ని పథకాలను అమలు చేశామన్నారు. చంద్రన్న బీమా, ఫీజురీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అమలు చేసిన తీరుని జగన్ ఏ ఇంటికైనా వెళ్లి పరీక్షించుకోవాలని సవాల్ విసిరారు. పేదలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా ఆలోచిస్తారని, ఒక విజన్‌తో రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయకుడు కృషి చేశారన్నారు.

# ముమ్మరంగా తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారం

- ప్రజల కలలను సాకారం చేసేలా కూటమి మేనిఫేస్టో
- కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): నియోజకవర్గ కూటమి టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరులపాడు మండలం జుజ్జూరు, రంగాపురం, చెన్నారావుపాలెం, చౌటపల్లి, చట్టనవరం గ్రామాల్లో జరిగిన ప్రచారంలో ఆమెతో పాటు జనసేన, బీజేపీ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తంగిరాల సౌమకు అఖండ స్వాగతం లభించింది. వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసిగి వేసారిపోయారని అన్నారు. కూటమి మేనిఫెస్టో ప్రజల కలలను సాకారం చేసేలా ఉందన్నారు. కూటమి అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి పనుల గురించి తెలిపారు. చంద్రబాబు సీఎం అవగానే ప్రజా మ్యానిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారని చెప్పారు. ఆ పథకాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల కష్టాలను తీర్చే నాయకులను ఎన్నుకోవాలని, మాయ మాటలను చెప్పే మొండితోక వసూల్ బ్రదర్స్ కు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలి అని సౌమ్య అన్నారు.

యువగళం బహిరంగ సభకు తరలిన

# టిఎన్ఎస్ఎఫ్ బృందం



రాజంపేట (చైతన్యరథం): రాష్ట్ర ప్రగతి కోసం,రాష్ట్ర భవిత కోసం,భావితరాల శ్రేయస్సు కోసం ఇవ్వగలం పేరుతో సుదీర్ఘమైన పాదయాత్ర చేపట్టి అడుగడుగున ప్రభుత్వ అవినీతి అరాచకత్వాన్ని ప్రశ్నిస్తూ,దగా పడ్డ ఆంధ్ర రాష్ట్ర యువతకు భరోసానిస్తూ నేనున్నాను అంటూ అండగా నిలిచిన మా యువసారథి నారా లోకేష్ బాబు రాజంపేటలో జరగనున్న భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల నెత్తిన పెనుభారం మోపిన వైకాపా

- ఐదేళ్లలో రూ.13 లక్షల కోట్ల అప్పులు
- ప్రశ్నించిన వారిపై దాడులు, అక్రమ కేసులు
- రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే టీడీపీ కూటమికే సాధ్యం
- మైలవరం తెదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్



మైలవరం (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల వైకాపా పాలనలో ఈ రాష్ట్రం అన్ని విధాలుగా దివాళా తీసిందని, రూ.13లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజల నెత్తిన పెనుభారం మోపారని తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. జి.కొండూరు మండలంలోని చెవుటూరు, వెంకటాపురం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కేపితో పాటు మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), జనసేన నేత బొలియాశెట్టి శ్రీకాంత్, జనసైనికులు, వీరమహిళలు కూడా పాల్గొన్నారు. మహాకూటమి మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, మీరంతా టీడీపీకి ఓటు వేయాలని కోరారు. తెదేపా అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ..గత ఐదు సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు, నిరుద్యోగులు, రైతులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు అమరావతి రైతులు అన్ని రకాలుగా నష్టపోయారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్లు మూసేసి అందరికీ అన్యాయం చేశారన్నారు. తెలుగు దేశం మహాకూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు సంబంధించిన కార్పొరేషన్ల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి బాధితులంతా మీ అందరి భవిష్యత్తు కోసం ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపాలనపరంగా మళ్లీ గాడిలో పెట్టగలిగే మహాకూటమికి అఖండ విజయం చేకూర్చాల్సిన చారిత్రాత్మక అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పాలన చంద్రబాబు నాయుడుతోనే సాధ్యపడుతుంద న్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను విజయవాడ టిడిపి అభ్యర్థి కేసినేని శివనాథ్ (చిన్ని)ని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీ, జనసేన, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాహుల్ ప్రధాని కావాలని పాక్ కోరుకోంటోంది : ప్రధాని మోదీ



**రాంచీ:** కాంగ్రెస్ దేశాన్ని పాలించిన రోజుల్ని ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. ఉగ్రదాడుల తర్వాత ఏమీ చేయలేక, అంతర్జాతీయ వేదికలపై సహాయం కోసం అర్థించేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా జార్ఖండ్‌లో పర్యటిస్తోన్న ఆయన కాంగ్రెస్, జేఎంఎంల పై విమర్శలు చేశారు. "గతంలో ఉగ్రదాడుల తర్వాత... కాంగ్రెస్ నేతృత్వంలోని పిరికి ప్రభుత్వం అంతర్జాతీయ వేదికలపై పెడబొబ్బలు పెట్టేది. కానీ ఇప్పుడు ఆ రోజులు పోయాయి. ప్రస్తుతం సహాయం కోసం ఏడుస్తూ కేకలు పెడుతోంది. సర్జికల్ స్ట్రయిక్స్‌తో అల్లాడిపోయిన దాయాది దేశం... యువరాజు ప్రధాని కావాలని ప్రార్థిస్తోంది" అని ప్రధాని దుయ్యబట్టారు. అయితే బలమైన భారత్... అంతే బలమైన ప్రభుత్వాన్ని కోరుకుంటోందన్నారు. అలాగే జార్ఖండ్ అధికార కూటమి జేఎంఎం-కాంగ్రెస్‌పై అవినీతి ఆరోపణలు చేశారు. ఆ పార్టీల నేతలు తమ వారసుల కోసం భారీగా సంపదను కూడబెడుతున్నారని ఆరోపణలు చేశారు. "నాకు సొంతంగా ఇల్లు, సైకిల్ కూడా లేదు. ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఉన్న కాలంలో నాపై ఒక్క అవినీతి మచ్చా లేదు" అని అన్నారు. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ కేబినెట్‌లో మంత్రిగా పని చేసిన ఫవాద్ హుస్సేన్ ఇటీవల తన సోషల్‌మీడియా ఖాతాలో రాహుల్ గురించి ఓ పోస్ట్ పెట్టారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత ప్రసంగించిన వీడియోను షేర్ చేసి... 'రాహుల్ ఆన్ ఫైర్' అని రాసుకొచ్చారు. దీనిపై ఇటీవల మోదీ మాట్లాడుతూ... "దేశంలో కాంగ్రెస్ నానాటికీ బలహీన పడుతోంది. ఇక్కడ ఆ పార్టీ అస్థిత్వాన్ని కోల్పోతుంటే. అక్కడ పాకిస్థాన్ కన్నీళ్లు పెట్టుకుంటోంది. కాంగ్రెస్ యువరాజును (రాహుల్‌ను ఉద్దేశిస్తూ) భారత ప్రధానిని చేయాలని దాయాది దేశం తహతహలాడుతోంది. ఆ పార్టీ పాక్‌కు అభిమాని అని మనకు తెలుసు. ఇప్పుడు వారి మధ్య భాగస్వామ్యం బయటపడింది" అని దుయ్యబట్టారు.

## చక్రవర్తి ప్రధాని మోదీకి సామాన్యుల కష్టాలు ఎలా తెలుస్తాయి: ప్రియాంకా గాంధీ



**అహ్మదాబాద్:** తన సోదరుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పై ప్రధాని మోదీ చేసిన 'యువరాజు' విమర్శలకు ప్రియాంక గాంధీ వాద్రా దీటుగా బదులిచ్చారు. తమ యువరాజు దేశ ప్రజల కోసం వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారంటూ 'జోడో' యాత్రను గుర్తు చేశారు. మోదీని చక్రవర్తిగా పేర్కొంటూ విమర్శలు గుప్పించారు. గుజరాత్‌లోని కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ప్రియాంక పాల్గొన్నారు. ఈసందర్భంగా బనస్కంత లోక్‌సభ నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ... ప్రధాని వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. అధికారం కోసం గుజరాత్ ప్రజలను ఉపయోగించుకున్న ప్రధాని... ఇప్పుడు వారిని మర్చిపోయారని దుయ్యబట్టారు. "నా సోదరుడిని ఆయన (మోదీని ఉద్దేశిస్తూ) యువరాజు అంటూ ఎద్దేవా చేస్తున్నారు. ఆయనకు నేనో విషయం చెప్పాలి. ఇదే యువరాజు.. సామాన్యుల సమస్యలను వినేందుకు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశాడు. రైతులు, కూలీలను కలిసి వారి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేశాడు. మరీ ఈ చక్రవర్తి మోదీజీ... కోటలోనే నివసిస్తున్నారు. ఆయనను మీరెప్పుడైనా టీవీలో చూశారా? దుస్తులు, జుట్టు చెక్కు చెదరకుండా రాజులా కన్పిస్తారు. అలాంటి వ్యక్తికి మీ కష్టం, మీ సమస్యలు ఏం అర్థమవుతాయి? అందుకే మనమంతా ద్రవ్యోల్బణంతో బాధ పడుతున్నాం" అని ప్రియాంక విమర్శించారు. ప్రధాని హోదాలో ఉండి ఆయన అసత్యాలు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకురాలు మండిపడ్డారు.

"కాంగ్రెస్ 55 ఏళ్ల పాటు అధికారంలో ఉంది. ఏ రోజైనా మీ మంగళసూత్రాలను, ఆస్తులను పార్టీ దోచుకుందా? ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి దిగజారి ఇలాంటి అవాస్తవ ఆరోపణలు చేయడం దిగ్భ్రాంతికరం" అని ప్రియాంక మండిపడ్డారు.

## 10 వేల మంది అనుచరులు... 700 వాహనాలు

**- కుమారుడి నామినేషన్ వేళ బ్రిజ్ భూషణ్ హడావిడి**





**ఢిల్లీ:** భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కైసర్‌గంజ్ స్థానంలో ఆయన కుమారుడు కరణ్ భూషణ్ సింగ్‌ను భాజపా బరిలోకి దింపిన సంగతి తెలిసిందే. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతోన్న తరుణంలో... బ్రిజ్‌భూషణ్ స్థానికంగా తనకున్న పట్టును ప్రదర్శించారు. శుక్రవారం కరణ్ నామినేషన్ వేయడానికి వచ్చిన సందర్భంగా ఆయన తన అనుచరగణంతో హడావుడి చేశారు. నామినేషన్‌కు ముందు నిర్వహించిన సభకు 10 వేలమంది హాజరయ్యారు. వారిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ ఛైర్మన్‌లు, భాజపా స్థానిక నేతలు, అయోధ్యలోని ప్రముఖ అఖాడాలకు చెందిన పెద్దలు ఉన్నారు. అలాగే 500- 100 వరకు ఎస్‌యూవీలు మైదానంలో పార్క్ చేసినట్టు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక వేదికపై అంతా కుర్చీల్లో కూర్చోగా.. బ్రిజ్ భూషణ్ మాత్రం ఒక రాజువలే మధ్యలో ఒక సోఫాలో కూర్చున్నారు. చేతిలో మైక్రోఫోన్ పట్టుకొని అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ మొత్తం ప్రక్రియలో తన కుమారుడు, అలాగే యూపీ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యకు మాత్రం దూరంగా ఉన్నారు. అలాగే కరణ్ నామినేషన్ వేసేప్పుడు కూడా కార్యాలయం లోపలకు వెళ్లలేదు. "లోపలికి వెళ్లేందుకు ఐదుగురికి మాత్రమే అనుమతి ఉంది. సాధారణంగా నేను ప్రచారానికి దూరంగా ఉంటాను. నేను మిగిలిన ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నాను. ఇలా దూరంగా ఉండమని ఎలాంటి ఆదేశాలు అందలేదు" అని పేర్కొన్నారు. కైసర్‌గంజ్ లోక్‌సభ స్థానానికి వరుసగా మూడు పర్యాయాలుగా బ్రిజ్‌భూషణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే లైంగిక వేధింపుల ఆరోపణలు చేస్తూ గతేడాది జనవరిలో సాక్షి మాలిక్, బజ్‌రంగ్ పునియా, వినేశ్ ఫొగాట్ సహా అగ్రశ్రేణి రెజ్లర్లు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఆయనపై పార్టీలో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఈ క్రమంలోనే తాజా ఎన్నికల్లో భాజపా హైకమాండ్ ఆయనను పక్కనబెట్టింది. కానీ, యూపీలో అతిపెద్ద బాహుబలి నేతల్లో ఒకరిగా బ్రిజ్‌భూషణ్‌కు పేరుంది. భారీ సంఖ్యలో కేసులు ఉన్నప్పటికీ... ఎంపీగా ఏకంగా ఆరుసార్లు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. విద్యాసంస్థలు, అఖాడాలు నిర్వహిస్తూ యువతలో పాపులారిటీ సంపాదించారు. యూపీలోని గోండా చుట్టుపక్కల అరడజను జిల్లాల్లో ఆయన హవా కనపడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే కైసర్‌గంజ్ స్థానంలో పార్టీ ఆయన కుమారుడికి అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది.

## బంగారం స్మగ్లింగ్ చేస్తూ దొరికిపోయిన దౌత్యవేత్త



**ముంబయి:** భారత్‌లోని అఫ్గానిస్థాన్ కాన్సుల్ జనరల్ జకియా వార్థక్ స్మగ్లింగ్ కేసులో ఇరుక్కున్నారు. ఇటీవల దుబాయ్ నుంచి వచ్చిన ఆమె రూ.18.8 కోట్ల విలువైన 25 కిలోల బంగారాన్ని భారత్‌కు అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించారు. నిఘా వర్గాల సమాచారంతో ఆమెను అడ్డుకున్న డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు... ముమ్మర తనిఖీలు చేయగా ఈ స్మగ్లింగ్ వ్యవహారం బయటపడింది. ముంబయిలో ఏప్రిల్ 25న చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... వార్థక్ బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న అధికారులు విమానాశ్రయంలో సిబ్బందిని మోహరించారు. ఏప్రిల్ 25న ఆమె తన కుమారుడితో కలిసి ఎమిరేట్స్ విమానంలో దుబాయ్ నుంచి ముంబయికి చేరుకున్నారు. విమానం దిగిన తర్వాత గ్రీన్ ఛానల్ నుంచి ఎయిర్‌పోర్టు బయటకు వచ్చారు. దౌత్యవేత్త కావడంతో ఆమెకు తనిఖీల నుంచి మినహాయింపు లభించింది. అయితే, ఎయిర్‌పోర్టు ఎగ్జిట్ వద్ద డీఆర్ఐ అధికారులు ఆమెను అడ్డుకున్నారు. తొలుత స్మగ్లింగ్ ఆరోపణల గురించి ప్రశ్నించగా... ఆమె వాటిని తోసిపుచ్చారు. దీంతో ఆమెను గదిలోకి తీసుకెళ్లి మహిళా అధికారులతో తనిఖీలు చేయించారు. ఈ తనిఖీల్లో ఆమె ధరించిన జాకెట్, ప్యాంట్, మోకాలి క్యాప్, బెల్ట్‌లో ఏకంగా 25 బంగారు కడ్డీలు బయటపడ్డాయి.

ఒక్కో కడ్డీ బరువు కేజీ వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఆమె కుమారుడి వద్ద ఎలాంటి బంగారం లభించలేదు. ఈ బంగారానికి సంబంధించి సరైన పత్రాలను ఆమె సమర్పించకపోవడంతో అధికారులు దాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. సాధారణంగా ఇలాంటి స్మగ్లింగ్ కేసుల్లో అనుమానితులను వెంటనే అరెస్టు చేస్తారు. అయితే వార్థక్‌కు దౌత్యపరమైన రక్షణ ఉండటంతో ఆమెను అదుపులోకి తీసుకోలేదని అధికారులు వెల్లడించినట్లు పలు జాతీయ మీడియా కథనాలు తెలిపాయి. అయితే, ఈ వార్తా కథనాలపై ఆమె స్పందిస్తూ... ప్రస్తుతం తాను ముంబయిలో లేనని, వచ్చాక అన్ని విషయాలను వెల్లడిస్తానని అన్నారు.

## ముందు రాయబరేలీలో గెలవాలి

**- వైరల్‌గా మారిన రాహుల్‌పై కాస్పరోవ్ వ్యాఖ్యలు**





**ఢిల్లీ:** ముందు రాయ్‌బరేలీలో గెలవా లంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి చెస్ దిగ్గజం గ్యారీ కాస్పరోవ్ చేసిన వ్యాఖ్య వైరల్‌గా మారింది. దాంతో కాస్పరోవ్ వివరణ ఇస్తూ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇంతకీ ఏం జరిగిందంటే? ఎన్నికల ప్రచారానికి వెళుతూ ఇటీవల రాహుల్ గాంధీ తన ఫోన్‌లో చెస్ ఆడాడు. గ్యారీ కాస్పరోవ్ తన అభిమాన చెస్ క్రీడాకారుడు అని, అతనొక నాన్ లీనియర్ థింకర్ అని పేర్కొన్నారు. రాజకీయాలకు, చదరంగానికి దగ్గరి సంబంధాలు ఉన్నట్లు చెప్పారు. ఆటపై ఒక్కసారి దృష్టి సారిస్తే ప్రత్యర్థి పావులు సైతం మన సొంతమవుతాయన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకుల్లో తానే ఉత్తమ చెస్ ప్లేయర్ అని పేర్కొన్నారు. దీనిపై ఒక యూజర్ వ్యంగ్యంగా స్పందిస్తూ... "చెస్ దిగ్గజాలు కాస్పరోవ్, విశ్వనాథన్ ఆనంద్ చాలా తొందరగా ఆట నుంచి రిటైర్ అయ్యారు. వారికి మన కాలంలోని గొప్ప మేధావిని ఎదుర్కొనే అవకాశం రాలేదు" అని పోస్టు చేశారు. ఈ క్రమంలోనే "ముందు రాయ్‌బరేలీలో గెలవాలి" అంటూ ఈ రష్యన్ లెజెండ్ సరదాగా వ్యాఖ్యానించారు. ఇప్పుడది కాస్తా నెట్టింట్లో వైరల్‌గా మారడంతో ఆయన వివరణ ఇచ్చారు. "నేను సరదాగా చేసిన పోస్టు ఇంతచర్చకు దారి తీస్తుందని అనుకోలేదు.నాకు అత్యంత ప్రియమైన చదరంగంలో రాజకీయాలు కనిపిస్తున్నాయని అర్థమవుతోం ది" అని వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాజకీయ నాయకుల్లో తానే ఉత్త మ చెస్ ప్లేయర్ అంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యను ఎద్దేవా చేస్తూ నటుడు రణ్‌వీర్ షోరే ఓ వీడియోను షేర్ చేశారు. దానిని రీపోస్ట్ చేస్తూ గ్యారీ పైవిధంగా స్పందించారు. రష్యాకు చెందిన 61 ఏళ్ల కాస్పరోవ్ చద రంగంలో ఎన్నో ఘనతలు సాధించారు. ఎన్నోసార్లు ప్రపంచ ఛాంపి యన్‌గా నిలిచారు. 2005లో ఆటకు వీడ్కోలు పలికిన ఆయన తరచూ అధ్యక్షుడు పుతిన్ నిర్ణయాలపై విమర్శలు గుప్పిస్తుంటారు. ఆయన గత కొన్నేళ్ల క్రితం తన దేశం నుంచి పారిపోయి క్రొయేషియాలో ఉంటు న్నారు. రష్యా ఇటీవలే కాస్పరోవ్‌ను "ఉగ్రవాదులు, అతివాదుల' జాబితాలో చేర్చింది.

## డబ్బుల్లేవు...పోటీ చేయను...!

**- టిక్కెట్ వెనక్కి ఇచ్చేసిన కాంగ్రెస్ అభ్యర్థి**

**పూరీ:** సార్వత్రిక ఎన్నికల వేళ అభ్యర్థుల నుంచి కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే సూరత్, ఇండోర్‌లో ఆ పార్టీకి షాక్ తగలగా తాజాగా ఒడిశాలోనూ ఇదే పరిస్థితి ఎదురయ్యేలా కన్పిస్తోంది. పూరీ లోక్‌సభ అభ్యర్థి సుచరిత మొహంతీ తన టికెట్‌ను వెనక్కి ఇచ్చేశారు. ప్రచారం కోసం పార్టీ నుంచి తనకు నిధులు అందడం లేదని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. సొంతంగా ఖర్చులను భరించే స్తోమత తనకు లేకపోవడంతో, పోటీ నుంచి విరమించు కున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణు గోపాల్‌కు లేఖ రాశారు. "పార్టీ నిధులు ఇవ్వక పోవడంతో పూరీలో మా ప్రచారానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇదే విషయం ఏఐసీసీ ఒడిశా ఇన్‌ఛార్జ్‌కి చెబితే... నన్నే డబ్బులు పెట్టుకోమని చెప్పారు. నేను వేతనం మీద ఆధారపడే జర్నలిస్టును. 10ఏళ్ల క్రితం రాజకీయాల్లోకి వచ్చాను. ప్రచారం కోసం నా దగ్గర ఉన్నదంతా పెట్టా. క్రౌడ్ ఫండింగ్‌తో ప్రజల నుంచి విరాళాలు కోరినా పెద్దగా ఫలితం కన్పించలేదు. ఇక నా దగ్గర ఏమీ మిగల్లేదు. పార్టీ నుంచి నిధులు రాకపోతే నేను ప్రచారం చేయలేని పరిస్థితి. అందుకే నా టికెట్‌ను వెనక్కి ఇచ్చేస్తున్నా" అని సుచరిత తన లేఖలో పేర్కొ న్నారు. కేవలం నిధుల కొరత కారణంగానే పూరీలో పోటీ నుంచి వైదొలగినట్టు తెలిపారు. పూరీ లోక్‌సభ స్థానానికి ఆరో విడతలో భాగంగా మే 25న పోలింగ్ జరగనుంది. నామినేషన్ల సమర్పణకు మే 8 ఆఖరు తేదీ. సుచరిత ఇప్పటివరకు నామినేషన్ దాఖలు చేయలేదు.

నామినేషన్ల గడువు మరో రెండు రోజుల్లో ముగియనున్న వేళ ఆమె టికెట్ వెనక్కి ఇవ్వడంతో పార్టీకి కొత్త తలనొప్పి మొద లైంది. మరోవైపు ఈ స్థానం నుంచి ఇప్పటికే భాజపా తరఫున సాంబిత్ పాత్రా, బిజు జనతా దళ్ అభ్యర్థి అరూప్ పట్నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. కాగా... ఇప్పటికే గుజరాత్‌లోని సూరత్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడంతో అక్కడ భాజపా అభ్యర్థి గెలుపు ఏకగ్రీవమైన విషయం తెలిసిందే. అటు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి చివరి నిమిషంలో నామినేషన్ ఉపసంహరించుకుని భాజపాలో చేరారు. దీంతో అక్కడ హస్తం పోటీలో లేకుండా పోయింది.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో
## ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆస్తులు

» ల్యాండ్ టైటిలింగ్ చట్టం వలన ఒరిజినల్ డాక్యుమెంట్స్ ప్రజలకు ఇవ్వరు. జిరాక్స్ లు మాత్రమే ఇస్తారు.

» ఈ చట్టం దేశంలో ఎక్కడ లేదు, ఆంధ్రప్రదేశ్లో మాత్రమే అమలులో ఉంది.

1. మొదటి స్థాయిలో పాస్బుక్ మీద ఫోటో వేసుకున్నాడు.
2. రెండో స్థాయిలో సర్వే రాళ్ళ మీద ఫోటో వేసుకున్నాడు.
3. మూడో స్థాయిలో ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఇవ్వము, జిరాక్స్ మాత్రమే ఇస్తాము అన్నాడు.
4. నాలుగో స్థాయిలో మీ స్థలం కబ్జా జరిగితే కోర్టుకు వెళ్ళకూడదు నేనే సెటిల్ చేస్తాను అని "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్" అనే చట్టం తెచ్చాడు.
5. ఐదో స్థాయిలో మళ్ళీ నేను గెలిస్తే మీ స్థలాలు అన్నీ నావే అంటాడు జగన్.

## ఆలోచించు ఆంధ్రుడా....
## మళ్ళీ మళ్ళీ మోసపోవద్దు!

